PRGI Reg No -"APTEL/26/A1193

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి....
శుభోదయ
ప్రతిక్షణం... ప్రజల కోసం...
www.netishubhodaya.com
96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 12, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, సోమవారం - 02 - మార్చి - 2026 , వెల రూ.5/-

## ఈ హత్య కిరాతకమైన చర్య...
### ఖమేనీ మరణంపై ఘాటుగా స్పందించిన పుతిన్



అమెరికా-ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మృతి

ఈ ఘటనను సినికల్ మర్డర్ గా అభివర్ణించిన పుతిన్

## అమెరికా, ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ సైన్యాధిపతి మౌసవి మృతి



టెహ్రాన్‌లో రక్షణ మంత్రి, ఐఆర్‌జీసీ చీఫ్‌తో పాటు ఏడుగురు కమాండర్ల మరణం

సుప్రీం లీడర్ ఖమేనీ మృతిని ధృవీకరించిన ఇరాన్ ఆర్మీ

అమెరికా, ఇజ్రాయెల్ పై తీవ్ర స్థాయిలో ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరిక

## 'ఇరాన్‌పై దాడుల్ని భారత్ ఖండించాలి'
### 'ఇరాన్‌పై దాడులను మేం ఖండిస్తున్నాం



- ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ హత్య చట్టవిరుద్ధం
- ఆయన షియా సమాజానికి గొప్ప నాయకుడు'
- ఇరాన్‌పై దాడుల్ని తక్షణమే ముగియాలని,ఈ విషయంలో భారత ప్రభుత్వం తన పాత్ర పోషించాలి

2లో

## జూన్ 2న తెలంగాణ పండుగ
# ఘనంగా జరుపుకోవాలి
## మార్చి 6 నుంచి 99 రోజుల ప్రణాళిక

- ★ ప్రజాపాలనప్రగతి ప్రణాళిక పేరుతో రాష్ట్రమంతటా ప్రత్యేక కార్యక్రమం
- ★ గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు...
- ★ పౌర సేవలను సులభతరం చేసేలా సాంకేతిక సంస్కరణలు
- ★ సంస్కరణల కోసం సీనియర్ ఐఏఎస్ జయేశ్ ఆధ్వర్యంలో కమిటీ
- ★ ఐఏఎస్ అధికారులే ప్రభుత్వానికి వెన్నెముక
- ★ 4న కలెక్టర్ల సమావేశంలో అందరి పనితీరుపై మాట్లాడతా
- ★ కార్యదర్శుల సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: ప్రజాప్రభుత్వ పథకాలు.. అభివృద్ధి పనులు, ప్రజోపయోగ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే సంకల్పంతో రాష్ట్రంలో మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజులపాటు 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'కార్యక్రమం చేపడుతున్నట్లు మిగతా.. 2లో

## జలమండలికి భూ కేటాయింపులు రద్దు



- శారదాపీఠం భూముల అంశంపై సీఎం ఆరా
- శారదాపీఠం భూములపై సీఎం రేవంత్ కీలక నిర్ణయం
- కేసీఆర్ ప్రభుత్వం హైదరాబాద్ పరిధిలో సుమారు రెండున్నర ఎకరాల భూమిని కేటాయించింది

## పేలుడు పదార్థాల ఫ్యాక్టరీలో ఘోర ప్రమాదం.. 15 మంది మృతి



మహారాష్ట్ర నాగ్‌పూర్‌లో పేలుడు పదార్థాల ఫ్యాక్టరీలో ప్రమాదం

కటోల్ తహసీల్‌లోని ఎస్‌బీఎల్ ఎనర్జీ లిమిటెడ్‌లో ఘటన

# ఖమేనీ హత్య హేయమైన చర్య



ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ హత్యను తీవ్రంగా ఖండించిన ప్రియాంక గాంధీ

ప్రజాస్వామ్య దేశాల తీరు హేయమంటూ ఎక్స్ వేదికగా ఆగ్రహం

మహాత్మా గాంధీ సూక్తులను గుర్తు చేస్తూ శాంతి ఆవశ్యకతపై ట్వీట్

గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న భారతీయులను రక్షించాలని మోదీకి డిమాండ్

వయనాడ్ : వయనాడ్ కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ హత్యను తీవ్రంగా ఖండించారు. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడుల్లో ఖమేనీ మరణించడం, అనంతరం మిగతా.. 2లో

## వైద్య రంగానికి బడ్జెట్‌లో 6 శాతంతో నిధుల వెల్లువ



- క్యాన్సర్ రహిత సమాజమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నాం: సీఎం చంద్రబాబు
- 15 ఏళ్లలోపు బాలికలకు ఉచిత హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ షురూ
- ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు కీలక హామీ
- గత ప్రభుత్వంలో తిరుమల పవిత్రతకూ భంగం కలిగించారంటూ ఫైర్

# దేవుడికి ద్రోహం చేస్తే క్షమించను

- ★ త్వరలో 'ఏఐ డాక్టర్' సేవలు
- ★ కర్నూలులో క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్
- ★ దిగ్గజ సంస్థల రాకతో ఉత్తరాంధ్రలో పేదరికం దూరం
- ★ రావివలస ప్రజావేదికలో సీఎం చంద్రబాబు
- ★ పేదల ఇళ్లకు వెళ్లి, సామాజిక పించన్ల పంపిణీ

## గంజాయి బ్యాచ్, రౌడీలూ.. ఖబడ్దార్!



విజయనగరం: ప్రజల ఆరోగ్య ప్రమాణాలు పెంచేందుకు అత్యాధునిక వైద్యసేవలను అందుబాటులోకి తెస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రంలో వైద్యరంగాన్ని బలోపేతం చేస్తున్నామని, ఇప్పటికే సంజీవని పేరిట డిజిటల్ హెల్త్ రికార్డుల నమోదు చేపట్టామని గుర్తుచేశారు. త్వరలో 'ఏఐ డాక్టర్' ద్వారా రోగులకు ప్రాథమిక అంశాల్లో సందేహాలు నివృత్తి చేస్తామని, అవసరమైతే చికిత్స కూడా జరిగేలా చూస్తామన్నారు. సామాజిక పింఛన్ల పంపిణీలో భాగంగా విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలంలో శనివారం సీఎం చంద్రబాబు పర్యటించారు. తొలుత చీపురుపల్లి ప్రాంతీయ ఆసుపత్రిని సందర్శించారు. మిగతా.. 2లో



## హెచ్‌పీవీ వ్యాక్సినేషన్‌ను ప్రారంభించిన సీఎం

విద్యార్థినికి టీకా వేస్తున్న ఆరోగ్య సిబ్బంది, చిత్రంలో సీఎం చంద్రబాబు, మంత్రి సత్యకుమార్

విజయనగరం, న్యూస్‌టుడే, చీపురుపల్లి/గ్రామీణం: భవిష్యత్తులో క్యాన్సర్ రహిత సమాజానికి అందరం పాటుపడదామని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీ సాధించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో భాగంగా హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌తో కలిసి విజయనగరం జిల్లా చీపురుపల్లి ప్రాంతీయాసుపత్రిలో శనివారం ఆయన ప్రారంభించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గదిలో ఈ ప్రక్రియ తీరును పరిశీలించారు. 14 ఏళ్ల బాలికలు ఎ.పావని, పి.కౌశల్యకీర్తి, కె.లావణ్య, పి.జోషికకు టీకాలు వేయించారు. అనంతరం వారితో మాట్లాడారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ముందుకెళ్తున్నామన్నారు. వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ వీరపాండ్యన్, డైరెక్టర్ కె.పద్మావతి, రాష్ట్ర ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ దేవి, డీఎంహెచ్‌వో డాక్టర్ జీవనరాణి తదితరులు పాల్గొన్నారు

# మీకోసం నరక ద్వారాలు తెరిచి ఉంచుతున్నాం..

. అమెరికా, ఇజ్రాయెల్ పై ఇరాన్ ప్రతీకార దాడులు

అమెరికా, ఇజ్రాయెల్ ఉమ్మడి దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మరణం

ప్రతీకారంగా గంటల వ్యవధిలోనే విరుచుకుపడ్డ ఇరాన్ సైన్యం

కువైట్, దుబాయ్‌లోని అమెరికా బేస్‌లే లక్ష్యంగా క్షిపణి దాడులు

దుబాయ్ ఎయిర్‌పోర్ట్ సహా పలు కీలక ప్రాంతాల్లో పేలుళ్లు

యుద్ధం విస్తరించే ప్రమాదంపై ఐక్యరాజ్యసమితి తీవ్ర ఆందోళన



ఢిల్లీ: మధ్యప్రాచ్యంలో యుద్ధ మేఘాలు దట్టంగా అలుముకున్నాయి. ఇరాన్ అణు చర్చలు విఫలమైన నేపథ్యంలో అమెరికా, ఇజ్రాయెల్ ఉమ్మడిగా నిర్వహించిన 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతోల్లా అలీ ఖమేనీ మరణించడం తెలిసిందే. టెహ్రాన్‌తో పాటు పలు నగరాలపై జరిగిన ఈ భీకర వైమానిక దాడులకు మిగతా.. 2లో

# వేసవి భగభగలు

- ఈ వేసవిలో అత్యధిక వేడిమి రోజులే ఉండే చాన్స్
- ఏప్రిల్ మొదటి వారం నుంచే 40 డిగ్రీలు దాటనున్న గరిష్ట ఉష్ణోగ్రతలు... మే నెలలో గరిష్టంగా
- 44 నుంచి 46 డిగ్రీ సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతలు
- ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం
- భూపాలపల్లి, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో వడగాలుల ప్రభావం



హైదరాబాద్: వేసవి భగభగలు తీవ్రమవుతున్నాయి. ప్రస్తుతం సాధారణ స్థితిలో నమోదు కావాల్సిన ఉష్ణోగ్రతలు ఒకట్రెండు డిగ్రీల సెల్సియస్ మేర అధికంగా నమోదవుతుండగా రానురాను తీవ్రత మరింత ఎక్కువగా ఉంటుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా మార్చి నుంచి మే మధ్య కాలాన్ని వేసవి సీజన్‌గా పరిగణిస్తాం. ఈ ఏడాది వేసవి ఉష్ణోగ్రతలు ఫిబ్రవరి రెండో వారం మిగతా.. 2లో

# వైద్య రంగానికి బడ్జెట్‌లో 6 శాతంతో నిధుల వెల్లువ

అమరావతి: రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధిని జోడు గుర్రాల పరుగులు పెట్టిస్తున్నామని, ప్రజారోగ్యానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విజయనగరం జిల్లా చీపురుపల్లి నియోజకవర్గం రావివలసలో 'హెచ్‌పీవీ వ్యాక్సినేషన్' కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. అనంతరం జరిగిన ప్రజావేదిక సభలో ఆయన మాట్లాడుతూ... క్యాన్సర్ రహిత సమాజమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామన్నారు. మహిళల్లో అత్యధికంగా వస్తున్న సర్వైకల్ క్యాన్సర్‌ను అరికట్టేందుకు 15 ఏళ్లలోపు బాలికలకు హెచ్‌పీవీ టీకాలు ఉచితంగా అందిస్తున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. బయట మార్కెట్లో రూ.4 వేలు ఉండే ఈ టీకాను, రాష్ట్రంలోని 3.45 లక్షల మంది బాలికలకు ఉచితంగా అందించేందుకు రూ.14.11 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. కర్నూలులో రూ.50 కోట్లతో స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటు చేస్తున్నామని, తాజా బడ్జెట్‌లో వైద్య రంగానికి ఏకంగా రూ.19,305 కోట్లు కేటాయించామని తెలిపారు. యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం అందించేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిపై సీఎం కీలక ప్రకటన చేశారు. రాబోయే మూడేళ్లలో ఉత్తరాంధ్రలోని పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేసి, ప్రతి ఎకరానికి నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్, విశాఖలో డేటా సెంటర్ల రాకతో ఈ ప్రాంత ముఖచిత్రం మారిపోనుందని చెప్పారు. గత ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గత పాలకులు ప్రజలనే కాకుండా దేవుడిని కూడా మోసం చేశారని, తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడి అపచారం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా భూములు కాజేయాలని చూస్తే, తాము అధికారంలోకి రాగానే ఆ చట్టాన్ని రద్దు చేసి ప్రజలకు భరోసా కల్పించామని గుర్తుచేశారు. సమపాళ్లలో అభివృద్ధి, సంక్షేమం అందిస్తూ 'హెల్తీ, వెల్తీ, హ్యాపీ' ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే ఎన్డీఏ కూటమి లక్ష్యమని చంద్రబాబు పునరుద్ఘాటించారు.

# జలమండలికి భూ కేటాయింపులు రద్దు

హైదరాబాద్: తెలంగాణలోని శారదాపీఠం భూముల అంశానికి సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. భూములను శారదా పీఠానికే కొనసాగించాలని ఆదేశించారు. అదే సమయంలో జలమండలికి భూ కేటాయింపులు రద్దు చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో వివిధ శాఖల ఉన్నతాధికారుల సీఎం రేవంత్ సమావేశం అయ్యారు. 99 రోజుల కార్యచరణ ప్రణాళికపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ముఖ్యంగా శారదాపీఠం భూముల అంశంపై సీఎం ఆరా తీశారు. ఈ క్రమంలోనే నిర్మాణాల తాజా స్థితిని తెలియజేయనందుకు అధికారులపై రేవంత్ ఫైర్ అయినట్లు సమాచారం. కాగా, 2019లో తెలంగాణలో విశాఖ శ్రీశారదా పీఠానికి అప్పటి కేసీఆర్ ప్రభుత్వం హైదరాబాద్ పరిధిలో సుమారు రెండున్నర ఎకరాల భూమిని కేటాయించింది. విలువైన ప్రభుత్వ భూమిని కేవలం రూపాయికే కట్టబెట్టడంపై ఆ సమయంలో చర్చలు నడిచాయి. ఈ భూమి కేటాయింపు పీఠం యొక్క ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల నిమిత్తం జరిగిందని, ఇది ఆ పీఠం విజ్ఞప్తి మేరకే జరిగినట్లు తెలుస్తోంది.

బీఆర్ఎస్ ధ్వజం

శారదా పీఠం భూములు అంశానికి సంబంధించి రేవంత్ సర్కార్‌పై బీఆర్ఎస్ ధ్వజమెత్తింది. తెలంగాణలో ఇళ్లు కూల్చడం అయిపోయిందని, ఇక దేవాలయాలు కూల్చడానికి కాంగ్రెస్ నేతలు సిద్ధమయ్యారంటూ హరీష్ రావు విమర్శించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండటం ఇష్టం లేదా అంటూ ప్రశ్నించారు.

# 'ఇరాన్‌పై దాడుల్ని భారత్ ఖండించాలి'

## 'ఇరాన్‌పై దాడులను మేం ఖండిస్తున్నాం

హైదరాబాద్: మధ్య ప్రాచ్య దేశాలపై అమెరికా-ఇజ్రాయెల్ చేస్తున్న దాడుల్ని భారత్ ఖండించాలని ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడులపై ఓవైసీ స్పందించారు. 'ఇరాన్‌పై దాడులను మేం ఖండిస్తున్నాం. ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ హత్య చట్టవిరుద్ధం, అనైతికం. ఆయన షియా సమాజానికి గొప్ప నాయకుడు' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇరాన్‌పై దాడుల్ని తక్షణమే ముగియాలని,ఈ విషయంలో భారత ప్రభుత్వం తన పాత్ర పోషించాలని కోరారు. ఈ దాడులు ఇలాగే కొనసాగితే గల్ఫ్ ప్రాంతంలో తీవ్ర అస్థిరత నెలకొనే అవకాశం ఉంది. దాడుల్ని కేంద్రం ఖండించాలి. అంతర్జాతీయ స్థాయిలో దేశం శాంతి ప్రయత్నాలకు ముందడుగు వేయాలి. గల్ఫ్ దేశాల్లో దాదాపు కోటి (10 మిలియన్) మంది భారతీయులు ఉద్యోగాలు చేస్తున్నారు. యుద్ధం కొనసాగితే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది. ఈ యుద్ధం కొనసాగితే గల్ఫ్ ప్రాంతంలో ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో కల్లోలం తప్పదు. భారతీయులు అక్కడ చిక్కుకుపోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

# ఈ హత్య కిరాతకమైన చర్య...

## ఖమేనీ మరణంపై ఘాటుగా స్పందించిన పుతిన్

ఢిల్లీ: ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ మరణంపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తీవ్రంగా స్పందించారు. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా నిర్వహించిన దాడుల్లో ఖమేనీ ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దీన్ని 'సినికల్ మర్డర్' (కిరాతక హత్య)గా అభివర్ణించిన పుతిన్.. ఇది అంతర్జాతీయ చట్టాలను, మానవత్వాన్ని పూర్తిగా ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు. ఈ మేరకు ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌కు పుతిన్ ఓ లేఖ రాశారు. ఖమేనీని రష్యాలో అత్యుత్తమ రాజనీతిజ్ఞుడిగా గుర్తుంచుకుంటామని, ఇరు దేశాల సంబంధాల బలోపేతానికి ఆయన ఎంతో కృషి చేశారని ఆ లేఖలో కొనియాడారు. శనివారం జరిగిన ఈ దాడుల్లో ఖమేనీతో పాటు ఆయన కుటుంబ సభ్యులు, పలువురు సీనియర్ సైనిక అధికారులు మరణించినట్లు ఇరాన్ మీడియా ధృవీకరించింది. ఈ ఘటనతో ఇరాన్ 40 రోజుల పాటు సంతాప దినాలను ప్రకటించింది. తమ నాయకుడి మరణానికి ప్రతీకారం తీర్చుకోవడం తమ చట్టబద్ధమైన హక్కు, బాధ్యత అని ఇరాన్ స్పష్టం చేసింది. మరోవైపు ఇజ్రాయెల్ దాడులు కొనసాగిస్తుండటంతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి. బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ అధినేతలు స్పందిస్తూ.. అమెరికా-ఇరాన్ మధ్య చర్చలు జరగాలని సూచించారు. ఖమేనీ మరణం ప్రపంచ రాజకీయాల్లో, ముఖ్యంగా రష్యా-ఇరాన్ సంబంధాల్లో కీలక మార్పులకు కారణం కావచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

# అమెరికా, ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ సైన్యాధిపతి మౌసవి మృతి

ఢిల్లీ: ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన సంయుక్త వైమానిక దాడులు ఆ దేశానికి కోలుకోలేని దెబ్బతీశాయి. ఈ దాడుల్లో ఇరాన్ ఆర్మీ చీఫ్ ఆఫ్ స్టాఫ్ అబ్దోల్లాహిం మౌసవి మరణించినట్లు ఆ దేశ ప్రభుత్వ మీడియా ఐఆర్ఐబీ టీవీ ఆదివారం వెల్లడించింది. జిన్హువా వార్తా సంస్థ కథనం ప్రకారం.. టెహ్రాన్‌పై జరిగిన ఈ భీకర దాడుల్లో ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) చీఫ్ కమాండర్ మొహమ్మద్ పాక్‌పూర్, రక్షణ మండలి కార్యదర్శి అలీ షంఖానీ, రక్షణ మంత్రి అజీజ్ నసిర్‌జాదే కూడా ప్రాణాలు కోల్పోయారు. టెహ్రాన్‌లోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో ఇరాన్ ఉన్నతాధికారులు సమావేశమైనట్లు మిలిటరీ ఇంటెలిజెన్స్ గుర్తించిందని, ఆ వెంటనే ఇజ్రాయెల్ ఎయిర్ ఫోర్స్ మెరుపు దాడులు చేసిందని ఇజ్రాయెల్ రక్షణ దళం (ఐడీఎఫ్) ప్రకటించింది. ఈ ఆపరేషన్‌లో రక్షణ మంత్రి, ఐఆర్‌జీసీ చీఫ్ సహా మొత్తం ఏడుగురు సీనియర్ కమాండర్లను మట్టుబెట్టినట్లు ఐడీఎఫ్ స్పష్టం చేసింది. మరికొంతమంది బాధితుల వివరాలు వెల్లడికాల్సి ఉందని స్థానిక మీడియా పేర్కొంది. మరోవైపు, ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మృతి చెందినట్లు ఆ దేశ ప్రభుత్వ టీవీ అధికారికంగా ధృవీకరించింది. తమ నాయకుడి మరణంపై ఐఆర్‌జీసీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఖమేనీ మరణానికి కారణమైన అమెరికా, ఇజ్రాయెల్ "హంతకులపై" ప్రతీకారం తీర్చుకుంటామని టెలిగ్రామ్ వేదికగా శపథం చేసింది. చరిత్రలో ఎన్నడూ చూడని విధంగా అత్యంత భీకరమైన దాడులతో (ఫెరోషియస్ అఫెన్సివ్) సమాధానం చెబుతామని, తమ దేశంపై దాడి చేసిన వారికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించింది. ఈ పరిణామాలతో పశ్చిమ ఆసియాలో ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి.

# పేలుడు పదార్థాల ఫ్యాక్టరీలో ఘోర ప్రమాదం.. 15 మంది మృతి



మహారాష్ట్ర: మహారాష్ట్రలో ఘోర ప్రమాదం సంభవించింది. నాగ్‌పూర్ జిల్లాలోని ఓ పేలుడు పదార్థాల తయారీ ఫ్యాక్టరీలో ఆదివారం ఉదయం భారీ పేలుడు సంభవించింది. ఈ దుర్ఘటనలో కనీసం 15 మంది మృతి చెందారని, పలువురు గాయపడ్డారని పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కటోల్ తహసీల్ పరిధిలోని రౌల్‌గావ్ గ్రామంలో ఉన్న ఎస్‌బీఎల్ ఎనర్జీ లిమిటెడ్ ఫ్యాక్టరీలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. మైనింగ్, పారిశ్రామిక అవసరాల కోసం ఈ కంపెనీ పేలుడు పదార్థాలను తయారు చేస్తుంది. ఉదయం 7 గంటల నుంచి 7:15 గంటల మధ్య ఫ్యాక్టరీలోని డిటోనేటర్ ప్యాకింగ్ యూనిట్‌లో ఈ పేలుడు జరిగినట్లు కంపెనీ ప్రతినిధులు వెల్లడించారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే పోలీసులు, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. పేలుడులో గాయపడిన వారిని వెంటనే నాగ్‌పూర్‌లోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, పూర్తి వివరాలతో త్వరలో ఒక ప్రకటన విడుదల చేస్తామని కంపెనీ అధికారి ఒకరు తెలిపారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతుల సంఖ్యపై భిన్నమైన నివేదికలు వస్తుండటంతో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# జూన్ 2న తెలంగాణ పండుగ ఘనంగా జరుపుకోవాలి



ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రకటించారు. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని 99 రోజుల కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వర్తించాలని ఆదేశించారు. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి కార్యక్రమాల షెడ్యూల్‌ను రూపొందించి, వాటిని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక లోగో తయారు చేయాలని సీఎస్‌ను ఆదేశించారు. ఫైళ్లలో ఉన్న నిర్ణయాలు క్షేత్రస్థాయిలో ఫలితాలుగా మారాలని, ప్రజలకు పథకాల ప్రయోజనం ప్రత్యక్షంగా చేరేలా యంత్రాంగం మొత్తం ఒకే లక్ష్యంతో పనిచేయాలని చెప్పారు. ఈ 99 రోజుల్లో పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్‌తోపాటు రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు అన్ని కార్యాలయాల్లో పారిశుధ్యం, పరిశుభ్రత కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. ఇందుకు ప్రతి శాఖ, ప్రతి జిల్లా, ప్రతి అధికారి మిషన్ మోడ్‌లో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. అన్ని ప్రభుత్వ శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో శనివారం సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. పురోగతిని స్వయంగా పరిశీలిస్తానని, క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తానని చెప్పారు. అధికారుల పనితీరు లోపాలను సహించబోమని హెచ్చరించారు. ఐఏఎస్ అధికారులే ప్రభుత్వానికి వెన్నెముక అని.. ప్రతి పథకం, ప్రతి పాలసీ విజయం, వైఫల్యం వారిపైనే ఆధారపడి ఉన్నాయన్నారు. మార్చి 4న నిర్వహించే కలెక్టర్ల సమావేశంలో అందరి పని తీరుపై మాట్లాడతానని వెల్లడించారు.

ఇంటి నుంచే అన్ని సేవలు పొందేలా..

పరిపాలనలో అధునాతన సాంకేతికను సమర్థంగా వినియోగించాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రజలు ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారానే అన్ని పథకాలు, సేవలు పొందేలా సాంకేతిక సంస్కరణలు తీసుకురావాలని నిర్దేశించారు. కరెంట్ మీటర్, ఇళ్ల నిర్మాణానికి అనుమతి, నల్లా కనెక్షన్ మొదలు ప్రభుత్వం నుంచి పొందాల్సిన అనుమతులు, సేవలకు ప్రజలు ఆఫీసులకు రావాల్సిన అవసరం లేకుండా పనులు జరగాలని చెప్పారు. వాహనం కొన్న షోరూంలోనే రిజిస్ట్రేషన్ చేసే విధానం అమల్లోకి వచ్చిందని, ఇలా ప్రతి విభాగంలోనూ సంస్కరణలు తీసుకురావాలన్నారు. ఏ ఫైలు, ఏ ఆర్జీ ఎక్కడ ఉందో దరఖాస్తుదారు తెలుసుకునే సునాయస విధానం ఉండాలని సూచించారు. సమూల మార్పులతో సాంకేతిక సంస్కరణలు అమలు చేసేందుకు ఐఏఎస్ అధికారి జయేశ్ రంజన్ అధ్వర్యంలో కమిటీ వేయాలని ఆదేశించారు. మూడు వారాల్లో నివేదికను అందజేయాలని కోరారు. ప్రతీ విభాగంలో డిజిటల్ గవర్నెన్స్ అమలు చేయాలని, డేటా నిల్వ చేస్తున్న పాత కాలం సర్వర్లను వచ్చే 20 ఏళ్లకు సరిపడేలా అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు.

కేంద్రం సమ్మిట్‌పై విమర్శలొచ్చాయి..

కేంద్రం నిర్వహించిన ఏఐ సమ్మిట్‌పై కొన్ని విమర్శలు వచ్చాయని, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ అందరి దృష్టిని ఆకర్షించిందని సీఎం రేవంత్ అన్నారు. రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్ మూడు జోన్లుగా విభజించామని గుర్తు చేశారు. కోర్ అర్బన్ రీజియన్‌లో చేపట్టాల్సిన సర్వీస్ సెక్టార్ అభివృద్ధికి ప్రణాళిక రూపొందించుకోవాలని చెప్పారు. ప్రతి ఐఏఎస్ అధికారి తమ శాఖలో బెస్ట్ ప్రోగ్రామ్‌ను డిజైన్ చేసుకోవాలని, తమంతట తాముగా గర్వపడే కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

ఉద్యోగుల డేటా సిద్ధంగా ఉండాలి..

రెగ్యులర్ ఉద్యోగులతోపాటు అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల సమాచారం అన్ని శాఖల కార్యదర్శుల వద్ద సిద్ధంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండటానికి వీల్లేదని ఆదేశించారు. ప్రతి శాఖకు సొంత భవనం ఉండాలని, బడ్జెట్ ప్రతిపాదనల్లో వీటిని చేర్చాలని సూచించారు. కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులను రాబట్టుకునేందుకు ప్రతి శాఖ అప్రమత్తంగా ఉండాలని, నిధుల సద్వినియోగం చేపట్టడం వల్ల ప్రత్యేక రాయితీలు, ప్రోత్సాహకాలు కూడా రాష్ట్రం సాధించుకునే అవకాశం ఉంటుందని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం ఉండాలని, అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ప్రజలు మార్పును స్వాగతిస్తున్నారు..

పారదర్శకత, జవాబుదారీతనం, మార్పును తీసుకొస్తామనే హామీతో అధికారంలోకి వచ్చిన తమ ప్రభుత్వం రెండేళ్ల మూడు నెలలు పూర్తి చేసుకుందని, ప్రజలు కోరుకున్న మార్పును స్వాగతిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. వరుస ఎన్నికల్లో ప్రజలు తమ ప్రభుత్వానికి మద్దతుగా నిలిచారని అన్నారు. ఇప్పటివరకు సాధించిన విజయాలను నిజాయితీగా అంచనా వేసుకుని, ఎక్కడ లోటుపాట్లు ఉన్నాయో గుర్తించాలని అధికారులను హెచ్చరించారు. వచ్చే ఎన్నికల నాటికి మిగిలిన రెండేళ్లు తొమ్మిది నెలలకు సరైన ప్రణాళికతో కార్యాచరణ రూపొందించుకోవాలని సీఎం సూచించారు.

# దేవుడికి ద్రోహం చేస్తే క్షమించను

మొదటి పేజి తరువాయి

బాలికలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిరోధక టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రావివలస గ్రామంలో ఏర్పాటుచేసిన ప్రజావేదిక సభలో చంద్రబాబు మాట్లాడారు. ప్రసంగం ఆయన మాటల్లోనే.. గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి దిగ్గజ ఐటీ సంస్థలు ఉత్తరాంధ్రకు వస్తున్నాయి. భోగాపురం విమానాశ్రయం అందుబాటులోకి వస్తే ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. విజయనగరం జిల్లాలో గిరిజన విశ్వవిద్యాలయ నిర్మాణం త్వరలో పూర్తవుతుంది. ఉత్తరాంధ్ర తీరంలో అపారంగా ఖనిజ నిక్షేపాలున్నాయి. సంబంధిత పరిశ్రమల ఏర్పాటుతో యువతకు ఉద్యోగాలు వస్తాయి. పేదరికం దూరమవుతుంది. గత ప్రభుత్వం భూ రికార్డులను మార్చేసింది. అందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుచేసి, రెవెన్యూ రీసర్వే చేస్తున్నాం. క్యూఆర్ కోడ్ వంటి ఫీచర్లతో పట్టాదారు పాసు పుస్తకాలు అందజేస్తున్నాం. తప్పుచేసిన వారెవరైనా వదిలిపెట్టను. దేవుడికి ద్రోహం చేస్తే అస్సలు క్షమించను. గత ప్రభుత్వంలో రసాయనాలతో నెయ్యి తయారుచేసి తిరుమలలో స్వామివారికి నైవేద్యంగా సమర్పించారంటే.. ఎంత దుర్మార్గంగా వ్యవహరించారో అర్థం చేసుకోవాలి. వైకాపా ఎమ్మెల్యేలు ప్రజాసమస్యలపై చర్చించడానికి శాసనసభకు రాకుండా.. అడ్డదారుల్లో మాట్లాడుతున్నారు. వారి ఐదేళ్ల పాలనలో రౌడీయిజం పరాకాష్ఠకు చేరింది. నేడు రాష్ట్రంలో రౌడీలకు చోటులేదు. గంజాయి బ్యాచ్.. ఖబడ్దార్!

బాధితుల్లో మహిళలే ఎక్కువ..

దేశంలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఉచితంగా వేసేలా ప్రధాని మోదీ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించారు. 2012 నాటి నివేదికల ప్రకారం రాష్ట్రంలో 29 వేల మందికి పైగా క్యాన్సర్ బాధితులుండగా, 2025 నాటికి ఆ సంఖ్య 32 వేలకు మించింది. మహిళలు ఎక్కువగా దీని బారినపడుతున్నారు. గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ టీకా ఇస్తున్నాం. ఒక డోస్‌కు రూ.4 వేల వరకు ఖర్చవుతుంది. ప్రభుత్వం ఉచితంగానే అందిస్తోంది. ఇప్పటికే 1.72 కోట్ల మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేశాం. 5.07 లక్షల మందికి నోటి క్యాన్సర్ రావొచ్చని ఫలితాల్లో వెల్లడైంది. 2.58 లక్షల మందికి రొమ్ము, మరో 3.40 లక్షల మందికి గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వచ్చే ప్రమాదముందని తేలింది. రోగులకు చికిత్స, పరిశోధనల కోసం కర్నూలులో క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటు చేస్తున్నాం. తాజా బడ్జెట్‌లో ఆరోగ్య రంగానికి రూ.19,300 కోట్లు కేటాయించాం. పేదలకు రూ.2.5 లక్షల ఆరోగ్య బీమా అందించాలన్నది ప్రణాళిక. బీమా కంపెనీల ద్వారా 2.5 లక్షల వరకు ఉచిత వైద్యసేవలు అందిస్తాం. ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా రూ.25 లక్షల వరకు బీమా కల్పిస్తాం. పంటలకు పురుగు మందులు మోతాదుకు మించి వాడొద్దు. అధిక యూరియా వినియోగం క్యాన్సర్‌కు కారణమవుతోంది.

# ఖమేనీ హత్య హేయమైన చర్య

మొదటి పేజి తరువాయి

అనంతరం పశ్చిమ ఆసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై ఆమె ఆదివారం ఎక్స్ వేదికగా స్పందించారు. ప్రపంచానికి ఇప్పుడు కావాల్సింది యుద్ధం కాదని, శాంతి అని ఆమె స్పష్టం చేశారు. "కన్నుకు కన్ను సిద్ధాంతం ప్రపంచాన్ని గుడ్డిది చేస్తుంది" అన్న మహాత్మా గాంధీ మాటలను ప్రియాంక ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజాస్వామ్య దేశాలకు నాయకత్వం వహిస్తున్నామని చెప్పుకునే వారు, ఒక సార్వభౌమ దేశాధినేతను ఇలా లక్ష్యంగా చేసుకుని హత్య చేయడం, వేలాది మంది అమాయకుల ప్రాణాలు తీయడం అత్యంత హేయమైన చర్య అని ఆమె మండిపడ్డారు. దీనికి వారు ఏ కారణం చెప్పినా సమర్థనీయం కాదన్నారు. అనేక దేశాలు ఇప్పుడు ఈ ఘర్షణలోకి లాగబడటం విషాదకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే సమయంలో ప్రధాని నరేంద్ర మోదీపై కూడా ఆమె పరోక్ష విమర్శలు చేశారు. ఇజ్రాయెల్ ప్రధాని, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ముందు సాగిలపడిన మన ప్రధాని మోదీ, కనీసం ఇప్పుడైనా యుద్ధ ప్రభావిత దేశాల్లో చిక్కుకున్న భారతీయులను సురక్షితంగా వెనక్కి తీసుకురావడానికి కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు ప్రియాంక పేర్కొన్నారు. మరోవైపు, ఖమేనీ హత్య తర్వాత పశ్చిమ ఆసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. ఇరాన్ ప్రతీకార దాడులతో బహ్రెయిన్, కువైట్, దుబాయ్, దోహా, రియాద్ నగరాల్లో పేలుళ్లు వినిపించాయి. యూఏఈ తన గగనతలాన్ని మూసివేయడంతో, అనేక మంది భారతీయులు విమానాశ్రయాల్లో చిక్కుకుపోయారు. వారిని సురక్షితంగా స్వదేశానికి రప్పించాలని భారత్ అడ్వైజరీలు జారీ చేసింది.

# వేసవి భగభగలు

మొదటి పేజి తరువాయి



ఈ ఏడాది వేసవి ఉష్ణోగ్రతలు ఫిబ్రవరి రెండో వారం నుంచే ప్రారంభమయ్యాయి. దక్షిణ తెలంగాణ జిల్లాల్లో సాధారణం, అంతకంటే తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదు కాగా ఉత్తర, మధ్య తెలంగాణ జిల్లాల్లో మాత్రం సాధారణం కంటే అధికంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ ఏడాది వేసవి సీజన్‌లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే అధికంగా ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. గతేడాది నవంబర్ నుంచి ఫిబ్రవరి మధ్యనున్న చలికాలంలో ఉష్ణోగ్రతలు భారీగా పతనం కావడం, ఎక్కువ రోజులు అత్యంత తక్కువ ఉష్ణోగ్రతలు నమోదు కావడం, దీనికితోడు చలి తీవ్రత కూడా అధికంగా ఉండగా ఈ ఏడాది వేసవిలో ఇదే తరహాలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడం, వేడితో కూడుకున్న రోజులు ఎక్కువగా ఉండే అవకాశాలున్నట్లు నిపుణులు చెబుతున్నారు.

మార్చిలో తేలికపాటి వానలు...

రాష్ట్రంలో గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు ప్రస్తుతం సాధారణ స్థితిలోనే ఉన్నాయి. రానున్న మూడు రోజులు సాధారణ ఉష్ణోగ్రతలే నమోదవుతాయని వాతావరణ శాఖ చెబుతోంది. ఆ తర్వాత ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతాయని, ఈనెల రెండు, మూడో వారంలో పలుచోట్ల తేలికపాటి వర్షాలు నమోదు కానున్నట్లు వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఈనెలాఖరు నుంచి ఉష్ణోగ్రతల పెరుగుదల వేగంగా ఉంటుందని ఏప్రిల్ మొదటి వారంలో ఉష్ణోగ్రతలు 40డిగ్రీలు దాటే అవకాశం ఉందని, ఈ సీజన్‌లో గరిష్టంగా 44 నుంచి 46డిగ్రీ సెల్సియస్ మధ్యలో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు కానున్నాయి. అదేవిధంగా భూపాలపల్లి, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో వడగాలుల ప్రభావం అధికంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఈ సీజన్‌లో వడగాలులు కూడా ఎక్కువ రోజులు వీస్తాయని, వాతావరణంలో నెలకొన్న మార్పులుతో అత్యంత చలి, అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు ఐఎండీ శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాజా వేసవి సీజన్‌పై ప్రాథమిక అంచనాలను ఐఎండీ నేడో, రేపో విడుదల చేయనుంది.

# మీకోసం నరక ద్వారాలు తెరిచి ఉంచుతున్నాం..

మొదటి పేజి తరువాయి

ఈ భీకర వైమానిక దాడులకు ప్రతీకారంగా ఇరాన్ గంటల వ్యవధిలోనే తన ప్రతాపాన్ని చూపించింది. 'ఆపరేషన్ ట్రూ ప్రామిస్-4' పేరుతో ఇరాన్ ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్ జీసీ) అమెరికా, ఇజ్రాయెల్ స్థావరాలపై విరుచుకుపడింది. శత్రువులకు నరకం అంటే ఎలా ఉంటుందో చూపిస్తామని తీవ్ర హెచ్చరికలు చేసింది.

అమెరికా బేస్‌లే లక్ష్యంగా..

ఖమేనీ మరణం తర్వాత ఇరాన్ ఐదో దశ దాడులను ముమ్మరం చేసింది. కువైట్‌లోని అబ్దుల్లా ముబారక్ ప్రాంతంలో ఉన్న అమెరికన్ నావల్ బేస్‌పై 4 బాలిస్టిక్ క్షిపణులు, 12 డ్రోన్లతో ఇరాన్ దాడి చేసింది. ఈ ఘటనలో బేస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పూర్తిగా ధ్వంసమైందని, పలువురు అమెరికన్ సైనికులు మరణించారని సమాచారం. అటు హిందూ మహాసముద్రంలోనూ ఇరాన్ అలజడి సృష్టించింది. అమెరికా నౌకలకు ఇంధనం సరఫరా చేస్తున్న కంబాట్ సపోర్ట్ షిప్‌పై 'ఖద్ర 380' క్షిపణులతో దాడి చేసింది.

మరోవైపు, దుబాయ్‌లోని జెబెల్ అలీ యాంకరేజ్‌లో అమెరికాకు ఆయుధాలు చేరవేస్తున్న నౌకపై కూడా డ్రోన్ దాడులు జరిగాయి. ఈ దాడుల తీవ్రతకు దుబాయ్ ఎయిర్‌పోర్ట్ కార్యకలాపాలు పూర్తిగా స్తంభించిపోయాయి. అంతకుముందు పామ్ ఐలాండ్, బుర్జ్ అల్ అరబ్ ప్రాంతాల్లోనూ దాడులు జరిగినట్లు వార్తలు వచ్చాయి. పర్షియన్ గల్ఫ్ దేశాలతో పాటు ఇరాక్ కుర్దిస్తాన్‌లోని అమెరికా బేస్‌లపై కూడా ఇరాన్ ఎయిర్ ఫోర్స్ బాంబుల వర్షం కురిపించింది.

శత్రువులకు నరకమే..

తమ నాయకుడి మరణానికి ప్రతీకారంగా 'చరిత్రలోనే అత్యంత భయంకరమైన అఫెన్సివ్ ఆపరేషన్' చేపడతామని ఐఆర్ జీసీ హెచ్చరించింది. "శత్రువులకు నరక ద్వారాలు తెరిచి ఉంచుతాం.. ఇమామ్ హంతకులకు కచ్చితంగా శిక్ష పడుతుంది" అని టెలిగ్రామ్ వేదికగా ఇరాన్ సైన్యం ప్రకటించింది. అమెరికా మిత్రదేశాలైన యూఏఈ, కతార్‌లలోనూ పేలుళ్ల శబ్దాలు వినిపించడంతో ఆయా దేశాలు ఆందోళన చెందుతున్నాయి. శత్రువులకు సహకరిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఇరాన్ పరోక్షంగా హెచ్చరించింది. పరిస్థితి చేయిదాటిపోతుండటంతో ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ అంటోనియో గుటెరెస్ స్పందించారు. తక్షణమే హింసను ఆపాలని, లేదంటే ప్రపంచ భద్రతకే ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు. అటు రష్యా, యూరోపియన్ యూనియన్ కూడా ఇరు పక్షాలు సంయమనం పాటించాలని కోరాయి. ఏది ఏమైనా ఖమేనీ మరణం తర్వాత మధ్యప్రాచ్యంలో పరిస్థితులు పూర్తిగా అదుపు తప్పినట్లు కనిపిస్తోంది.

## ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్

# ప్రయోగించిన ఆయుధాలు ఇవే!

ఢిల్లీ: అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై జరిపిన 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'లో అత్యాధునిక, విధ్వంసకర ఆయుధాలను ప్రయోగించాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశాల మేరకు శనివారం ఉదయం ఈ దాడులు జరిగాయి. ఈ ఆపరేషన్‌లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణించినట్లు వెల్లడైంది. ఈ దాడుల్లో ప్రధానంగా 'టోమహాక్' క్రూయిజ్ క్షిపణులు, సరికొత్త 'లూకాస్' సూసైడ్ డ్రోన్లు కీలక పాత్ర పోషించాయి. చరిత్రలోనే అత్యంత సంక్లిష్టమైన ఈ ఆపరేషన్‌లో భూమి, ఆకాశం, సముద్రం నుంచి ఏకకాలంలో లక్ష్యాలను ఛేదించేందుకు ఈ ఆయుధాలను సమర్థంగా ఉపయోగించారు.

టోమహాక్ క్షిపణుల విధ్వంసం

అమెరికా యుద్ధనౌకల నుంచి ప్రయోగించిన టోమహాక్ క్రూయిజ్ క్షిపణులు ఈ ఆపరేషన్‌లో పెను విధ్వంసం సృష్టించాయి. రేథియాన్ కంపెనీ తయారు చేసే ఈ క్షిపణులు సుమారు 1,600 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను కూడా అత్యంత కచ్చితత్వంతో ఛేదించగలవు. రాడార్లను తప్పించుకుని, శత్రు రక్షణ వ్యవస్థలను దాటుకుని ప్రయాణించడం వీటి ప్రత్యేకత. సుమారు 13 లక్షల డాలర్ల విలువైన ఒక్కో క్షిపణి, నిర్దేశిత లక్ష్యాన్ని నేరుగా తాకి పూర్తిగా నాశనం చేయగలదు. ఇటీవల యెమెన్‌లోని హౌతీల స్థావరాలపై కూడా అమెరికా వీటిని ప్రయోగించింది.

తొలిసారిగా లూకాస్ సూసైడ్ డ్రోన్లు

ఈ యుద్ధంలో అమెరికా మొట్టమొదటిసారిగా 'లూకాస్' (లో-కాస్ట్ అన్‌మ్యాన్డ్ కంబాట్ ఎటాక్ సిస్టమ్) అనే సూసైడ్ డ్రోన్లను రంగంలోకి దించింది. ఇరాన్ వినియోగించే షాహెద్ డ్రోన్ల తరహాలో తక్కువ ఖర్చుతో వీటిని రూపొందించారు. అరిజోనాలోని స్పెక్టర్‌వర్క్స్ కంపెనీ తయారు చేసిన ఈ డ్రోన్ల విలువ ఒక్కొక్కటి సుమారు 35,000 డాలర్లు మాత్రమే. ఉక్రెయిన్ యుద్ధం తర్వాత ప్రాచుర్యం పొందిన 'అఫోర్డబుల్ మాస్' (తక్కువ ధరలో భారీ ఉత్పత్తి) వ్యూహంలో భాగంగా వీటిని అభివృద్ధి చేశారు. తక్కువ ఖర్చుతో వేల సంఖ్యలో ప్రయోగించి శత్రువును ఉక్కిరిబిక్కిరి చేసే వీలుంటుంది.

స్టెల్త్ ఫైటర్లు, ఇతర ఆయుధాలు

ఈ వైమానిక దాడుల్లో రాడార్లకు చిక్కని ఎఫ్-35 స్టెల్త్ ఫైటర్ జెట్లు, ఎఫ్/ఏ-18 ఫైటర్ జెట్లు కూడా పాల్గొన్నాయి. ముఖ్యంగా ఐదో తరం ఎఫ్-35 జెట్లు శత్రు రాడార్ వ్యవస్థలను గుర్తించి, వాటిని నాశనం చేసే ప్రత్యేక క్షిపణులను మోసుకెళ్లాయి. వీటితో పాటు భూమి నుంచి ప్రయోగించే హిమార్స్ (హెచ్ఐఎంఏఆర్ఎస్) రాకెట్ సిస్టమ్‌లను కూడా ఈ ఆపరేషన్‌లో ఉపయోగించారు. అమెరికా యుద్ధ మంత్రి పీట్ హెగ్సెత్ ఈ ఆపరేషన్‌ను 'చరిత్రలోనే అత్యంత కచ్చితమైన, సంక్లిష్టమైన వైమానిక దాడి'గా అభివర్ణించారు. ఈ దాడులకు ప్రతీకారంగా ఇరాన్ కూడా ఇజ్రాయెల్, అమెరికా స్థావరాలపై క్షిపణులు, డ్రోన్లతో దాడులు చేసింది. ఇరాన్ అణుకార్యక్రమంపై చర్చలు విఫలమైన నేపథ్యంలో జరిగిన ఈ ఘటనతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి.

## సీఎం చంద్రబాబును కలిసిన

# నూతన సీఎస్ సాయి ప్రసాద్

## నూతన సీఎస్‌గా బాధ్యతలు స్వీకరించిన సాయి ప్రసాద్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా (సీఎస్) బాధ్యతలు స్వీకరించిన సాయి ప్రసాద్, ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమయ్యారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. సీఎస్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన తొలిసారిగా ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సీఎస్ సాయి ప్రసాద్‌కు సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర పరిపాలనా యంత్రాంగానికి అధిపతిగా బాధ్యతలు స్వీకరించినందుకు ఆయనను అభినందించారు. వీరిద్దరి మధ్య కాసేపు భేటీ జరిగింది. మరోవైపు, ముఖ్యమంత్రి కార్యాలయంలో కీలక బాధ్యతలు చేపట్టిన మరో అధికారి కూడా చంద్రబాబును కలిశారు. సీఎంకు ఎక్స్ అఫిషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీగా నియమితులైన విజయానంద్ కూడా ముఖ్యమంత్రి చంద్రబాబుతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.

# ఉచిత పశువైద్య శిబిరం



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండలం (నేటిశుభోదయ) మార్చి 01.: ధర్పల్లి మండలం సీతాయిపేట్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉచిత పశు గర్భకోశ వ్యాది చికిత్స శిబిరం నిర్వహించారు. సర్పంచ్ సీహెచ్ భూమేష్ పర్యవేక్షణలోపశువులకు టీకాలు వేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్రంనికి చెందిన వెటర్నరీ వైద్యులు, ఉపసర్పంచ్ చంద్రకాంత్ గ్రామస్తులు పాల్గొన్నారు. పశుపోశకులు ఇటువంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు కోరారు.

# ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్షలో ఆరుగురు విద్యార్థుల గైర్హాజరు

నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండలం (నేటిశుభోదయ) మార్చి 01.: ధర్పల్లి మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆదర్శ కళాశాలలో శనివారం జరిగిన ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్షలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 285 విద్యార్థులకు గాను ముగ్గురు విద్యార్థులు గైర్హాజరు, ఆదర్శ కళాశాలలో 145 విద్యార్థులకు గాను ముగ్గురు విద్యార్థులు గైర్హాజరైనట్లు కళాశాలలు ప్రిన్సిపల్ ల్లు శ్రీనాథ్, శ్రీనివాస్ తెలిపారు. మొత్తం మీద పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు వారు సూచించారు.

# మండల కేంద్రంలో ఘనంగా దర్జీల డే కార్యక్రమం ఏర్పాటు



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం (నేటిశుభోదయ) మార్చి 01.: సిరికొండ మండలకేంద్రంలో శనివారం టైలర్స్ డే(దర్జీల రోజు) సందర్భంగా మండలకేంద్ర మరియు మండల పరిసర గ్రామల మేరు కుల సంఘసభ్యులు మేరు కుల సంఘం అధ్యక్షుడు కొక్కు రవీందర్ ఆధ్వర్యంలో ఐక్యతగా సమావేశం ఏర్పటు చేసుకొని అధ్యక్షులు రవీందర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగనే ఈ సంవత్సరం కూడ శనివారం టైలర్స్ డే సందర్భంగా మేరు కుల బంధువుడు శంకర్ దాసమాయ్య నమ: చిత్ర పటానికి పూలమాల వేసి మండల సంఘ సభ్యులు టైలర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలిపూకున్నరు. మేరు కుల సంఘాల జిల్లా కార్యదర్శి కొక్కు రాజేశ్వర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న మేరు కుల సంఘ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఈ రోజు టైలర్స్ డే సందర్భంగా సంఘంలోని సీనియర్ నాయకులు అయిటువంటి కొక్కు రాజేంద్రప్రసాద్, గంగాధర్ లకు శాలువలతో సన్మానించారు. రాష్ట్రంలో మేరుకులాం అత్యల్పంగా ఉంటుందని ప్రభుత్వం దృష్టిలో ఈ తక్కువగా ఉన్న మన మేరు కులన్నికి ఎక్కువ చేయుతని ప్రోత్సహంగా అందించాలని కోరారు. వాస్తవంగా మేరు కులం మోస్ట్ బ్యాక్ వర్డ్ క్యాస్ట్(వీదీజ)కులమని కొనియాడరు. హాస్టల్ పిల్లలకు, సోషల్ వెల్ఫేర్ సంస్థలకు ఇచ్చే అవసరం గల డ్రెస్సులు కోసం మా వృతి మేరు వృత్తి కాబట్టి మా మేరు కులస్తులకు ఇచ్చే విధంగా సౌకర్యం ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విన్నవిస్తూ ఇకముందు మా మేరు కులం కొంచెం మెరుగు పడే విధంగా అవకాశం ఉండచ్చుని తెలిపారు. అలాగే మా వృతికి ఉచిత విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళడం జరుగుతుంది. ప్రభుత్వము సానుకూలంగా స్పందిస్తూ, మాకు రీ అగ్రిమెంట్ అనే దానికోసం కూడ ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేరు కుల అధ్యక్షులు కొక్కు రవీందర్, జిల్లా కార్యదర్శి కొక్కు రాజేశ్వర్, మండల ప్రధాన కార్యదర్శి రెబ్బ రమేష్, కోశాధికారి రామ్ గిరి నారాయణ, కొక్కు శ్రీనివాస్, పెద్ద రాజేంద్రప్రసాద్, గంగాధర్, కొక్కు రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# సి.వి.రామన్ స్ఫూర్తితో విజ్ఞానశాస్త్ర పురోగతికి కృషి చేయాలి

## సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపల్ ఆర్.నర్సయ్య.




నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం(నేటిశుభోదయ) మార్చి 01.: శాస్త్రీయ ఆలోచనలే సమాజ పురోగతికి పునాదియని, విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలని, సర్ సి.వి.రామన్ ను స్ఫూర్తితో విజ్ఞానశాస్త్ర పురోగతికి కృషి చేయాలని సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.నర్సయ్య పేర్కొన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవన్ని పురస్కరించుకొని శనివారం పాఠశాలలో భారతీయ తొలి నోబెల్ బహుమతి గ్రహీత, భారతరత్న సర్ సి.వి.రామన్ చిత్ర పటానికి ప్రిన్సిపాల్ ఆర్.నర్సయ్య ఉపాధ్యాయులతో కలిసి పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించడమైనది. తదనంతరం ఆయన మాట్లాడుతు భారతదేశం శాస్త్ర సాంకేతిక రంగంలో ప్రపంచ పటంలో నిలిచేల చేసిన మహానుభావుడు సర్ సి.వి. రామన్ అని కొనియాడరు. పరిమిత వనరులు, సాధారణ కుటుంబ నేపథ్యం అయినప్పటికీ అచంచలమైన జిజ్ఞాస, కృషి, పరిశోధన తపనతో 'రామన్ ఎఫెక్ట్' ఆవిష్కరించి ప్రపంచన్ని ఆశ్చర్య పరిచారని తెలిపారు. 1930లో నోబెల్ బహుమతి అందుకుని భారత శాస్త్ర ప్రతిభను ప్రపంచనికి చాటారన్నరు. ఆధునిక యుగంలో శాస్త్ర సాంకేతిక రంగాలలో వేగవంతమైన మార్పులు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో విద్యార్థులు సృజనాత్మక ఆలోచన, ప్రయోగత్మక అభ్యాసం, విశ్లేషణత్మక దృష్టి అలవరచుకోవలని సూచించారు. శాస్త్రీయ దృక్పథం పెరిగినప్పుడే సమాజంలో సమగ్ర అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన సైన్స్ ప్రదర్శనలు, ప్రాజెక్టు ఎగ్జిబిషన్, పోస్టర్ తయారీ, క్విజ్, చిత్రలేఖనం, ఉపన్యాస పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం చేయబడినవి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ నాయకపోడ్ కులస్థుల ఆత్మీయ సమ్మేళనం




నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం (నేటిశుభోదయ) మార్చి 01.: సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామం వద్ద ఆదివాసీ నాయకపోడ్ కులస్థులు సోమవారం రోజున జరుపుకోబోయే ఆత్మీయ సమ్మేళనంలో ఆదివాసీ నాయకపోడ్ జిల్లా సేవసంఘం అధ్యక్షులు గాండ్ల రాంచందర్ కార్యవర్గ సభ్యులు పాల్గొని మండలంలో నాయకపోడ్ కులస్థుల యోగక్షేమలు కనుకొని, భవిష్యత్ కార్యచరణ రుపొందించుకుంటరని సిరికొండ మండల ఆదివాసీ నాయకపోడ్ కుల సంఘం నూతన బాడీ ఎన్నిక జరుపుకుని సన్మాన కార్యక్రమం ఉంటుందని మండల ఆదివాసీ నాయకపోడ్ కుల నాయకులు, ధోని మోహన్, కర్ణల ప్రభు, కళ్లెం శ్రీనివాస్, నర్సయ్య దుంపల సాయిలు, రమేష్ తదితరులు తెలపడం జరిగింది. నాయకపోడు కులబంధవులు అందరూ ఈ సమ్మేళానికి తప్పకుండ హాజరై కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

# హనుమాన్ ఆలయం పునఃప్రారంభం



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండలం (నేటిశుభోదయ)మార్చి 01.: ధర్పల్లి మండలం రామడుగు ప్రాజెక్ట్ గ్రామంలో దేవాదయశాఖ ద్వార 30 లక్షల రూపాయల నిధులు మంజూరైనందున హనుమాన్ ఆలయాన్ని పునర్నిర్మానించి ఆదివారం ఘనంగా ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ పార్వతిరమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, బిఆర్ఎస్ జిల్లా రూరల్ ఇంచార్జ్ బాజిరెడ్డి జగన్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. శిథిలావస్థకు చేరిన పురతన ఆలయన్ని సర్వసుందరంగ తీర్చిదిద్దడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# అంతరించి పోతున్న అల్లకొండ పూర్వ కట్టడాలు పుస్తక ఆవిష్కరణ

## డాక్టర్ జక్క రవి.




నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ఆర్మూర్ రెవెన్యూ డివిజన్(నేటిశుభోదయ) మార్చి 01.: దేశ స్వాతంత్ర్యనికి పూర్వము రాజుల పాలనలో ఖిల్లా, దుర్గాలు, కోటలు నేడు శిథిలవ్యవస్థలో ఉన్నయని మరి కొన్ని సంవత్సరల్లో ఆనవాళ్లు లేకుండ పోయే ప్రమాదం ఉందని అల్లకొండలో పుట్టిన డాక్టర్ జక్క రవి శనివారం రోజు నిజామాబాదులోని ప్రముఖ పృడెన్స్ ఆసుపత్రిలో " అల్లా కొండ ఊరు ఉద్భవం-ఐదు ఆలయాలకు ప్రసిద్ధి " పుస్తకన్ని ఆవిష్కరణ చేస్తూ అన్నారు. నేను నా బాల్యంలో అల్లకొండ ఖిల్లాను చూశానని మల్లి శితిల వ్యవస్త రూపంలో చూస్తున్నందుకు బాధగా ఉందని డాక్టర్ రవి ఆవేదన వ్యక్తం చేసారు. ఆనాటి కట్టడలన్ని చరిత్రకు ఆధారలని, పూర్వ అల్లకొండ చరిత్రను కళ్ళకు ఆగుపించే విదంగా పుస్తక రూపంలో తీసుకవచ్చిన పుస్తక రచయిత అల్లకొండ క్షత్రియ బిడ్డ బి.అర్.నర్సింగ్ రావుని అభినందిస్తూ అల్లకొండ చరిత్రను చదివి ఇంకో పది మందికి చెపుతనని బాల్కొండలో ప్రతి ఇంట్లో ఈ పుస్తకం ఉండలని జక్కరవి ప్రజానీకానికి విజ్ఞప్తి చేసారు. దేశంలోనే 2వ రాజధాని లాగ పేరు ఉన్న రాజ్యం 1059లో ఏర్పడ్డ అల్లకొండ(బాల్కొండ) ఒకప్పుడు దేశంలోనే 2వ రాజధానిలాగ పేరు ఉందని పూర్వ ఉమ్మడి తెలుగు రాష్ట్రమైన మద్రాస్ హైకోర్టు ప్లీడర్ ఏనుగుల రామస్వామి 18 మే నెల1830 "కాశి యాత్ర " పాదయాత్రలో భాగంగా హైదరాబాద్, బిక్కవోలు (బికునురు)జూన్ 23,1930, మల్లుపేట్, రాతల రామారెడ్డి, ఇదల్ వాయి(ఇందల్ వాయి), డిచ్ పల్లి రామాలయం, ఆర్మూర్, ద్వార అల్లకొండ జూన్ 29 చేరుకొని మూడు రోజుల పాటు అల్లకొండలోనే విడిది చేసి ఇక్కడి వ్యసాయ ఉత్పత్తులు వ్యాపార లావాదేవీలు దేశాంలోని ఇతర ప్రాంతాలకు ఎగుమతులు అయ్యేవని అయన వ్రాసుకున్న డైరీలో అభిప్రాయ పడ్డరని రవి వివరించాసాగరు.

### సృష్టి కంటే చరిత్ర గొప్పది.

సృష్టి కంటే చరిత్ర గొప్పదని " సృష్టిలో ఒక కవి జన్మిస్తే ఆకాశంలో చుక్కలు వెలుస్తాయని - అలాగే గొప్ప నాయకులు మరణిస్తే ఆకాశంలోని చుక్కలు రాలు తాయని" అలాగే సృష్టిలో కవులు రచయితలు ఉన్నంత కాలం కళాకారులు రచించిన చరిత్రలే భావితరాలకు గుర్తుండిపోయే విధంగా నిలిచి పోతాయని అన్నారు. ఖిల్లా కట్టడలు అంతరించి పోవడనికి ప్రధాన కారణాలు నాలుగు అలాగే బాల్కొండ పురాతన ఖిల్లా కట్టడలు అంతరించి పోవడనికి ప్రధాన కారణాలు నాలుగు అని

1). ప్రజలు చరిత్ర తెలుసుకోలేక పోవడం.
2). ప్రజల్లో ఐక్య మత్యం లేక పోవడం.
3).పూర్వ సాంకృతి సాశీప్రదా యాలు వదిలేయడం.
4). రాష్ట్ర పర్యాటక శాఖ మరియు కేంద్ర ప్రభుత్వాలు పురాతన కట్టడాల పున:నిర్మాణాలు చేయక పోవడమేనని ఈ నాలుగు కారణల వల్లనే పూర్వ కట్టడాలు శితిలావస్థలో ఉన్నాయని, పురతన కట్టడల రక్షణ అల్లకొండలో పుట్టిన ప్రతి ఒక్కరు సామజిక ఉద్యమంగ భావించలని కోరారు. ఈ ఉద్యమన్ని చరిత్ర కారుల వల్లనే సాధ్యం అవు తుందని వారు అభిప్రాయపడ్డారు.

### పాత చట్టాల సవరణ చేయాలి.

పురాతన కట్టడలని మరమ్మత్తులు చేయకుండ వదిలేయడంతో ఆనాటి కట్టడలు శితిలవ్యవస్థలో ఉన్నాయని, ఇంతటి చరిత్ర గల అల్లకొండ పురాతన కట్టడలని మరమ్మతులు చేయలంటే పూర్వ ప్రభుత్వలు తెచ్చిన పాత చట్టాలు అడ్డు వస్తున్నాయని వీటి స్థానంలో నూతన చట్టల సవరణ చేయాల్సిన అవసరం ఎంతైన ఉందని ఇదే విషయన్ని గతంలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ దృష్టికి తీసుక వెల్లడం జరిగిందని త్వరలో చట్ట సవరణలు జరిగే అవకాశం ఉందని అల్లకొండ ఖిల్లా పరిరక్షణ సమితి అధ్యక్షులు గొల్ల మల్లేష్, ఉపధ్యక్షులు బుసం సత్య నారాయణ వివరించారు. అల్ల కొండని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి. నిజామాబాదు జిల్లా పూర్వ అల్లకొండ వల్లకొండ ఏ బాల్కొండ ఖిల్లాలో పురాతన కట్టడలను పున:నిర్మాణం చేసి పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలని ప్రముఖ చరిత్రకారులు రామన్నపేట పుస్తక రచయిత చరిత్రకారులు కంకణాల రాజేశ్వర్ అన్నారు. 1059 లో అల్లయ్య, కొండయ్య ద్వార ఏర్పడ్డ "అల్లకొండ"వల్లకొండ నేటి బాల్కొండ ఖిల్లాను మరమ్మత్తులు చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దటానికి కేంద్రం నిధులు మంజూరు చేయించాలని, ఈ విషయంలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ దృష్టికి మరియు భారత ప్రధానమంత్రి దృష్టికి తీసుకవెళ్లలిని అవసరమైతే అందరం కలిసి ఢిల్లీకి వెలదామని వారు, బాల్కొండ సర్పంచ్ గాండ్ల రాజేష్, గ్రామ విడిసి పెద్ద మనుషులకు విజ్ఞప్తి చేశారు.

# భూధాన భూములలోనే పేదలకు పక్కా ఇళ్ళు కట్టించాలి

**పేదల ఇళ్ల కూల్చివేత కి ముగ్గురు మంత్రులే బాధ్యత వహించాలి**

**భూధాన యజ్ఞం భూములను రెవెన్యూ శాఖ ఏలా స్వాధీనం చేసుకుంటుంది**

**పేదలకు న్యాయం చేయకపోతే, సిపిఎం ఆందోళనలు ఉధృతం**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు డిమాండ్**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో ప్రభుత్వం కూల్చి వేసిన ఇండ్లు ఉన్న భూధాన భూములు విషయంలో మంత్రి తుమ్మల వ్యాఖ్యలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు తీవ్రంగా ఖండించారు. పేదల ఇళ్ల కూల్చివేత కి జిల్లా కి చెందిన ముగ్గురు మంత్రులే నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఆదివారం సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోతినేని మాట్లాడుతూ మంత్రి తుమ్మల చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదమని విమర్శించారు. భూధాన భూములు విలువైనవని పేర్కొనడం సరైనది కాదని అన్నారు. భూధాన భూములు దానం చేసిన వారు పేదల కోసమే దానం ఇచ్చారని గుర్తు చేశారు. 1965, భూదాన యజ్ఞ బోర్డు చట్టం కూడా ఈ భూములు పేదలకే ఇవ్వాలని చెపుతున్నదని ఆయన అన్నారు. అవి విలువ ఎక్కువున్నా, తక్కువున్నా పేదలకే చెందుతాయని ఆయన తెలిపారు. చట్టాన్ని పక్కన పెట్టి "విలువైన భూములు" అనే పేరుతో పేదలను అక్కడి నుంచి వెళ్లగొట్టడం చట్ట ఉల్లంఘనతో సమానమని స్పష్టం చేశారు. 147, 148, 149 సర్వే నంబర్లలో ఉన్న భూముల్లో పేదలకు అక్కడికక్కడే పట్టాలు ఇచ్చి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూధాన భూముల్లో ఇళ్లు కోల్పోయిన పేదలను చీలదీసి, బెదిరించి నష్టం కలిగించేలా అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వారికి షెల్టర్ గా ప్రస్తుతం కేటాయించిన అంబేద్కర్ భవన్, టిటిడిసి భవనాలకు వాడుకొనే నీళ్ళు కూడా బంద్ చేశారు. అక్కడ వృద్ధులు, చంటి పిల్లల తల్లులు, గర్భిణీ స్త్రీలు నరకం అనుభవిస్తున్నారని అన్నారు. గుట్టలలో ఇళ్లు వేసుకుని నివసిస్తున్న వారు అంతా పేదలేనని, వారికి న్యాయం చేయాలని కోరారు. వారిని స్వంత గ్రామాలకు పంపాలని మండల రెవిన్యూ అధికారులతో వత్తిడి చేసి భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. పునరావాస కేంద్రాల్లో తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు ఈ విషయంపై నైతిక బాధ్యత వహించాలని అన్నారు. భూధాన యజ్ఞం భూములను రెవెన్యూ శాఖ ఎలా స్వాధీనం చేసుకుంటుందని ప్రశ్నించారు. 147, 148, 149 సర్వే నెంబర్ల లోని ఈ భూధాన భూముల్లో ఈ పేదలకు నాటి చైర్మన్ రాజేందర్ రెడ్డి స్వయంగా పట్టాలు ఇచ్చానని చెప్పారని గుర్తుచేశారు. ఇళ్లు నిర్మించి ఇవ్వకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై విక్రమ్, బండి రమేష్, భూక్యా వీరభద్రం, మెరుగు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# అసెంబ్లీ నుంచి మున్సిపల్ దాకా, అంతా 'వన్ సైడ్'

**ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు మా పక్షమే**

**కుతంత్రాలకు దేవుడు శిక్ష వేస్తాడు**

**ప్రతిపక్ష నేతలు ?ఒంటి నిండా విషం నింపుకుని చిమ్ముతున్నారు**

**వర్షాకాలం పంట నాటికి 'పాలెం వాగు' పూర్తి చేస్తాం**

**భద్రాచల నియోజకవర్గ పర్యటనలో మంత్రి పొంగులేటి వ్యాఖ్యలు**

**పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయతో కలిసి నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లకు సన్మానం**



భద్రాచలం, నేటి శుభోదయ ::: "రెండేళ్ల క్రితం రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల నుంచి మొదలై పార్లమెంట్, ఉప ఎన్నికలు, మొన్నటి పంచాయతీ ఎన్నికలు, తాజాగా ముగిసిన మున్సిపల్ ఎన్నికల దాకా ప్రజలు కాంగ్రెస్ పార్టీని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. ఏ ఎన్నిక వచ్చినా తీర్పు 'వన్ సైడ్'గానే ఉంది. ఇది జీర్ణించుకోలేని గత పాలకులు ఒంటి నిండా విషాన్ని నింపుకుని చిమ్ముతున్నారు. ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు, ఆ భగవంతుడు వారికి తగిన బుద్ధి చెప్పడం ఖాయం" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం భద్రాచలం నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల సన్మాన సభలో ఆయన ప్రసంగించారు.



### ప్రజా విజయాన్ని జీర్ణించుకోలేక విష ప్రచారం



పదేళ్ల పాటు రాష్ట్రాన్ని ఏలిన వారు ధనిక తెలంగాణను అప్పుల పాలు చేశారని పొంగులేటి ధ్వజమెత్తారు. "అప్పుల రాష్ట్రంలోనూ మేము పేదవాడి ప్రేమను పొందుతూ, వారు చేయలేని పనులు చేసి చూపిస్తుంటే ప్రతిపక్షాలకు అరగడం లేదు. అందుకే ముఖ్యమంత్రిపై, మంత్రులపై అవాకులు చెవాకులు పేలుతున్నారు. నిజం చెప్పే ధైర్యం, జ్ఞానం వారికి ఆ దేవుడు ఇవ్వలేదు. మళ్ళీ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పాత సీట్ల కంటే మరో 10 స్థానాలు అదనంగా గెలిచి, తెలంగాణ గడ్డపై మరోమారు మూడు రంగుల జెండా రెపరెపలాడటం ఖాయం" అని ధీమా వ్యక్తం చేశారు.

### లక్ష కోట్లు దోచారు, పాలెం వాగును వదిలేశారు

గత ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం పేరుతో లక్ష కోట్లు దోచుకున్నారని మంత్రి ఆరోపించారు. "దివంగత నేత రాజశేఖర్ రెడ్డి పాలెం వాగు ప్రాజెక్టుకు శ్రీకారం చుడితే, పదేళ్ల పాలనలో దానిని పూర్తి చేయాలనే జ్ఞానం వీరికి రాలేదు. 15 వేల ఎకరాలకు నీరు రావాల్సి ఉంటే, కేవలం 3-4 వేల ఎకరాలకే అందుతోంది. రెండు మూడు రోజుల్లోనే సీతక్క, నేను, ఇరిగేషన్ మంత్రి చర్చించి, రాబోయే వర్షాకాలం పంట నాటికి పాలెం వాగు మిగిలిన పనులన్నీ పూర్తి చేసే బాధ్యత తీసుకుంటాం. అలాగే రాళ్లవాగు వంతెనను కూడా ఇదే సీజన్లో పూర్తి చేస్తాం" అని హామీ ఇచ్చారు.



### ఖాతాల్లోకి నేరుగా 'ఇందిరమ్మ' నిధులు

ఒకటో తారీఖున ఉద్యోగుల ఖాతాల్లో జీతాలు పడ్డట్టే, ఒక్క రూపాయి లంచం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే ఇందిరమ్మ ఇళ్ల నిధులు జమ చేస్తున్నాం. ములుగు, భద్రాచలం, పినపాక, అశ్వారావుపేట ప్రాంతాల్లో తార్పాల్ గుడిసెల కింద నివసించే నిరుపేదలను చూసి, ఈ నియోజకవర్గాలకు మొదటి విడతలో అదనపు ఇళ్లను కేటాయించాం. ఏప్రిల్‌లో రెండో విడత ఇస్తాం. ఇలా మొత్తం మూడు విడతల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు కట్టిస్తాం. ఇది కాగితాలకే పరిమితమయ్యే ప్రభుత్వం కాదు.

### అధికార తాళం చెవి మీ దగ్గరే ఉండాలి

కొత్తగా ఎన్నికైన మహిళా సర్పంచులకు మంత్రి పొంగులేటి ఆత్మీయ పిలుపునిచ్చారు. "మీరు ఎన్నికయ్యారు. పరిపాలన కూడా మీరే చేయండి. అధికార తాళం చెవులను మా తమ్ముళ్ల (భర్తల) చేతికి ఇచ్చి మీరు వెనుక ఉండకండి. మంత్రి సీతక్క ఏ విధంగా ధైర్యంగా పాలిస్తున్నారో, మీ గ్రామ పంచాయతీల్లో మీరు కూడా అదే విధంగా పాలించి ఆదర్శంగా నిలవాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), స్థానిక పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఇతర ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వెలుగుమట్ల బాధితుల సేవలో బీఆర్ఎస్

### వరుసగా నాలుగో రోజు భోజనాలు

### ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఔదార్యం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగర శివారు వెలుగుమట్లలోని భూదాన్ భూమిలో ఇల్లు కోల్పోయిన బాధితులకు బీఆర్ఎస్ పార్టీ బాసటగా నిలుస్తోంది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచన మేరకు వరసగా నాలుగోవ రోజు కూడా బీఆర్ఎస్ పార్టీ భోజనాలను సమకూర్చింది. ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో ఆదివారం



వెలుగుమట్ల బాధితులకు అన్నదానం చేశారు. పునరావస కేంద్రాల్లో తలదాచు కుంటున్న తమకు కనీస సదుపాయాలు కూడా కల్పించడం లేదని బాధితులు వాపోతున్నారు. ఈ తరుణంలో బీఆర్ఎస్ పార్టీ ముందుకు వచ్చి సమయానికి భోజనాలు, మంచినీళ్లు అందిస్తూ అండగా ఉంటున్నారని



అభినందిస్తున్నారు. వెలుగుమట్ల బాధితులకు కనీస సదుపాయాలే కాకుండా న్యాయపరమైన సహకారాన్ని కూడా అందజేస్తామని టిఆర్ఎస్ నేతలు హామీ ఇచ్చారు. బాధితులు అధైర్యపడకుండా ఉండాలని భరోసా కల్పించారు. తమకు నాలుగు రోజుల నుంచి దగ్గరుండి భోజనాలు, మంచినీళ్లు అందజేస్తూ అండగా ఉంటున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు బాధితులు జేజేలు పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రవిచంద్ర పిఎ సయ్యద్ ఇస్మాయిల్, బీఆర్ఎస్ నేతలు పగడాల నరేందర్, ఆసిఫ్, బురాన్, రవన్న యూత్ సభ్యులు నానబాల హరీష్, వరాల గణేష్, సాయి, రాజేష్, జగదీష్, తాళ్లూరి సాయి తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశంలో పాల్గొన్న సర్పంచ్ పద్మకృష్ణ



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 01:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని మాణిక్యమ్మ గూడ గ్రామంలో.. గ్రామ వార్డు మెంబర్ నిర్ధం యాదమ్మ గణేష్ గౌడ్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ జెన్నపల్లి పద్మకృష్ణ పాల్గొన్నారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాయకులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది

## టీచర్ల జీతాల గురించి మాట్లాడే


## నైతిక హక్కు గానీ అర్హత కానీ విద్యాకమిషన్ కు లేదు

### పిఆర్టియు టి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుడిపూడి శ్రీనివాసరావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఉపాధ్యాయుల జీతాల గురించి మాట్లాడే హక్కు గానీ అర్హత గానీ విద్యా కమిషన్ కు లేదని పిఆర్ టి యు టి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుడిపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కార్యాలయంలో జరిగిన అత్యవసర కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యా కమిషన్ ఛైర్మెన్ ఆకునూరి మురళి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ఇచ్చిన విద్యాకమిషన్ రిపోర్ట్ లో ఉపాధ్యాయుల జీతాలు ఎక్కువగా ఉన్నాయి, వాటిని తగ్గించి పాఠశాల మౌలిక వసతులకు ఉపయోగించాలి అని అనడం అర్థరహితం, అని, ఉద్యోగులు, ఉపాధ్యాయులకు శాస్త్రీయ పద్ధతిలో వేతన సవరణ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా జీతాలు అమలు చేస్తారని గత ప్రభుత్వం 78 శాతం జీతాలు పెంచింది అని తెలిపారు. ఈ ప్రభుత్వం వచ్చాక పిఆర్ సి అమలులోకి రాలేదు అని అలాంటప్పుడు ఉపాధ్యాయులకు ఎక్కువ జీతాలు ఉన్నాయి అనే నైతిక హక్కు ఈ ప్రభుత్వానికి లేదు అని, నిజంగా మీకు ఉపాధ్యాయుల పై చిత్తశుద్ధి ఉంటే ముందుగా పెండింగ్ లో ఉన్న బిల్లులను, పిఆర్ సి, డిఏ లను వెంటనే మంజూరి చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రిటైర్ మెంట్ బెనిఫిట్స్ రాక రిటైర్డ్ ఉద్యోగుల చని పోతున్నారు అని, ఇప్పటికే 62 మంది ఉద్యోగులు చనిపోయారు అని, కనీసం వారి బిల్లులు ఐనా మంజూరి చేసి వారి చావులు ఆపే సూచన చేయాలని మురళి ని కోరారు. పూర్తిగా ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ ను తన చేతిలో తీసుకొని మార్పులు చేర్పులు చేసే అధికారం కమిషన్ కు లేదు అని, మీరు ప్రభుత్వం కి మంచి సూచనలు ఇవ్వాలని, ప్రభుత్వ విద్యా వ్యవస్థ ను మరింత బలోపేతం చెయ్యాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర, జిల్లా ,మండల నాయకులు పి రాములు , టి వెంకన్న, ఎన్ వెంకన్న, ఎల్ బాలాజీ , కే హరిప్రసాద్ , ఎం మురళీధర్ రెడ్డి, ఎస్ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మడవెల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 01:) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల కేంద్రంలోని గుమ్మడవెల్లి గ్రామంలో.. శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి రథోత్సవము ఊరేగింపు జరిగింది అందులో భాగంగా కందుకూరు ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఏఈ వేణుగోపాల్ రెడ్డి శ్రీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు ప్రత్యేక పూజలు నిర్వహించారు కార్యక్రమంలో లైన్మెన్ రామనాథం గుమ్మడవెల్లి సర్పంచ్ మహేష్ గౌడ్. కొలను గూడ సర్పంచ్ గొరికేల బీరప్ప, ఉప సర్పంచ్ సంతోష్, మాజీ సర్పంచ్ ప్రభాకర్, మాజీ ఉప సర్పంచ్ జీవిత మహేందర్, ఏ కుల మల్లేష్, గోల్డ్ మాన్ శివ కుమార్, టైగర్ కుమార్, గణేష్, వివిధ సంఘ నాయకులు వార్డ్ నెంబర్ గ్రామ ప్రజలుపాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు

## బాలాపూర్ లో మాదిగ అమరవీరులకు ఘన నివాళి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 01:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు బాలాపూర్ ఎక్స్ రోడ్లో బడెంపేట సర్కిల్ బాలాపూర్ మండల్ మహేశ్వరం నియోజకవర్గం రంగారెడ్డి జిల్లాలో మాదిగ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వారికి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ సాధించుకొని వారికి నిజమైన నివ్వాలని ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది ఆశయాలను కొనసాగిస్తామని చెప్పేసి బాలాపూర్ చౌరస్తాలో పూలతో ఘనమైన నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలాపూర్ మండల్ ఇన్చార్జి బోర్ర రవి మాదిగ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి సీనియర్ నాయకులు మస్కూరి సుధాకర్ వంక ఉపేందర్ డీకే నరసింహ అడ్డాకుల సురేష్ ఇర్లపల్లి కిష్టయ్య ముచ్చర్ల ఆనంద్ దాసరి మహేందర్ జనార్ధన్ మహిళా నాయకురాలు జై ఇంద్ర తదితరులు పాల్గొన్నారు

# మల్లూరు గిరిధామం, భక్తి పారవశ్యం

### సతీసమేతంగా స్వామివారిని దర్శించుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

### శ్రీలక్ష్మీనరసింహుడికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు

### పాల్గొన్న మంత్రి సీతక్క, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, పొంగులేటి ప్రసాద్ రెడ్డి దంపతులు

### రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని నారసింహుడికి నీరాజనాలు



ఖమ్మం, ?మంగపేట (ములుగు జిల్లా), నేటి శుభోదయ ::: ప్రకృతి ఒడిలో, పచ్చని అడవుల మధ్య కొలువైన మల్లూరు హేమాచల క్షేత్రం ఆధ్యాత్మిక శోభతో పులకించిపోయింది. ములుగు జిల్లా మంగపేట మండలంలోని హేమాచల లక్ష్మీనరసింహ స్వామి వారిని ఆదివారం ఉదయం తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి దర్శించుకున్నారు. తన సతీమణి మాధురితో కలిసి స్వామివారికి



మొక్కులు చెల్లించుకున్నారు.

### నారసింహుడి సన్నిధిలో



చింతామణి జలపాతాల నడుమ, స్వయంభూవుగా వెలసిన హేమాచల నారసింహుడి సన్నిధిలో మంత్రి దంపతులు భక్తిశ్రద్ధలతో గడిపారు. గర్భాలయంలో స్వామివారికి నిర్వహించిన ప్రత్యేక అభిషేకాలు, అర్చనల్లో వారు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం



సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఈ సందర్భంగా వారు ప్రార్థించారు. ఆలయ అర్చకులు వారికి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసి, వేద ఆశీర్వచనం పలికారు.

### ప్రముఖుల ఆధ్యాత్మిక సంగమం



ఈ పర్యటనలో ఆధ్యాత్మిక కోలాహలం నెలకొంది. రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. వారితో పాటు మంత్రి పొంగులేటి సోదరుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి, ఆయన సతీమణి శ్రీలక్ష్మి రెడ్డి దంపతులు కూడా ఆలయానికి చేరుకుని స్వామివారికి నీరాజనాలు అర్పించారు.

### ఆత్మీయ పలకరింపుల మధ్య

పూజా కార్యక్రమాల అనంతరం మంత్రి పొంగులేటిని చూడటానికి తరలివచ్చిన స్థానిక ప్రజలను, కార్యకర్తలను ఆయన ఎంతో ఆత్మీయంగా పలకరించారు. అడవి బిడ్డల ఆరాధ్య దైవమైన మల్లూరు స్వామి క్షేత్రం మంత్రుల రాకతో మరింత కళకళలాడింది.

## మన్యంలో 'మంచి' వైద్యం, గిరిజనులకు కొండంత అండ

### రూ. 10.70 కోట్లతో చర్ల సి హెచ్ సి అప్‌గ్రేడేషన్, 30 పడకల ఆసుపత్రికి మంత్రి పొంగులేటి భూమిపూజ

### గిరిజన బిడ్డల ఆరోగ్యంపై రాజీ పడం

### సిబ్బంది సమస్యలు తీర్చి, సేవలు మెరుగుపరుస్తాం : మంత్రి భరోసా



ఖమ్మం, చర్ల, నేటి శుభోదయ ::: గిరిజన పల్లెలకు ఊరటనిచ్చేలా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను (సి హెచ్ సి) రూ. 10.70 కోట్ల భారీ వ్యయంతో 30 పడకల అత్యాధునిక ఆసుపత్రిగా తీర్చిదిద్దే పనులకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదివారం భూమిపూజ చేశారు.

### గిరిజన ప్రాంత అభివృద్ధియే లక్ష్యం



ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత గిరిజన బిడ్డలకు మెరుగైన వైద్యం అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. మారుమూల గ్రామాల ప్రజలు వైద్యం కోసం పట్టణాలకు పరుగులు తీయాల్సిన అవసరం లేకుండా చర్ల హెల్త్ సెంటర్‌ను అప్‌గ్రేడ్ చేస్తున్నామని తెలిపారు. "మన రాష్ట్రంలో వైద్య సేవలకు మంచి పేరుంది. వైద్య ఉద్యోగులకు ఏవైనా సమస్యలు ఉంటే కలెక్టర్ ద్వారా నా దృష్టికి తీసుకురండి, వాటిని పరిష్కరించి గిరిజనులకు మరింత మెరుగైన సేవలు అందేలా చూస్తాం" అని ఆయన హామీ ఇచ్చారు.




### రోగుల పరామర్శ, భరోసా

అనంతరం ఆసుపత్రిలోని గిరిజన రోగులను మంత్రి పరామర్శించారు. వారికి అందుతున్న చికిత్స, మందుల సరఫరా గురించి ఆరా తీశారు. "మీకు తోడుగా ప్రభుత్వం ఉంది, ఆందోళన చెందకండి" అంటూ గిరిజన బాధితులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ అంకిత్, ఐటిడిఎ పీఓ బి. రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## అసైన్డ్ భూములు తీసుకుంటే లేఅవుట్లల్లో ప్లాట్లు: కేఎల్ఆర్

### గుర్రంగూడ భూ సాగులో ఉన్న పేదలకు న్యాయం చేస్తాం



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 01:) : బడుగు, బలహీనవర్గాలకు నాడు ఇందిరమ్మ రాజ్యంలో భూములు ఇస్తే... నేడు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని మరోసారి స్పష్టం చేశారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. గుర్రంగూడలో దశాబ్దాల తరబడి సాగు చేసుకుంటున్న ప్రభుత్వ, అసైన్డ్ భూములను లాక్కొబోమని కేఎల్ఆర్ హామీ ఇచ్చారు. సాగులో ఉన్న రైతులను ఒప్పించి... తగిన ప్లాట్లను కేటాయిస్తామని.... లేఅవుట్లు వేసి సకల సదుపాయాలు కల్పిస్తామని కిచ్చెన్న చెప్పారు. ఇప్పటికే ఆర్టీసీ డిపో కోసం తీసుకున్న భూముల సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. ప్లాట్ల అసోసియేషన్ కు, ఎస్సీల మధ్య నెలకొన్న విబేధాలను పరిష్కరించి దాదాపు 160 ఎకరాల భూ సమస్యను తీర్చేందుకు అధికారులు, ప్రభుత్వంతో మాట్లాడుతానని కేఎల్ఆర్ హామీ ఇచ్చారు.రెవెన్యూ అధికారులకు కేఎల్ఆర్ ఫోన్ కాంగ్రెస్ నేతల ఫిర్యాదుతో వెంటనే రెవెన్యూ అధికారులకు ఫోన్ చేసి వివరాలు సేకరించారు. పేదలకు పూర్తి న్యాయం చేస్తామని ఎలాంటి ఆందోళన, భయాలు అక్కర్లలేదని కిచ్చెన్నగారు స్పష్టం చేశారు. ఆర్టీసీ తీసుకున్న భూముల్లో ప్లాట్ల యాజమానులకు, దళితులకు మధ్య ఉన్న విబేధాలను త్వరగా పరిష్కరించాలని అధికారులను లక్ష్మారెడ్డి కోరారు.

## డొంకేశ్వర్ మండల యువజన కాంగ్రెస్ సమీక్ష సమావేశం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 01 నేటి శుభోదయ : యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో డొంకేశ్వర్ మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ సమీక్ష సమావేశం ఘనంగా నిర్వహించారు.ఉమ్మడి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుండు హరీష్,బార్ల వంశీ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ఆర్మూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బైండ్ల ప్రశాంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా బైండ్ల ప్రశాంత్ మాట్లాడుతూ..రానున్న ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాల్లో విజయం సాధించేలా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు పార్టీని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.యువతే పార్టీకి బలమని,యువ నాయకులు ప్రజా సమస్యలను గుర్తించి ప్రజల మధ్య ఉండాలని సూచించారు.అలాగే మండల యువజన కాంగ్రెస్ నూతన కమిటీలు,గ్రామ కమిటీలు త్వరలోనే ఏర్పాటు చేసి,పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు గౌరవప్రదమైన పదవులు కల్పిస్తామని హామీ ఇచ్చారు.పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువజన కాంగ్రెస్ కీలక పాత్ర పోషించాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ బానోత్ సుమన్ నాయక్,యువజన కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్,ముని,నరేష్ యాదవ్,మారుతీ,అశోక్,రాజు,ప్రభాకర్,ముకేశ్ యాదవ్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి, భీంగల్ పట్టణం (నేటిశుభోదయ) మార్చి 01.: భీంగల్ పట్టణంలోని పోచమ్మ ఆలయం వద్ద ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ఉదయం నుంచే ఆలయానికి చేరుకుంటున్నారు. మహిళలు అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి తమ మొక్కులను చెల్లించుకున్నారు. అమ్మవారి ఆశీస్సుల కోసం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణం భక్తి నామస్మరణంలో మార్మోగింది.

## ప్రభుత్వ కార్యాలయాలన్నీ సొంత భవనాల్లోనే

### - ప్రజల ముంగిటకే పారదర్శక సేవలు

### రాజేంద్రనగర్,నార్సింగి-గండిపేట్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలను ప్రారంభించిన:ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.



రాజేంద్రనగర్,మార్చి01(నేటి శుభోదయ):ప్రభుత్వ కార్యాలయాలు ప్రైవేట్ అద్దె భవనాల్లో కాకుండా,ప్రభుత్వానికి చెందిన సొంత భవనాల్లోనే నిర్వహించాలన్న ప్రభుత్వ ఆశయం మేరకు పలు రిజిస్ట్రేషన్




కార్యాలయాలను నూతన ప్రాంగణాల్లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు.రాజేంద్రనగర్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ఇకపై స్థానిక మహిళా సమైక్య భవనం నుండి సేవలందిస్తుంది.నార్సింగి,గండిపేట రిజిస్ట్రేషన్ కార్యాలయం బండ్లగూడ జాగీర్,హిమాయత్ సాగర్ లోని పాత మున్సిపల్ కార్పొరేషన్ భవనంలో ప్రారంభించబడింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రభుత్వ ధనాన్ని ఆదా చేయడంతో పాటు,ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే మా లక్ష్యం.అద్దె భవనాల్లో ఇరుకుగా ఉన్న కార్యాలయాలను విశాలమైన ప్రభుత్వ భవనాల్లోకి మార్చడం ద్వారా ప్రజలకు రిజిస్ట్రేషన్ సేవలు మరింత వేగంగా,పారదర్శకంగా అందుతాయి.అన్ని వసతులతో కూడిన ఈ భవనాలు ప్రజలకు మరింత చేరువగా ఉంటాయి.భారీగా చెల్లిస్తున్న అద్దెల భారాన్ని తగ్గించడం.కార్యాలయానికి వచ్చే ప్రజలకు వెయిటింగ్ హాల్స్, పార్కింగ్ వంటి మెరుగైన సౌకర్యాలు కల్పించడం.ప్రభుత్వ ప్రాంగణాల్లోనే పరిపాలన సాగించడం వల్ల జవాబుదారీతనం పెరుగుతుంది.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారులు,ఇతర నాయకులు పాల్గొన్నారు.

## నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తిక్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పలువు నాయకుల సందడి:ఎడ్ల కాడి సూర్యం



రాజేంద్రనగర్,మార్చి01(నేటి శుభోదయ): రాజేంద్రనగర్ నియోజకవర్గం బి.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తిక్ రెడ్డి జన్మదినం సందర్భంగా రాజేంద్రనగర్ డివిజన్ సీనియర్ నాయకులు ఎడ్లకాడి సూర్యం ఆధ్వర్యంలో వారి గృహములో జన్మదిన వేడుకలు ఘనంగా జరపడం జరిగింది,కార్తీక్ రెడ్డికి జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన వారిలో రాజేంద్రనగర్ సర్కిల్ నాయకులు శ్రీ కోలన్ సుభాష్ రెడ్డి,పోయిల జీవన్ దాస్,చిత్తారీ,గోల్కొండ లేవి రాజ్,ఎడ్లకాడి చంద్ర శేకర్,బిఆర్ సుమన్,గౌతమ్, జనార్దన్, హరీష్,అనిల్ కుమార్,బండారి సుదర్శన్,సాయికృష్ణ,అక్షయ్,ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

## మూసీ నది పరివాహక ప్రాంత బాధితులకు పద్ధతిగా కేటీఆర్ తో పాటు పలువురు నాయకుల సంఘీభావం




రాజేంద్రనగర్,మార్చి 01(నేటి శుభోదయ): మూసీ నది పరివాహక ప్రాంతాల బాధితులకు మద్దతుగా టిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాదయాత్రలో భాగంగా కోర్ట్ కేకే కాలనీలో నాలుగు కిలోమీటర్ల మేర పాదయాత్ర చేసిన టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ స్వామి గౌడ్,రాజేంద్రనగర్ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహ,శంషాబాద్ మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్,శంషాబాద్ మండల్ పార్టీ ప్రెసిడెంట్ మంచర్ల మోహన్ రావు,ప్రధాన కార్యదర్శి గౌస్ పాషా,సర్పంచ్ సుమలత రాజు యాదవ్,ఉపసర్పంచ్ దిద్యాల శేఖర్,వార్డ్ సభ్యులు దిద్యాల నరేష్,దిద్యాల రాజు,బోద్దం శివ యాదవ్,గ్రామ అధ్యక్షుడు దిద్యాల శశికాంత్,ప్యాక్స్ సభ్యుడు దిద్యాల గౌతమ్,సీనియర్ నాయకులు అంకం కుమార్ యాదవ్,దిద్యాల కుమార్,నల్లోల్ల మహేష్,కటుకురి సురేష్ గౌడ్,మోడీ కరుణాకర్,తధితరులు పాల్గొన్నారు.

## న్యూ నాగార్జున స్కూల్ లో స్పోర్ట్స్ డే వేడుకలు




నేటి శుభోదయ వికారాబాద్ - 01మార్చి : వికారాబాద్ పట్టణంలోని న్యూ నాగార్జున స్కూల్‌లో స్పోర్ట్స్ డే వేడుకలు పాఠశాల ఆవరణ విద్యార్థుల కేరింతలతో కళకళలాడింది. విద్యార్థుల క్రీడా ప్రతిభను వెలికితీసి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పరుగు పందేలు, కోకో, కబ్బడి , ఆటలు మరియు నృత్యం మరియు వినోదాత్మక క్రీడల్లో చురుకుగా పాల్గొన్నారు. ప్రతి పోటీలోనూ విజయం సాధించాలనే తపన స్పష్టంగా కనిపించింది. జట్టు భావన, క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తి ఈ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మైదానంలో కనిపించిన ఉత్సాహం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను సైతం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి శివప్రకాష్, శైలశ్రీ, బాబురావు, విజేందర్ రెడ్డి, రవి, లాలూప్రసాద్ తదితరులు హాజరై విద్యార్థులను అభినందించారు. వారు మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలు కూడా సమానంగా ముఖ్యమని, క్రీడలు శారీరక దృఢత్వం మాత్రమే కాకుండా మానసిక ధైర్యాన్ని కూడా పెంపొందిస్తాయని పేర్కొన్నారు. స్పోర్ట్స్ డే సందర్భంగా పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు ప్రత్యేక నగదు బహుమతులు అందజేశారు. విద్యలోనూ, క్రీడల్లోనూ ప్రతిభ కనబరిచేలా ప్రోత్సహించడమే ఈ పురస్కారాల ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. విజేతలకు అతిథులు శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మొత్తంగా, ఈ స్పోర్ట్స్ డే వేడుకలు విద్యార్థుల్లో పోటీ భావనను పెంపొందించడమే కాకుండా, క్రీడాస్ఫూర్తి, ఐక్యత, ఆత్మవిశ్వాసాన్ని బలోపేతం చేసిన స్ఫూర్తిదాయక కార్యక్రమంగా నిలిచాయి. పాఠశాల అభివృద్ధి దిశగా ఇది మరో కీలకమైన అడుగుగా నిలిచిందని హాజరైన వారంతా అభిప్రాయపడ్డారు.

## దివ్యఖురాన్ సర్వమానవాళికి మార్గదర్శకం

### జమాఅతె ఇస్లామి హింద్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాదిక్ అహ్మద్



ఖమ్మం, నేటి శుభోదయ ::: సర్వమానవాళి మార్గదర్శకత్వం కోసం దివ్యగ్రంథమైన దివ్యఖురాన్ రంజాన్‌నెలలో అవతరించిందని జమాఅతె ఇస్లామి హింద్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాదిక్ అహ్మద్ అన్నారు. స్థానిక కార్యలయంలో నగర అధ్యక్షులు జైనుల్ పాషా అధ్యక్షుతన జరిగిన కార్యకర్తల సమావేశంలో సాదిక్ అహ్మద్ మాట్లాడుతు దివ్యఖుర్‌ఆన్ కేవలం ముస్లీం కోసమే అవతరించిన గ్రంథం కాదని సర్వమానవాళికి రూజుమార్గం చూపి సత్య సత్యలను వేరుపరిచి చెప్పటానికి దైవం తన చిట్ట చివరి ప్రవక్త ముహమ్మద్(స) పై అవతరింప చేశాడని తెలియచేసారు. ఈ దివ్యఖురాన్‌ఆవతరణ రమజాన్‌మాసంలోనే జరిగిందనీ ఇందుకోసమే ఈ మాసంలో ముస్లీములు దైవానికి కృతజతలు తెలుపడానికి ఉపవాసాలు పాటిస్తారని తెలిపారు. ఇస్లాం మౌళిక భోధనలైన ఏకేశ్వరోపాసన, దైవదౌత్యం, పరలోకం యొక్క బోధనలలో పాటు సమసమాజ స్థాపన, శాంతి,న్యాయం,పేమ, సౌభ్రాత్వత్వాల ఆధారంలో నిర్మితమయ్యే సమాజానికి పునాదులు వేస్తుందని తెలిపారు. దివ్యఖురాన్ మనిషి పరిపూర్ణ జీవన విధానానికి దిక్సూచి వంటిదని అన్నారు. అనంతరం కోత్తగూడెం జిల్లా అధ్యక్షులు తాజుద్దీన్ ఖాన్ మాట్లాడుతూ ప్రతి సంపన్న ముస్లిం విధిగా తన సంపదలో నుంచి దానం (జకాత్) చేస్తే ఆర్థిక అసమానతులను నిర్మించవచ్చని అన్నారు ఎవరి వద్ద ఏడున్నర తులాల బంగారము 52 తులాల వెండి ఉంటే దానికి సమానమైన సంపద ఉంటే వారు తప్పనిసరిగా రెండున్నర శాతం జకాత్ పేదలకు చెల్లించాలన్నారు జకాత్ వ్యక్తి సంపదను శుద్ధి చేస్తుందని అన్నారు .ఈ కార్యాక్రమములో జమాఅతె ఇస్లామి హింద్ సెంట్రల్ అధ్యక్షులు ఇంతియాజ్,సౌత్ అధ్యక్షులు సయ్యద్ నిజాముద్దీన్, నార్త్ అధ్యక్షులు మొహమ్మద్ యూసుఫ్ షరీఫ్, వెస్ట్ అధ్యక్షులు అబ్దుస్ సుబుర్ స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ పట్టణ అధ్యక్షులు అబ్దుల్ మతిన్ జమాఅతె ఇస్లామి హింద్ సభ్యులు ఖలీల్ అహ్మద్ ఖాన్, అబ్దుల్ ముజీబ్, అబ్దుల్ మలిక్, అబ్దుల్ సమి, ఫయాజ్ ,అబ్దుల్ రజాక్ , లతీఫ్, ఇలియాస్, అబ్దుల్ రహీం, హాది, గౌస్,మొయినుద్దీన్, ఇబ్రహీం షరీఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు



## పల్లె చెరువు బోనాల జాతరలో పాల్గొన్న మెట్టు సాయికుమార్

### రాష్ట్ర మత్స్యకారుల సంఘం అధ్యక్షులు మెట్టు సాయికుమార్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 01:): ఉప్పుగూడా కందికల్లు గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో పల్లె చెరువు బోనాల జాతర ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా.. రాష్ట్ర మత్స్యకారుల సంఘం అధ్యక్షులు మెట్టు సాయికుమార్ కి సంఘం సభ్యులు ఘనం గా స్వాగతం పలకడం జరిగింది అనంతరం శాల్వాతో సన్మానించి ఉప్పుగూడ కందికల గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో పల్లె చెరువు బోనాల జాతర రెండు సంవత్సరాలకు ఒక్కసారి మాత్రమే జరిగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మత్స్యకారుల సంఘం అధ్యక్షులు మెట్టు సాయికుమార్ ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది అదేవిధంగా రాష్ట్ర మత్స్యకారుల సంఘం కార్యదర్శి పాశం నరసింహారావు కి ఘన స్వాగతం పలికారు శాలువాతో సన్మానించి ఆహ్వానించడం జరిగింది పాశం నరసింహారావు మాట్లాడుతూ.. పల్లె చెరువు తల్లి బోనాల జాతరలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని ఆ తల్లి ఆశీర్వదించాలని సుఖ సంతోషాలతో ప్రతి ఒక్కరూ ఉండాలని తెలియజేశారు యొక్క కార్యక్రమంలో నాయకులు అభిమానులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది

## కొకపేట శారదా పీఠం భూములు విషయంలో తప్పుడు సమాచారాన్ని గుర్తించి తిరిగి అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి






రాజేంద్రనగర్,మార్చి01(నేటి శుభోదయ): కోకాపేట్ శారదా పీఠానికి వచ్చిన మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని మతాలని గౌరవిస్తుందని స్వయంగా ప్రత్యేక పూజలతో అమ్మవారి దర్శించుకున్నాను అని తరలిపారు.దేవాలయం వద్ద రాజకీయాలు చేయడం మానుకోవాలి,సమస్య వచ్చినప్పుడు పరిశీలించడం తెలుసుకోవాలి బిజెపి,బిఆర్ఎస్ నాయకులు రాజకీయం చేయడం సబబు కాదంటూ..తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవాలయాలకు సంబంచినటువంటి సమస్య ఉన్నప్పుడు దాని పరిశీలించడంలో ప్రతి విషయాన్ని స్వాగతించి పరిష్కరిస్తాడు.ఏది ఏమైనా కొకపేట శారదా పీఠం భూమలని ఎటువంటి అపోహలకు పోకుండా కచ్చితంగా 100శాతం వారిదే అని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.ఆదే విదంగా హైడ్రాకి సంబంధించిన మూసి పరివారిత ప్రాంతంలో కూడా విష ప్రచారం చేస్తున్నారు.దానిపై కూడా ప్రజలకు అనుకూలంగానే నిర్ణయం తీసుకుంటాము.బుల్డోజర్ ప్రభుత్వమని ప్రతిపక్ష నాయకులు అనడం కాదు,ప్రజల వద్ద నిలబడి సమస్య పరిశీలించే ప్రభుత్వమని తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.



## విద్యా కమీషన్ చైర్మన్ వ్యాఖ్యలు విచారకరం

### ఉపాధ్యాయుల వేతనాలపై అలా మాట్లాడటం సరికాదు సిఫారసులపై తక్షణమే ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాలి : టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి




ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి సమర్పించిన విద్యా విధాన పత్రం-2026ను అమలు చేసే ముందు ఉపాధ్యాయ సంఘాలతో తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం చర్చించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) అధ్యక్షులు చావ.రవి డిమాండ్ చేశారు. ఆదివారం యుటియఫ్ భవన్ ఖమ్మం నందు జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో చావ రవి మాట్లాడుతూ కమిషన్ సిఫారసుల్లో కొన్ని ప్రభుత్వ విద్యారంగానికి మేలు చేసేవిగా ఉన్నప్పటికీ, ఉపాధ్యాయులకు సంబంధించి కమీషన్ చేసిన సిఫారసులు చాలా వరకు అభ్యంతరకరంగా ఉన్నాయని తెలిపారు. ఆ సిఫారసులు ఉపాధ్యాయుల మనోభావాలను దెబ్బతీస్తున్నాయని, ఇలాంటి సిఫారసుల విషయంలో విద్యా కమీషన్ చైర్మన్ పునరాలోచించుకోవాలని వారు కోరారు. కమీషన్ సిఫారసులు ఉపాధ్యాయ వృత్తి గౌరవాన్ని పెంచేవిగా, ఎక్కువ మంది ఈ వృత్తిలోకి వచ్చే విధంగా ఉండాలంటే ఎక్కువ వేతనాలు ఉండాలనే జాతీయ విద్యా కమిషన్ (కొఠారి కమిషన్) సూచనలకు భిన్నంగా సిఫారసు చేశారని విచారం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ సంఘాలు సాధించుకున్న అరకొర సౌకర్యాలను కూడా కమిషన్ చాలా ఎక్కువ అనే దష్టితో వ్యాఖ్యానించడం సరికాదని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల వేతనాలు ప్రత్యేకంగా ప్రభుత్వాలు ఇచ్చేవి కావని, రాష్ట్రంలోని ఉద్యోగులందరికి వర్తించేలా పీఆర్సీ సిఫారసుల మేరకే ఇస్తారని గుర్తుచేశారు. ఆ విషయాన్ని మరిచి వేతనాల తగ్గింపు, అప్రెంటిస్ విధానాన్ని సిఫారసు చేయడం ఏ మాత్రం సమర్థనీయం కాదని అభ్యంతరం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంలో అధికారులుగా ఉన్న వారి వేతనాలతో, సౌకర్యాలతో, పదోన్నతి అవకాశాలతో పోల్చి చూసినప్పుడు ఉపాధ్యాయుల వేతనాన్ని ఆర్థికకోణంలో కాకుండా సామాజిక హోదా కోణంలో పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా అనేక శాఖల్లో కిందిస్థాయి ఉద్యోగిగా నియామకమై పదవీ విరమణ పొందేలోపు ఉన్నతాధికారిగా పదోన్నతులు పొందగలిగే అవకాశముందని, ఉపాధ్యాయులు మాత్రం ఒకే హోదాతో పని చేస్తారని గుర్తుచేశారు. అందువల్ల వారికిచ్చే వేతనాన్ని ఆర్థికకోణంలో కొలవడం సరికాదని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల ఆటోమేటిక్ అడ్వాన్స్మెంట్ స్కేల్స్ రద్దు, వంద శాతం ప్రధానోపాధ్యాయుల పదోన్నతులలో యాభై శాతం రద్దు, ఉపాధ్యాయుల పదోన్నతులకు పనితీరును కొలమానంగా తీసుకోవాలనే సిఫారసుల పట్ల చావ.రవి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇలాంటి సిఫారసులను కార్పొరేట్ సంస్కృతిలో భాగంగా చూడాల్సి వస్తుందని అభిప్రాయపడ్డారు. పాఠశాలల మౌలిక వసతుల విషయంలో, ముఖ్యంగా ఇంటర్ వరకు మధ్యాహ్న భోజనం, విద్యారంగానికి 18 శాతం బడ్జెట్ కేటాయింపు, శిశు కేంద్రీకృత విద్యా విధానం లాంటి సిఫారసులను స్వాగతిస్తున్నట్టు తెలిపారు. అయితే కమిషన్ సిఫారసులతో విద్యారంగానికి ఒరిగేదేమిలేదని, వాటిని అమలు పరచడంలో ప్రభుత్వాల చిత్తశుద్ధిపై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. కమిషన్ సిఫారసులను అమలు చేయాలంటే ప్రస్తుతం ఉన్న 7.5 శాతం బడ్జెట్ ను 15 శాతం తగ్గకుండా పెంచాలని విద్యారంగానికి మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కనీసం 15 శాతానికి తగ్గకుండా బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు షేక్ రంజాన్, పారుపల్లి నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు బుర్రి వెంకన్న, కోశాధికారి వల్లంకొండ రాంబాబు, జిల్లా కార్యదర్శులు షేక్ ఉద్దండ్ షరీఫ్, గుగులోతు రామకృష్ణ, సురేష్, రాందాస్, చిన్న రంగారావు, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి కెమికల్ వాటర్ పోత ... 'విషపు కుండ'గా మారిన పోచమ్మ కుంట

### భూగర్భ జలాలకు కలుషితం - చర్మవ్యాధులతో ప్రజల విలవిల



శామీర్‌పేట్, మార్చి 1:(**నేటి శుభోదయ**): అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మురహరిపల్లి 13వ వార్డులో ఉన్న పోచమ్మ కుంట అర్ధరాత్రి వేళల్లో ఇండస్ట్రియల్ రసాయన వ్యర్థాల పారుదలతో విషపూరిత కుండగా మారిందన్న ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. సమీప పరిశ్రమల నుంచి వెలువడే రసాయన మిశ్రమాలను రాత్రి వేళల్లో రహస్యంగా కుంటలోకి వదులుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఒకప్పుడు మంచినీటి వనరుగా, పక్షులు--జంతువులకు జీవనాధారంగా ఉన్న ఈ కుంట నేడు రంగు మారి దుర్వాసన వెదజల్లుతోంది. మురహరిపల్లి చెరువు నుంచి బందనకుంట, పోచమ్మ కుంటల వరకు జలమార్గాలు అనుసంధానమై ఉండటంతో పరిసర ప్రాంతాల భూగర్భ జలాలు కూడా కలుషితమవుతున్నాయనే భయం వ్యక్తమవుతోంది. కుంట సమీపంలోని అపార్ట్‌మెంట్‌లలో నివసించే ప్రజలు చర్మవ్యాధులు, అలర్జీలు, శ్వాసకోశ సమస్యలు వంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. పశువులు, పక్షులు కలుషిత నీరు తాగి మృతి చెందుతున్న ఘటనలు చోటుచేసుకున్నాయని వాపోయారు. పరిశ్రమలు ఉపాధి కల్పిస్తున్నప్పటికీ పర్యావరణ నిబంధనలు పాటించకపోవడం వల్ల ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడిందని మండిపడుతున్నారు. స్మశానవాటికకు ఆనుకుని ఉండటంతో ఖనన కార్యక్రమాలకు వచ్చే వారికి కూడా దుర్వాసన, కాలుష్యం ఇబ్బందిగా మారింది.



### సీసీ కెమెరాలతో నిఘా: కమిషనర్ చంద్రశేఖర్

అలియాబాద్ మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, పోచమ్మ కుంట పరిసర ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి రాత్రి వేళల్లో వ్యర్థజలాలు విడుదల చేస్తున్న వారిని గుర్తిస్తామని తెలిపారు. ఆధారాలతో పట్టుబడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు మున్సిపాలిటీ కట్టుబడి ఉందన్నారు.

### బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి: కౌన్సిలర్ యూసుఫ్ బాబా

బిఆర్ఎస్ కౌన్సిలర్ యూసుఫ్ బాబా ఆగ్రహం వ్యక్తం చేస్తూ, మంచినీటి కుంటగా పేరొందిన పోచమ్మ కుంట నేడు విషపూరిత వ్యర్థాల నిల్వగా మారడం దురదృష్టకరమన్నారు. కుంటను కలుషితం



చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని పోలీసు, కాలుష్య నియంత్రణ, మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు. పోచమ్మ కుంటను తక్షణం శుద్ధి చేసి, భూగర్భ జలాల రక్షణకు శాశ్వత చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. కాలుష్యంపై కఠిన చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

## దాహార్తికి దాతృత్వం... పొన్నాలలో నాలుగు బోర్లు వేయించిన గడ్డం రమేష్





శామీర్ పేట,మార్చి 1:(**నేటి శుభోదయ**): ఎండాకాలం ముందుగానే గ్రామ దాహార్తిని తీర్చే దిశగా మానవీయ హృదయంతో ముందుకొచ్చిన పొన్నాల గ్రామ మాజీ ఉపసర్పంచ్ గడ్డం రమేష్ స్వంత నిధులతో నాలుగు బోర్లు వేయించి, వాటికి మోటర్లు సమకూర్చడం గ్రామంలో ప్రశంసల వెల్లువకు దారి తీసింది. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకూడదనే ఉద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమం గ్రామస్తుల కృతజ్ఞతాభిమానాలను సంపాదించింది. మూడచింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పొన్నాల గ్రామంలో వేసవికాలంలో తాగునీటి సమస్య తీవ్రంగా మారుతుందనే అంశాన్ని గుర్తించిన రమేష్ స్వయంగా ముందడుగు వేసి నాలుగు బోర్లు తవ్వించారు. వాటికి అవసరమైన మోటర్లను కూడా సమకూర్చి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. దీంతో గ్రామ ప్రజలు ఉపశమనం పొందారు. ఇదే సందర్భంలో మెడబోయిన ఈశ్వరమ్మ--రాములు దంపతుల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమాన్ని ఏఎంసి చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేశం చేతుల మీదుగా ప్రారంభించారు. గ్రామాభివృద్ధికి తోడ్పడుతున్న గడ్డం రమేష్ సేవలను ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. గ్రామంలో నీటి కొరత నివారణకు స్వచ్ఛందంగా చేసిన సేవ సమాజానికి ఆదర్శమని పలువురు అభిప్రాయపడ్డారు. దాతృత్వంతో ముందుకు వచ్చిన రమేష్‌ను గ్రామ పెద్దలు, ప్రజలు అభినందించారు.

**కార్యక్రమంలో పాల్గొన్నవారు:**

మున్సిపల్ కౌన్సిలర్లు పులి ప్రభాకర్, గోవర్ధన్ రెడ్డి, బొమ్మలపల్లి మల్లేష్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ గడ్డం రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బత్తిని నర్సింగ్ రావు, బత్తిని పాండు, మెడబోయిన వెంకటేష్, బింగి ప్రభాకర్, మెడబోయిన రమేష్, కంఠం కృష్ణ, మెడబోయిన సాయి, నరసింహ, గడ్డం శ్రీను, పిట్టల నవీన్, కె గురునందం, సకలికృష్ణ, బిట్టు తదితరులు.

## రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ కార్తీక్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాడ పతి పరమేశ్వరి నరేందర్



రాజేంద్రనగర్,మార్చి01(నేటి శుభోదయ):రాజేంద్రనగర్ నియోజకవర్గ బిఅర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ కార్తీక్ రెడ్డికి జన్మదినని పురస్కరించుకొని హోమ్ నివాసంలో మర్యాదపూర్వక కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగిందని మాడ పతి పరమేశ్వరి నరేందర్ సూచించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ..నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించి రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పదవి బాధ్యతలు చేపట్టాలని ఆమె ఆకాంక్షించారు.కష్టకాలంలో ఉన్న పార్టీని ముందుకు నడిపిస్తూ ప్రతి కార్యకర్తను కలుపుకొని పార్టీ పటిష్ట కోసం కష్టపడుతున్న దానికి మీకు రాబోవు రోజులలో మంచి భవిష్యత్తు ఉంటుందని ఆమె కొనియాడారు.

## సీఎస్ఐ చర్చి సంఘం ఆధ్వర్యంలోవైస్ చైర్మన్ రేణుక చిరు కౌన్సిలర్లు అరుణ్ కుమార్, నర్సింలుకు ఘనంగా సన్మానం



సదాశివపేట మార్చి 1 నేటి శుభోదయ ప్రతినిధి : సదాశివపేటలోని సీఎస్ఐ చర్చి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చిరు మరియు కౌన్సిలర్లు అరుణ్ కుమార్, నర్సింలుకు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ రేణుక చిరు మాట్లాడుతూ ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకువచ్చినట్లయితే సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ గిరి ప్రసాద్, సుధాకర్, ప్రభు, నాగయ్య, శేఖర్, రాజు, సుందర్, ఏసు,రాజు, సామిల్, శంకరయ్య, సత్యం, రాజు, కుమార్, కృష్ణ, శీను, సురేష్, రాజు, స్త్రీల మైత్రి సభ్యులు, సిఎస్ఐ చర్చ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఖేడ్ మున్సిపల్ లో పలు వార్డుల్లో చైర్మన్ పర్యటన

### ఆదర్శ మున్సిపాలిగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

### ప్రతి వార్డు లో తనిఖీ నిర్వహించిన ఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ షెట్కర్



నారాయణఖేడ్ మార్చ్ 1 నేటి శుభోదయ ప్రతినిధి: ఖేడ్ మున్సిపల్ పరిధిలో పలు వార్డుల్లో మున్సిపల్ చైర్మన్ నాగేష్ శెట్కార్ గారు విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో మున్సిపల్ ప్లానింగ్ ఆఫీసర్, మున్సిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, 5.వ వార్డ్ కౌన్సిలర్ కర్ర మహేష్ కుమార్, 6.వ వార్డ్ లక్ష్మన్, 9.వ వార్డ్ కౌన్సిలర్ బాణ పురం రాజు,11.వ వార్డ్ కౌన్సిలర్ శిలపల్లి రుక్మిణి గోపాల్ రెడ్డి, 12.వ వార్డ్ కౌన్సిలర్ షారుఖ్ ఖాన్,13.వ వార్డ్ కౌన్సిలర్ వివేకానంద మహేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చామకురా పాండు, మహమ్మద్ గౌస్ చిస్తీ తదితరులు ఉన్నారు. ప్రతి వార్డ్‌లో రోడ్ల దుస్థితి, మురికి కాలువల సమస్యలు, డ్రైనేజీ వ్యవస్థ లోపాలు వంటి అంశాలను త్వరగా పరిశీలించి ప్రజల నుంచి సమస్యలను స్వయంగా విని, వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. డ్రైనేజీ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి, రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని నారాయణఖేడ్ చైర్మన్ నాగేష్ షేట్కార్ స్పష్టమైన సూచనలు చేశారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు మెరుగుపర్చడం మున్సిపాలిటీ ప్రాధాన్య లక్ష్యమని ఆయన అన్నారు.

# మోర్గి మోడల్ స్కూల్ లో 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తు గడువు పొడిగింపు

### ప్రిన్సిపాల్ టీ. సువర్ణ



నారాయణఖేడ్ మార్చి 10 నేటి శుభోదయ ప్రతినిధి: ఖేడ్ నియోజకవర్గం నాగల్ గిద్ద మండలం, మోర్గి మోడల్ స్కూల్ ఢ జూనియర్ కాలేజీలో విద్యా సంవత్సరం 2026–27కు సంబంధించి 6వ తరగతితో పాటు ఇతర తరగతులలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఆన్లైన్ దరఖాస్తుల గడువు మార్చి 10, 2026 వరకు పొడిగించబడింది. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 19, 2026 ఆదివారం నాడు నిర్వహించబడుతుంది. 6వ తరగతి పరీక్ష ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 వరకు, 7 నుండి 10వ తరగతి పరీక్ష మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 4 వరకు జరుగుతుంది. దరఖాస్తు రుసుము ఓసి విద్యార్థులకు ?200, BC/SC/ST/PHC/EWS 2 ?125. దరఖాస్తులను సిజిజి పోర్టల్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ టీ సువర్ణ తెలిపారు.

# మార్చి 3.న చంద్రగ్రహణం..

### ఈ రాశీల వారు జాగ్రత్తలు వహించండి

### వేద పండితుడు గురు రాజ్



నారాయణఖేడ్ మార్చి 1 నేటి శుభోదయ ప్రతినిధి: మార్చి 3న ఫాల్గుణ పౌర్ణమి రోజు కేతుగ్రస్త సంపూర్ణ చంద్రగ్రహణం ఏర్పడనుందని వేద పండితుడు గురురాజు శర్మ తెలిపారు. నారాయణఖేడ్ పట్టణంలోని లోని శ్రీ మహతి జ్యోతిష్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పౌర్ణమి రోజు మధ్యాహ్నం 3:21 గంటల నుంచి సాయంత్రం 6:47 వరకు గ్రహణం ఉంటుంది. ఆ రోజు ఉ.8 గంటల్లోగా టిఫిన్ చేయాలని, ఆ తర్వాత గ్రహణ వేధ ప్రారంభమవుతుందని, మకర, పుబ్బ నక్షత్రం, కర్కాటక, సింహరాశి వారు ఈ గ్రహణాన్ని చూడకూడదని అన్నారు.

# నిజాయితీకి నిదర్శనం - తులం బంగారం

### కంగ్టి పోలీసులకు అప్పగించిన యువకుడు

### యువకుడిని ఘనంగా సన్మానించిన కంగ్టి పోలీస్ లు




నారాయణఖేడ్ మార్చి 1 నేటి శుభోదయ ప్రతినిధి: ఖేడ్ నియోజకవర్గంలోని కంగ్టి మండల పరిధిలోని తుర్కవర్గాం గ్రామానికి చెందిన సింగే మచ్చేందర్ తండ్రి: మారెప్ప నిజాయితీ అందరికీ ఆదర్శంగా నిలిచే విధంగా నిలిచింది.సింగే మచ్చేందర్ కంగ్టి పట్టణంలోని నిర్మల ఆసుపత్రికి వైద్య చికిత్స కోసం వెళ్లిన సమయంలో అక్కడ ఒక తెలియని కవర్ కనిపించింది. అనుమానం కలిగి ఆ కవర్‌ను తీసి చూడగా అందులో ఒక తులం బంగారం కమ్మలు ఉన్నాయని గమనించాడు. ఆభరణాలు ఎవరో కోల్పోయి ఉంటారని భావించి, స్వార్థపరంగా వ్యవహరించకుండా వెంటనే వాటిని కంగ్టి పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లి అప్పగించాడు. పోలీసులు ఆ విషయాన్ని స్వీకరించి విచారణ చేపట్టగా, ఆ బంగారం కమ్మలు దుర్గారాజు తండ్రి మొగులయ్య వని గుర్తించారు. వారు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆసుపత్రికి వచ్చిన సమయంలో అనుకోకుండా ఆభరణాలు పోగొట్టుకున్నట్లు తెలిసింది.నిజాయితీతో ఆభరణాలు పోలీసులకు అప్పగించిన సింగే మచ్చేందర్‌ను పోలీసు అధికారి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు.

# బీరప్ప కామరాతి కళ్యాణం మహోత్సవం పాల్గొన్న

### చైర్మన్ నాగేష్ షేట్కార్



నారాయణఖేడ్ మార్చి 1 నేటి శుభోదయ ప్రతినిధి: ఖేడ్ నియోజికవర్గం మనూర్ మండల కేంద్రంలో ఐదు రోజులుగా ఘనంగా నిర్వహిస్తున్న శ్రీ బీరప్ప కామరాతి కళ్యాణం మహోత్సవం కార్యక్రమంలో నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నాగేష్ కుమార్ షేట్కార్, పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగాశ్రీ బీరప్ప స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నాగేష్ షట్కార్, కే శ్రీనివాస్, అలాగే గొల్ల కురుమ సంఘం అధ్యక్షులు మాలశెట్టి గారిని శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిద్ధారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రఘూవాచారి, నియోజికవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు: సాయిలు, కంగ్టి మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాలే రాజు గారు, మాణిక్ ప్రభు గారు, మోహన్ రెడ్డి గారు, సతీష్ , భూమగొండ, ప్రసాద్ గారు, కొండల్ రెడ్డి, చామకుల పాండు, సాయి చరణ్, మూఢ శ్రీను గారు తదితరులు పాల్గొన్నారు. ఈ మహోత్సవం ప్రాంతీయ సాంప్రదాయాలు, భక్తి భావం, సామూహిక ఐక్యతకు ప్రతీకగా నిలిచింది.

# వికారా (బాధలు) బాద్

### మూడు రైల్వే గెట్లతో సతమంతం

### ప్రధాన బీజేఆర్ చౌరస్తా వద్ద మురుగు నీరు నిల్వ దుర్వాసన

### అస్సాం బేకరి వద్ద సెక్యూరిటీ వాల్స్ లేకపోవడం

### నీటి సరఫరా చేసినప్పుడు మోరీలు పొంగిపోవడం

### వికారాబాద్ వాసుల ఆకాంక్ష ఒక్కటే తాత్కాలిక ఉపశమనం కాదు శాశ్వత పరిష్కారం

నేటి శుభోదయ వికారాబాద్ 01 మార్చి : వికారాబాద్ పట్టణం ఇప్పటికే అభివృద్ధి దశలో ఉన్న జిల్లా కేంద్రం అయినప్పటికీ, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రాథమిక సమస్యలు మాత్రం ఇప్పటికీ పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నాయనే భావన బలంగా కనిపిస్తోంది. ముఖ్యంగా ప్రధాన రహదారులపై ఉన్న మోరీల పరిస్థితి పట్టణ వాసులను తీవ్ర అసౌకర్యానికి గురిచేస్తోంది. సెక్యూరిటీ వాల్స్ లేకపోవడం వల్ల రాత్రి వేళల్లో వాహనదారులు అనుకోకుండా మోరీల్లో పడిన ఘటనలు అనేకం చోటుచేసుకున్నాయి. ఇది కేవలం అసౌకర్యం మాత్రమే కాదు, ప్రాణాలకు ప్రమాదకర పరిస్థితి కూడా. రోజు విడిచి రోజు నీటి సరఫరా చేస్తున్న తరుణంలో మురుగు కాలువలు సరిగా నిర్వహించకపోవడం వల్ల అవి నిండిపోయి రోడ్డుపైకి పొంగిపోతున్నాయి. ఏ వార్డులో ఎప్పుడు మోరీలు నిండిపోతాయో తెలియని పరిస్థితి నెలకొంది. మురుగు నీరు రహదారులపై ప్రవహించడం వల్ల దుర్వాసన వ్యాపించడమే కాకుండా, వాహనదారులు మరియు పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చెత్తనీరు చిందరవందరగా ఉండటం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం కూడా ఉంది. ఇప్పటికే మూడు వైపులా రైల్వే గేట్ల సమస్యతో ఇబ్బంది పడుతున్న వికారాబాద్ ప్రజలకు ఈ మురుగు సమస్య మరింత భారంగా మారింది. ట్రాఫిక్ ఆగిపోవడం, రహదారులు బురదమయంగా మారడం, పిల్లలు మరియు వృద్ధులు బయటికి రావడానికి సంకోచించడం వంటి పరిస్థితులు సాధారణమయ్యాయి. మోరీలు నిండినప్పుడు పూడిక తీసి తాత్కాలిక ఉపశమనం కల్పించడం తప్ప శాశ్వత పరిష్కారం కనిపించడంలేదు. శాశ్వత పరిష్కారం కోసం మున్సిపల్ అధికారులు సమగ్ర ప్రణాళికతో ముందుకు రావాల్సిన అవసరం ఉంది. ప్రధాన రహదారులపై ఉన్న అన్ని మోరీలకు బలమైన సెక్యూరిటీ వాల్స్ ఏర్పాటు చేయడం, కాలువలను విస్తరించడం, డ్రైనేజ్ వ్యవస్థను ఆధునీకరించడం వంటి చర్యలు తీసుకోవాలి. ప్రతి వార్డులో ముందస్తు తనిఖీలు నిర్వహించి, నీటి సరఫరా సమయంలో మురుగు వ్యవస్థను సరిచేయడం అవసరం. అంతేకాకుండా ప్రజల ఫిర్యాదులను వెంటనే స్వీకరించి పరిష్కరించే ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయడం కూడా సమయోచిత చర్య అవుతుంది. వికారాబాద్ వాసుల ఆశ ఒకటే – తాత్కాలిక ఉపశమనాలు కాదు, శాశ్వత పరిష్కారం. పట్టణం అభివృద్ధి చెందుతున్న ఈ దశలో ప్రాథమిక మౌలిక వసతులపై దృష్టి పెట్టినప్పుడే ప్రజలకు నిజమైన సౌకర్యం కలుగుతుంది. అధికారులు సమస్యను సీరియస్‌గా తీసుకుని దీర్ఘకాలిక చర్యలు చేపడితేనే ప్రజల ఆత్మీయ ఆకాంక్ష నెరవేరుతుంది.

# నివారణాత్మక పోలీసింగ్‌పై దృష్టి

### తెలంగాణ రాష్ట్ర డీజీపి శివధర్ రెడ్డి

### సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, మాదకద్రవ్యాల మూలాలపై దృష్టి, సరిహద్దు రాష్ట్రాల నుంచి ఇసుక అక్రమ రవాణా పూర్తిస్థాయిలో కట్టడి

### పోలీస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, పోలీస్ గృహ భవనాలను ప్రారంభించిన డిజిపి




ఖమ్మం, నేటి శుభోదయ ::: (మాధవరావు యెగినాటి, "నేటి శుభోదయ" తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: నివారణాత్మక పోలీసింగ్‌పై దృష్టి సారించాలని తెలంగాణ రాష్ట్ర డీజీపి బి. శివధర్ రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లాలో పర్యటన సందర్భంగా



ఆదివారం పోలీస్ హెడ్ క్వార్టర్స్ కు చేరుకున్న రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి ముందుగా సాయిధ పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. మల్టీ జోన్ ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతంపలికారు. పోలీస్ హెడ్ క్వాటర్స్ లో నిర్మించిన పోలీస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అదేవిదంగా అత్యాధునిక సదుపాయాలతో నిర్మించిన పోలీస్ గృహ భవనాలను మల్టీ జోన్ ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి తో కలసి డిజిపి ప్రారంభించారు. పోలీస్ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా నిర్మించిన పోలీస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, పోలీస్ ఫ్యామిలీ గృహ భవనాలను పరిశీలించారు. టెన్నిస్, పికిల్ బాల్, షటిల్ కోర్ట్, నిర్మిస్తున్న ఈ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ద్వారా పోలీస్ సిబ్బంది, పోలీస్ పిల్లలను ఉత్తమ క్రీడాకారులను చేయడం లక్ష్యంగా నిర్మితమైతుందని అన్నారు. అదేవిదంగా నిత్యం విధినిర్వహణలో ఉండే తెలంగాణ పోలీస్ సిబ్బంది కుటుంబాలకు మెరుగైన వసతి కల్పించడం ద్వారా పోలీస్ సిబ్బంది పనితీరును మరింత మెరుగుపరచే ఉద్దేశంతో జిల్లా కేంద్రంలో అత్యాధునిక సదుపాయాలతో నిర్మించిన పోలీస్ గృహ భవనాలను నిర్మించామని డిజిపి తెలిపారు. అనంతరం పోలీస్ శిక్షణ కేంద్రంలో పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశంలో పాల్గొని జిల్లా వ్యాప్తంగా నేర గణాంకాలు, ముఖ్య కేసుల దర్యాప్తు పురోగతి, శాంతి భద్రతా చర్యలు, మహిళలు, శిశువుల భద్రత, సైబర్ నేరాల, రోడ్డు ప్రమాదాలు, మాదకద్రవ్యాల నియంత్రణ, ఇసుక అక్రమ రవాణా పై చేపడుతున్న చర్యలు, పలు అంశాలపై విస్తృత సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా డీజిపి మాట్లాడుతూ తెలంగాణ పోలీసుశాఖకు దేశంలోనే మంచి పేరుందని, ఇతర రాష్ట్రాలతో పోల్చితే నేరాల నియంత్రణలోనూ సాంకేతిక పరిజ్ఞానం వినియోగంలోనూ ముందువరుసలో ఉన్నామని తెలిపారు. సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల మరణాలు, మాదకద్రవ్యాలు, ఇప్పుడు తెలంగాణ సమాజం ముందున్న పెనుసవాళ్లని వీటి నియంత్రణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంస్థలు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్బీ), ఈగల్ దేశంలోనే అత్యున్నతంగా పనిచేస్తున్నాయని అన్నారు. డ్రగ్స్ ముఠాలు తెలంగాణ నుండి వెళ్లిపోయేలా చేయడంలో కీలకంగా వ్యవహరించిందన్నారు. "పదేళ్లుగా సైబర్ నేరాలు గణనీయంగా పెరుగుతున్నాయని, ఇది సాధారణ సమస్య కాదని పేర్కొన్నారు. స్వీయ అవగాహనతోనే సైబర్ మోసాలకు కళ్లెం వేసేందుకు ఇంటి గుమ్మం వద్దకు ప్రచారాన్ని తీసుకెళ్లాలనే లక్ష్యంతో హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ రూపొందించిన 'సైబర్ సింబా' కార్యక్రమం జిల్లాలో అమలు చేయడం ద్వారా సైబర్ నేరాల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాలు తీవ్ర సమస్యగా మారుతోందని, రోడ్డు ప్రమాదాల విషయంలో దారుణమైన రికార్డులు నమోదు అవుతున్నాయని, ప్రతి సంవత్సరం వేలాది మంది యువత మరణిస్తున్నారని, ఇది తీవ్ర ఆందోళనకరమైన సమస్య అని అన్నారు. ఇంటి నుండి బయటకు వెళ్లిన వ్యక్తులు సురక్షితంగా ఇంటికి చేరాలని లక్ష్యంతో చేపట్టిన అరైవ్ అలైన్ కార్యక్రమాన్ని ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ఇప్పటికే రోడ్డు ప్రమాదాలపై సీరియస్ దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని కూడ అన్ని శాఖల సమన్వయంతో ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని



సంకల్పంతో మార్చి 25 నుండి 31 వరకు అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహిస్తునట్లు తెలిపారు. మాదకద్రవ్యాల రవాణాను ఏమాత్రం సహించబోమని, గంజాయి వంటి మాదకద్రవ్యాలపై తనిఖీలు, నిఘా పెరగటంతో ముఠాలు ప్రత్యామ్నాయ మార్గాలలో వెళ్లేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, కట్టడి చేసేందుకు ప్రత్యేక బృందాలు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. బేసిక్ పోలీసింగ్, చట్టాలపై లోతైన అవగాహన కోసం దృష్టి పెట్టాలని, పోలీస్ స్టేషన్ రికార్డు నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని, దర్యాప్తు నాణ్యతను మరింత మెరుగుపరచాలని, ప్రజలకు వేగంగా న్యాయం అందించేలా పోలీసు యంత్రాంగం మరింత సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. సమావేశంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్ జిల్లా నేర ధోరణులు, పెం...

# మూసీ దండిమార్చ్‌లో పాల్గొన్న కేటీఆర్..బాధితులకు భరోసా

రాజేంద్ర నగర్,మార్చి01(నేటి శుభోదయ):మూసీ ప్రక్షాళన పేరుతో కాంగ్రెస్ దుశ్చర్యలకు వ్యతిరేకంగా హైదరాబాద్‌లోని హైదర్‌షాకోట్,కేకేనగర్ మూసీ బాధితులు పాదయాత్ర చేపట్టారు నాలుగు కిలోమీటర్ల మేర పాదయాత్ర చేసిన టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి






గౌడ్,రాజేంద్రనగర్ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహ,శంషాబాద్ మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్, బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ లతా ప్రేమ్ గౌడ్, బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావుల కోల నాగరాజు,ప్రధాన కార్యదర్శి వి రాముడు యాదవ్,శంషాబాద్ మండల్ పార్టీ ప్రెసిడెంట్ మంచర్ల మోహన్ రావు,పార్టీ సీనియర్ నాయకులు కోలన్ సుభాష్ రెడ్డి,రాజేంద్రనగర్ సర్కిల్ డివిజన్ల అధ్యక్షులు పోరెడ్డి ధర్మారెడ్డి,వనం శ్రీరామ్ రెడ్డి,వెంకటేష్,చేట్టి గారి నరేంద్రరావు(చిన్న),గుమ్మడి కుమార్,ఎర్వ సరిత మహేష్,రవీంద్ర రెడ్డి,చంద్ర శేఖర్,స్యముల్,శాంతి,నవీన్ ముదిరాజ్,జే సిత్తారి,బండారి రమేష్ లతో పాటు పలువురు నాయకులు కలిసి మూసీ ప్రక్షాళన పేరిట ప్రభుత్వ దమనకాండను నిరసిస్తూ ఆందోళన చేపట్టారు.సేవ్ మూసీ,సేవ్ హోమ్స్ అనే నినాదంతో భారీగా నిరసన ప్రదర్శన చేశారు.అయితే బాధితులు చేపట్టిన ఈ మూసీ దండి మార్చ్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాజీవ్ గృహకల్ప నిర్వాసితులతో కేటీఆర్ మాట్లాడిన భరోసా కల్పించారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ..ఇండ్ల కూల్చివేతలపై రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తామని తెలిపారు.ఒక్క ఇల్లు కూడా కూల్చకుండా అందరం కలిసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉన్నదని పేర్కొన్నారు.మూసీ బాధితుల పక్షాన ఈ నెల 16వ తేదీ నుంచి జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడతానని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ అంశంలో నిలదీస్తామని స్పష్టం చేశారు.కేవలం ఇండ్లు పోతున్న వాళ్లు మాత్రమే కాకుండా..మిగిలిన ప్రతి ఒక్కరూ బాధితులకు అండగా సంఘీభావంగా నిలబడాల్సిన అవసరం ఉందని అన్నారు.లేదంటే ఈ రోజు వాళ్ల ఇల్లు,ఆ తర్వాత మిగిలిన వారి ఇళ్లను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చివేస్తుందని అన్నారు.పేదల ఇండ్లను కూల్చడం తగదని కాంగ్రెస్ సర్కార్‌కు కేటీఆర్ హితవు పలికారు.ప్రభుత్వం మొండి వైఖరిని వీడాలని సూచించారు.మూసీ తీర ప్రాంతాల్లో ఎక్కడ చూసినా ఆందోళనలు,కన్నీటి గాథలే వినిపిస్తున్నాయని అన్నారు.బుల్డోజర్ల భయం నీడలో బతుకుతున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.పేదల పొట్ట కొట్టి మూసీ ప్రక్షాళన చేస్తామనడం అన్యాయమని మండిపడ్డారు.ప్రతి ఇంటికీ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



కొండాపూర్ మార్చ్ 1 నేటి శుభోదయ ప్రతినిధి : కొండాపూర్ మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామంలో మాజీ సర్పంచ్ అంకుశ ఇంద్రారెడ్డి తండ్రి సిరిపురం లక్ష్మారెడ్డి మృతి చెందడం పట్ల సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆదివారం గ్రామానికి వెళ్లిన ఎమ్మెల్యే, ఇంద్రారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లక్ష్మారెడ్డి మరణం తనను తీవ్రంగా కలచివేసిందని తెలిపారు. ఇంద్రారెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని సూచించారు. ఇలాంటి క్లిష్ట సమయంలో పార్టీ ఎల్లప్పుడూ కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు విట్టల్, ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు వహీద్, సర్పంచ్ నర్సింలు, ఉప సర్పంచ్ పాండు రంగారెడ్డి, నాయకులు సంతోష్ రెడ్డి, సుధీర్ రెడ్డి, రాములు, సంగమేశ్వర్ గౌడ్, లక్ష్మీకాంత్, అజీమ్ తదితరులు ఉన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మార్చి 1 నేటి శుభోదయ ప్రతినిధి: ఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలం కృష్ణాపూర్ గ్రామంలో శనివారం రంజాన్ ఉపవాసాల సందర్భంగా నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి హాజరై ముస్లిం సోదరి సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేసి వారి యొక్క ఉపవాసాన్ని ముగింపు చేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు: రామ్ సింగ్ మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు డాక్టర్ అలీ, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ రామ్ రెడ్డి, నాయకులు హనుమాన్లు, పండరి, చంద్రశేఖర్ రెడ్డి ముస్లిం సోదరులు తదితరులు ఉన్నారు.

## శంషాబాద్ లో ఘనంగా పట్లోళ్ల కార్తీక్ రెడ్డి జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల మధ్యలో



రాజేంద్రనగర్,మార్చి 01(నేటి శుభోదయ):ఘనంగా పట్లోళ్ల కార్తీక్ రెడ్డి జన్మదిన వేడుకలు రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి జన్మదినం సందర్భంగా శంషాబాద్ లో ఘనంగా వేడుకలు నిర్వహించారు.పార్టీ కార్యకర్తలు,స్థానిక నాయకుల సమక్షంలో కార్తీక్ రెడ్డి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్,దేవరాంపల్లి బుచ్చిరెడ్డి,కోలన్ ప్రదీప్ రెడ్డి,చిన్నగండు రాజేందర్,మాడపాటి పరమేశ్వరి నరేందర్,సాలివేంద్రి వెంకట్ రెడ్డి,వీరమళ్ళ హన్మంత్ ముదిరాజ్,రాఘవేందర్ రెడ్డి,గుంటి చరణ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కార్తీక్ రెడ్డి రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరంశ్రమిస్తూప్రజలకుఅందుబాటులో ఉంటున్నారని, పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని ప్రశంసించారు.ఆయనకు దీర్ఘాయుష్షు,ఆయురారోగ్యాలు, మరింత ప్రజాసేవ చేసే శక్తి కలగాలని ఆకాంక్షించారు.



## వైభవంగా చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ

### గురుజువాడలో పండుగ వాతావరణం



జహీరాబాద్ మార్చి 1 నేటి శుభోదయ ప్రతినిధి వడ్ల. జ్ఞానేశ్వర్ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండల పరిధిలోని గురుజువాడ గ్రామంలో ఘనంగా నిర్వహించబడింది. గురువారం నిర్వహించిన ఈ మహోత్సవం గ్రామ చరిత్రలో నిలిచిపోయేలా, కనులపండుగలా, కనివిని ఎరగని రీతిలో అత్యంత వైభవంగా జరిగింది. గ్రామం మొత్తం పండుగ వాతావరణంలో మునిగిపోయి, భక్తి, దేశభక్తి, సంస్కృతి సమ్మిళితంగా ఈ కార్యక్రమం అద్భుతంగా సాగింది.కార్యక్రమానికి శ్రీశ్రీశ్రీ 108 వైరాగ్య శిఖామణి అవధూతగిరి మహారాజ్, ఆదిత్యపరాశ్రీ స్వామి జి ముఖ్య అతిథులుగా హాజరై ఆశీర్వచనాలు అందించారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గొల్ల భాస్కర్, కోహిర్ మండల అధ్యక్షుడు వైద్యనాథ్, బూత్ అధ్యక్షులు జి. చంద్రశేఖర్, కె. జి. శివశంకర్, నాయకులు కిష్టన్న, మాజీ సొసైటీ చైర్మన్ శంకర్ రెడ్డి, నర్సింలు, నరేష్, జహీరాబాద్ టౌన్ అధ్యక్షులు పూల సంతోష్, కౌన్సిలర్లు అప్పం శ్రవణ్, బొగ్గుల సంతోష్, ప్రసాది మధుశేఖర్ తదితరులు పాల్గొన్నారు.అలాగే గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, పిల్లలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణతో గ్రామంలో ఉత్సాహభరితమైన వాతావరణం నెలకొంది. ఆయన వీరత్వం, పరాక్రమం, దేశభక్తి స్ఫూర్తిని నేటి తరాలకు అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.గురుజువాడ గ్రామ ప్రజల ఐక్యతకు, సంఘీభావానికి ఈ మహోత్సవం నిదర్శనంగా నిలిచింది. గ్రామ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచే ఈ వేడుక అందరి హృదయాలను హత్తుకుంది.



## మేర (దర్జీ) సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా అజయ్, నాగరాజు




దమ్ము పేట ప్రతినిధి నేటి శుభోదయ– దమ్మపేట మండల మేర (దర్జీ) సంఘ అధ్యక్ష కార్యదర్శులుగా రావెల్లి అజయ్ కుమార్, గట్ల నాగరాజులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ సంఘ సమావేశాన్ని ఆదివారం అంకంపాలెం గండి ముత్యాలమ్మ ఆలయం వద్ద నిర్వహించారు. ఈ సమావేశంలో పాత కమిటీ సమయం ముగియడంతో కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రావిల్లి అజయ్ కుమార్, కార్యదర్శిగా గట్ల నాగరాజు, కోశాధికారిగా మేడిది శ్రీను, ఉపాధ్యక్షులుగా గట్ల వెంకన్న, గౌరవ అధ్యక్షులుగా నిమ్మల వెంకటేశ్వరరావు, గట్ల సర్వేశ్వరరావు ఎన్నికయ్యారు, ప్రచార కార్యదర్శిగా వాన రాసి తాతారావు, కార్యవర్గ సభ్యులుగా రాఘవులు, తాతారావు, వెంకన్న, గట్ల రాంబాబు నూతన కమిటీలోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ అధ్యక్షుడిగా అవకాశం కల్పించినందుకు సభ్యులకు అభినందనలు తెలిపారు. తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో గట్ల వెంకటేశ్వరరావు, గౌరయ్య, కోటేశ్వరరావు, గట్ల సతీష్, సురేష్, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## చందాపూర్ గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన టీజీ ఐఐసీ చైర్మన్ శ్రీమతి శ్రీ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి



సదాశివపేట మార్చి 1 నేటి శుభోదయ ప్రతినిధి : సదాశివపేట మండలంలోని చందాపూర్ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న నిర్మల జగ్గారెడ్డి ఇందిరా మహిళా శక్తి భవనం, సిసి రోడ్లు, స్కూలుకు ప్రహరీ , కల్వేట్, ఉచిత మినరల్ వాటర్ .ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చాట సిద్దన్న, గ్రామ సర్పంచ్ పట్లోళ్ల మల్లేశం, ఉప సర్పంచ్ ,వార్డ్ మెంబర్లు, మాజీ సర్పంచ్ రాములు, జయం గారు, యాదయ్య, నాగరాజు, పెద్ద మల్లేశం, మరియు మిగతా గ్రామస్తులు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్ గారు, సర్పంచులు శివానంద్ గౌడ్, బలరాం శ్రీనివాస్, దుర్గాప్రసాద్, బింబాదర్ చారి, గంగన్న, బసవరాజ్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, మిగతా మండల నాయకులు పాల్గొన్నారు.



# నేత్ర పర్వంగా కరుణామయుని తిరు స్వరూప మహా ప్రదర్శన

### శిలువ మోస్తూ ప్రదర్శనలో పాల్గొన్న బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్

### ఖమ్మం ఆర్ సి ఎం చర్చి నుంచి కరుణగిరి చర్చి వరకు సాగిన తిరు స్వరూప వాహన యాత్ర


### నేడు కరుణగిరి వేడుకలకు హాజరుకానున్న బిషప్ ల సంఘం జాతీయ అధ్యక్షులు కార్డినల్ బిషప్ డాక్టర్ పూల ఆంతోని



ఖమ్మం, నేటి శుభోదయ ::: కరుణగిరి పుణ్యక్షేత్ర మహోత్సవాలు పురస్కరించుకొని ఆదివారం కరుణామయుని తిరు స్వరూపం మహా ప్రదర్శన నేత్రపర్వంగా జరిగింది. ఖమ్మం వైరా రోడ్డులోని ఆర్ సీఎం జాన్ మజ్జుకోని చర్చి నుంచి కరుణగిరి చర్చి వరకు ఈ మహా ప్రదర్శన కొనసాగింది. ఈ మహా ప్రదర్శనను ఉమ్మడి జిల్లా ఆర్.సి.యం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ మాట్లాడుతూ కరుణగిరి పుణ్యక్షేత్ర మహోత్సవాలలో భాగంగా ఈ మహా ప్రదర్శనను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. కరుణామయుడైన ఏసుప్రభు దివ్య బోధనలు సర్వ మానవాళికి గొప్ప రక్షణను అందిస్తున్నాయని పేర్కొన్నారు. క్రీస్తు నిర్వహించిన అద్భుత కార్యాలు విశ్వాసుల్లో ప్రేరణను నింపుతున్నాయని తెలియజేశారు. క్రీస్తు ప్రభువు సిలువ శ్రమలను శ్రమలను ప్రతి ఒక్కరూ హృదయంలో ఉంచుకొని ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాలని కోరారు. ఈ మహా ప్రదర్శన ప్రారంభ కార్యక్రమంలో మత గురువులు ఫాదర్ గొర్రెముచ్చు సురేష్, ఫాదర్ తలపునేని అంతోని , కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ జ్వానేష్, కొమ్ము ప్రసాద్, ఎం ప్రసాద్, ఫాదర్స్ , సిస్టర్స్, విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఖమ్మం ఆర్ సి ఎం చర్చ్ నుండి ప్రారంభమైన మహా ప్రదర్శన పాత బస్టాండ్, మయూరి సెంటర్, ఓవర్ బ్రిడ్జ్,కాలవోడ్డు, ఎఫ్సీఐ గోడం, బైపాస్ రోడ్డు మీదుగా కరుణగిరి చర్చి వరకు సాగింది.ఈ ప్రదర్శనలో విశ్వాసులు ఆధ్యాత్మిక గేయాలు ఆలపిస్తూ ఏసుప్రభు నామాన్ని, మరియమాత నామాన్ని స్మరిస్తూ యాత్రలో పాల్గొన్నారు. కరుణగిరి పుణ్యక్షేత్ర వేదికపై విశ్రాంత బిషప్ మైపన్పాల్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ విశ్రాంత బిషప్ మైపన్ పాల్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేత్రాసనం ఫైనాన్స్ అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ సురేపల్లి ఐజక్ , ఫాదర్ వి జి శౌరి, కరుణగిరి డైరెక్టర్ జ్వానేష్, ఫాదర్ కొమ్ము ఆంతోనీ, ఫాదర్ జయరాజు, పలు నిర్వహణ సంఘాల బాధ్యులు , బ్రదర్స్, సిస్టర్స్ పాల్గొన్నారు.







### నేడు హాజరుకానున్న బిషప్ ల సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ పూల అంతోని

జగద్గురువు పోప్ ఎన్నికలలో ఓటు హక్కు కలిగియున్న ఆలిండియా బిషప్ ల సంఘం జాతీయ అధ్యక్షులు , కార్డినల్ బిషప్ డాక్టర్ పూల అంతోని సోమవారం జరిగే కరుణగిరి పుణ్యక్షేత్ర మహోత్సవాల ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని ఉమ్మడి జిల్లా బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ తెలియజేశారు. కార్డినల్ బిషప్ డాక్టర్ పూల ఆంతోని తొలిసారిగా కరుణగిరి పుణ్యక్షేత్ర వేడుకలలో పాల్గొంటున్నారని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన విశ్వాసులు పెద్ద సంఖ్యలో ఈ ముగింపు వేడుకలలో పాల్గొంటున్నారని బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ తెలియజేశారు.

# కార్మికులను కష్టాల్లోకి నెడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

### ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి సింగు నరసింహారావు




ఖమ్మం, నేటి శుభోదయ ::: కార్మిక హక్కు చట్టాలను తొలగించి, పని గంటల్లో పెంచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను కష్టాల కొలిమిలోకి నెడుతున్నాయని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సింగు నరసింహారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.జి. క్లెమెంట్ లు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక గిరి ప్రసాద్ భవన్ లో ఏఐటీయూసీ జిల్లా ఆఫీస్ బేరర్ సమావేశం జిల్లా అధ్యక్షుడు గాదె లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కు చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో యాజ మాన్యానికి అనుకూలమైన లేబర్ కోడులను తీసుకురావడం అత్యంత దారుణమైన విషయం అన్నారు. లేబర్ కోడుల కారణంగా కార్మికులు సమ్మె చేసుకునే హక్కు, సంగం పెట్టుకునే హక్కు ఉండబోతున్నారు. ఒకవేళ కార్మికులకు అన్యాయం జరిగితే అడగటానికి కోర్టులకు కూడా వెళ్లే అవకాశం లేకుండా పోయిందన్నారు. కార్మిక వర్గం ప్రపంచం వ్యాప్తంగా పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని తొలగించడం హేయమైన చర్య అన్నారు. అనునిత్యం కార్మికుల గురించి ప్రజా ప్రభుత్వమని వల్లవేసే రేవంత్ రెడ్డి కూడా 8 గంటలనుండి 10 గంటలకు పని గంటలను పెంచడం శోచనీయమన్నారు.. సంఘటిత అసంఘటిత రంగ కార్మికులను ఏకం చేసి పోరాడు తామన్నారు . ఏఐటియుసి అనుబంధ సంఘాల జిల్లా మహాసభలతో పాటు, మండల మహాసభలను కూడా వీలైనంత త్వరలో నిర్వహిస్తామన్నారు. సంస్థానగతంగా ఏఐటియుసిని బలోపితం చేయనున్నట్లు వారి సందర్భంగా తెలియజేశారు. ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ ను ప్రభుత్వమే నేరుగా కాంట్రాక్ట్ ఉద్యోగులుగా గుర్తించాలని తోట రామాంజనేయులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. నేషనల్ హెల్త్ మిషన్ లో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయటానికి ఏఎన్ఎం ల నియమంకాలు చేపట్టడానికి గత రెండు సంవత్సరాల క్రితం పరీక్షలు నిర్వహించి ఇంతవరకు రిజల్ట్ ఇవ్వకపోవడం దారుణమైన విషయమన్నారు. ఏఐటియుసి ఆధ్వర్యంలో సాగించిన పోరాట ఫలితంగా వయసు పరిమితి పెంచడం జరిగిందని తద్వారా 53 సంవత్సరాల వయసు ఉన్న రెండో పఏఎన్ఎంలు పరీక్షలు రాశారని పరీక్షా ఫలితాలు వస్తే వారు వెంటనే ఉద్యోగాల్లో చేరిపోతారని లేనిపక్షంలో వారు కనీసం రెండు సంవత్సరాల కూడా రెగ్యులర్ ఉద్యోగం చేసే పరిస్థితి ఉండబోదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మార్చి ఐదున కమీషనర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాకు రెండో ఏఎన్ఎం లందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల మల్లయ్య, ఎండి జాకిరుద్దీన్, జిల్లా కార్యదర్శిలు సిహెచ్ సీతామహాలక్ష్మి, పేరబోయిన మల్లయ్య , వీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసమే పేదల ఇళ్ల కూల్చివేత

### రేవంత్ సర్కార్‌ది ప్రజా ప్రభుత్వం కాదు, ప్రజా వ్యతిరేక ప్రభుత్వం

### ఖమ్మంలో గడ్డపార రాజ్యం, అర్ధరాత్రి పూట అమానుషంగా పేదల గెంటివేత

### కోర్టు ఆదేశాలు బేఖాతరు, 4000 మంది పోలీసులతో పేదల గుడిసెలపై దౌర్జన్యం

### మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ధ్వజం



ఖమ్మం, నేటి శుభోదయ ::: రియల్ ఎస్టేట్ వ్యాపారుల ప్రయోజనాల కోసమే రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల ఇళ్లను దౌర్జన్యంగా కూల్చివేసిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నారపురాజు రామచంద్రరావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా వెలుగుమట్ల ప్రాంతంలో ఆశ్రయం కోల్పోయిన భూదాన బాధితులను ఆయన పరామర్శించారు. న్యాయస్థానం ఆదేశాలను ఖాతరు చేయకుండా తెల్లవారుజామున భారీ బలగాలతో చిన్నారులు, వృద్ధులు అని చూడకుండా పేదలను




వీధిన పడేయడం దారుణమని మండిపడ్డారు. బాధితులందరికీ అక్కడే నివాస స్థలాలు కేటాయించి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధితులు తమ గోడును రామచంద్రరావు ముందు వెళ్లబోసుకున్నారు. గత వారం రోజుల నుంచి ఖమ్మంలో భూదాన యజ్ఞ సంస్థ నిర్వాసితుల ఆక్రందన యావత్తు తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా ప్రతిధ్వనిస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం వెలుగుమట్ల ప్రాంతంలోని భూ కొలత సంఖ్య నూట నలభై ఏడు, నూట నలభై ఎనిమిది, నూట నలభై తొమ్మిది భూముల్లో గత పదిహేను సంవత్సరాలుగా దాదాపు ఆరు వందల పేద కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. పద్దెనిమిది వందల మందికి పైగా నిరుపేదలు కూలి పనులు చేసుకుంటూ పైసా పైసా కూడబెట్టుకుని వంద గజాల చొప్పున స్థలాన్ని ఏర్పాటు చేసుకుని చిన్నపాటి గుడిసెలు నిర్మించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కనీస కనికరం లేకుండా ఆ ఇళ్లను నేలమట్టం చేసిందని రామచంద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నత న్యాయస్థానం యథాతథ స్థితి కొనసాగించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆ ఆదేశాలను ఏమాత్రం ఖాతరు చేయలేదని ఆరోపించారు. ఆ పత్రాలు అసలైనవి కావని కుంటి సాకులు చెబుతూ పేదల ఇళ్లపై భారీ యంత్రాలను ప్రయోగించారని మండిపడ్డారు. అనంతరం ఖమ్మం నగరంలోని అంబేడ్కర్ భవనంలో తలదాచుకున్న బాధిత కుటుంబాలను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పరామర్శించారు. ఈ కష్టకాలంలో వారికి భారతీయ జనతా పార్టీ పూర్తి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పక్కనే జాతీయ రహదారి రావడం వల్ల భూమి విలువ పెరిగిందని, అధికార వర్గాలకు అత్యంత సన్నిహితులైన స్థిరాస్తి వ్యాపారులకు ఆ భూములను కట్టబెట్టేందుకే దాడులు చేశారని విమర్శించారు. తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో నాలుగు వేల మంది భద్రతా బలగాలతో దౌర్జన్యంగా నిరుపేదల గూడు చెదరగొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. గర్భిణీలు, వృద్ధులు, పసిపిల్లలు, రోగులు అని కూడా చూడకుండా, ఉజ్వల భవిష్యత్తు కోసం పుస్తకాలు చదువుకుంటున్న విద్యార్థులను సైతం అమానుషంగా లాగి బయటపడేశారని ధ్వజమెత్తారు. పేదలు తమ రెక్కల కష్టంతో కొనుగోలు చేసుకున్న నిత్యావసర వస్తువులు, బియ్యం బస్తాలు, కాయగూరలు, పప్పు దినుసులు, పిల్లల చదువుల పుస్తకాలు అన్నీ శిథిలాల కింద కలిసిపోయాయని విచారం వ్యక్తం చేశారు. కనీసం ఆ వస్తువులను బయటకు తీసుకునే అవకాశం కూడా ఇవ్వకుండా వ్యవహరించడం శోచనీయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతిలో గునపం పట్టుకుని ఏ ఇల్లు కనిపిస్తే ఆ ఇల్లు కూలగొడుతున్నారని రామచంద్రరావు దుయ్యబట్టారు. ఇది ప్రజల సంక్షేమం కోసం పనిచేసే ప్రభుత్వం ఏమాత్రం కాదని, పూర్తిగా ప్రజా వ్యతిరేక ప్రభుత్వమని ధ్వజమెత్తారు. భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ అణగారిన వర్గాల పక్షాన నిలబడుతుందని ఉద్ఘాటించారు. బాధితులకు అదే స్థలంలో వంద గజాల చొప్పున స్థలాలు ఇచ్చి, ప్రభుత్వమే తన సొంత ఖర్చులతో వారికి పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధితులకు సంపూర్ణ న్యాయం జరిగే వరకు పోరాటం నిరంతరం కొనసాగుతుందని, ఈ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. భవిష్యత్తులో స్థానిక ప్రజలతో కలిసి భారీ ఎత్తున ఉద్యమిస్తామని పాలకులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు , భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు, జిల్లా ఇంచార్జ్ బద్ద మహిపాల్ రెడ్డి, నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, ఉప్పర్ల శారద, గల్లా సత్యనారాయణ , శీలం పాపారావు, దొంగల సత్యనారాయణ, మందడపు సుబ్బారావు, గుత్తా వెంకటేశ్వర్లు, వీరవల్లి రాజేష్, బండారు నరేష్, నున్న రవికుమార్, విజయరాజు, దొడ్డ అరుణ, రజినీ రెడ్డి, కుమిలి శ్రీనివాస్, రవి రాథోడ్, శ్యామ్ రాథోడ్, ఏలూరి నాగేశ్వరరావు, నీరుకొండ ఉషారాణి, పమ్మి అనిత కందుల శ్రీకృష్ణ, మందా సరస్వతి, శ్రీ రామనేని మనీ , నకిరేకంటి వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.



# కొమురవెల్లిలో క్యాన్సర్ బాధితురాలికి 'ఆర్థిక చేయూత ఫౌండేషన్' అండ



గజ్వేల్ నియోజకవర్గం 01 మార్చ్ 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : కొమురవెల్లి గ్రామానికి చెందిన ముడోజు స్వాతి అనే నిరుపేద మహిళ గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. ఆమె కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న "ఆర్థిక చేయూత ఫౌండేషన్" మానవతా దృక్పథంతో స్పందించి, శనివారం రూ. 15,000/- నగదును ఆర్థిక సహాయంగా అందజేసింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గొల్లపల్లి పద్మ-ఆంజనేయులు, ఫౌండేషన్ నిర్వాహకులు దుబ్బాసి రమేశ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవడానికి ఆర్థిక చేయూత ఫౌండేషన్ ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు. వ్యాధితో పోరాడుతున్న స్వాతికి ఈ ఆర్థిక సాయం కొంత మేర ఊరటనిస్తుందని వారు ఆకాంక్షించారు. ఆర్థిక సాయం చేసిన ఆర్థిక చేయుత ఫౌండేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నెబోయిన రవీందర్, పోయిల రమేశ్, బచ్చలి బాబు, తుడుం సుదర్శన్, పబ్బోజు శ్రీకాంత్, మరియు ఫౌండేషన్ ప్రతినిధులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా ఆర్ అండ్ ఆర్ కాలనీ ప్రజలకు అండగా ఉండాలి - ఎన్ సీ సంతోష్



గజ్వేల్, 01 మార్చ్ 2026 : నేటి శుభోదయం: గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ వాసులకు పార్టీలకు అతీతంగా అండగా ఉండాలని బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకుడు ఎన్ సీ సంతోష్ అన్నారు శుక్రవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకుడు ఎన్ సీ సంతోష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ వాసుల సమస్యల పరిష్కారం కోసం పార్టీలకు అతీతంగా పనిచేయాలని కోరుతూ, ఆర్ అండ్ ఆర్ కాలనీవాసులకు ఇంటి పన్ను కట్టవలసిందిగా మున్సిపల్ అధికారులు వత్తిడి తెస్తున్నారు అని గత ఆరు సంవత్సరాల క్రితం గజ్వేల్ వచ్చిన ఆర్ అండ్ ఆర్ కాలనీవాసులకు మున్సిపల్ ద్వారా ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు వారికి అందలేదని, అలాంటిది వారికి ఇంటి పన్ను కట్టాలని అడగడం భావ్యం కాదని, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ లో ఆర్ అండ్ ఆర్ కాలనీ వీలీనం జీవో రాకమందు నుండి ఇంటి పన్ను కావాలనడం బాధాకరమని, 2026 జనవరి నుండి మున్సిపల్ లో విలీనమైనట్టు వచ్చిన జీవో ప్రకారం కనీసం అక్కడి నుండి అయినా ఇంటి పన్ను తీసుకోవాలని లేదా మానవతా దృక్పథంతో, వచ్చే పది సంవత్సరాల వరకు ఆర్ అండ్ ఆర్ కాలనీ వాసులకు ఇంటి పన్ను తీసుకోకుండా సహకరించాలని, ఇంటిని ఊరును వ్యవసాయ భూమిని వదులుకొని ఇక్కడికి వచ్చారని, వారి త్యాగం ద్వారానే బృహత్తర కాలేశ్వరం మల్లన్న సాగర్ కొండపోచమ్మ నిర్మాణం జరిగి ఇక్కడ రైతులు సుభిక్షంగా ఉన్నారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో 7 వ వార్డ్ ప్రజలు, ఆర్ అండ్ ఆర్ కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# సమత నగర్ సాయిబాబా ఆలయంలో గ్రౌండ్ ఫ్లోర్ ప్రారంభం....


## గౌరవ అతిథిగా మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి.....




నేరేడ్ మెట్ , మార్చి 1:(**నేటి శుభోదయ**): సమత నగర్‌లోని సాయిబాబా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గ్రౌండ్ ఫ్లోర్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి గౌరవ అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ విస్తరణకు సహకరించిన దాతలను అభినందించారు. భక్తులకు మరింత సౌకర్యవంతంగా పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఈ నిర్మాణం దోహదపడుతుందని పేర్కొన్నారు. ఆలయం ఆధ్యాత్మిక కేంద్రంగా మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొని బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, దాతలు, బీజేపీ నాయకులు ఓం ప్రకాష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# శామీర్‌పేట్ పెద్దమ్మ జాతరలో ఎమ్మెల్యే మల్లారెడ్డి ప్రత్యేక పూజలు



శామీర్‌పేట్, మార్చి 1:(**నేటి శుభోదయ**): శామీర్‌పేట్ పెద్దమ్మ కాలనీలో శ్రీ శ్రీశ్రీ పెద్దమ్మ తల్లి జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవానికి మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జాతర సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి నైవేద్యాలు, బోనాలు సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. గ్రామం అంతా పండుగ వాతావరణంలో మునిగిపోయింది. సంప్రదాయ బాణసంచా, వేదమంత్రాల మధ్య అమ్మవారి ఆలయం కళకళలాడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు అందుకున్నారు. ప్రజలు సుఖశాంతులతో, ఐశ్వర్యసంపన్నంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. శామీర్‌పేట్ ప్రాంత అభివృద్ధి మరింత వేగవంతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 1ఎస్ ఎమ్ పి టి 5 అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మాజీమంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తో బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు



# వీరవెల్లిలో కంఠమహేశ్వర స్వామి అంగరంగ వైభవంగా కళ్యాణ వైభవం.....

## ఘనంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో పదహారుల పండుగ.....



నేరేడ్ మెట్,మార్చి 1:(**నేటి శుభోదయ**): యాదాద్రి భువనగిరి జిల్లా వీరవెల్లి గ్రామంలో కంఠమహేశ్వర స్వామి పదహారుల పండుగ ఆధ్యాత్మికోత్సాహంతో ఘనంగా నిర్వహించారు. గౌడ సంఘం సొసైటీ ఆధ్వర్యంలో మూడు సంవత్సరాలుగా కొనసాగుతున్న కళ్యాణ మహోత్సవం ఈ ఏడాది మరింత వైభవంగా సాగింది. ఊరంతా పండుగ వాతావరణంలో మునిగిపోయింది.ఆదివారం జెట్టిలు రాజు గౌడ్ సమక్షములో ఉదయం గౌడ సంఘం కార్యాలయం వద్ద సభ్యులు సమకూరి డప్పు చప్పుళ్ల మధ్య మంగళహారతులు తీసుకుని ఊరేగింపుగా స్వామివారి ఆలయానికి చేరుకున్నారు. భక్తులు ప్రత్యేక పూజలు, దీపారాధనలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నప్రసాద వితరణ చేపట్టారు. పెద్ద గౌడ్ దంతూరి జగదీశ్వర్, చిన్న గౌడ్ తీగల స్వామి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించగా, గ్రామ ప్రజలు, సంఘ సభ్యులు, కుటుంబాలతో కలిసి పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గత మూడు సంవత్సరాలుగా గౌడ సంఘం సొసైటీ ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.

### ఘనంగా ఆలయ నిర్మాణం....

2024లో నాటి సంఘం సొసైటీ అధ్యక్షుడు గడ్డమీది యాదగిరి,




ప్రధాన కార్యదర్శి నల్ల మాసు నరసింహ గౌడ్, పెద్ద గౌడ్ దంతూరి జగదీశ్వర్ గౌడ్, చిన్న గౌడ్ తీగల స్వామి గౌడ్, దాతల సహకారంతో వీరవెల్లి చెరువు కట్టపై కంఠమహేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్నప్పటికీ ఇతర ఊర్లకు దీటుగా ఆలయం అభివృద్ధి చెందినట్లు భక్తులు అభిప్రాయపడ్డారు. ఈ సంవత్సరం ఫిబ్రవరిలో ప్రస్తుత సంఘం అధ్యక్షుడు పల్లె శంకర్ గౌడ్, పెద్ద గౌడ్ డి. జగదీశ్వర్ గౌడ్, చిన్న గౌడ్ తీగల స్వామి గౌడ్ నేతృత్వంలో మూడోసారి కళ్యాణోత్సవం నిర్వహించారు. ఇటీవల జరిగిన కళ్యాణానంతరం పదహారుల పండుగను పురస్కరించుకుని



గ్రామ ప్రజాప్రతినిధులు, గౌడ సంఘం సభ్యులు, కుటుంబాలతో కలిసి ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. భక్తుల సమూహం దీపారాధనలు, పూజలు ఘనంగా నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. గ్రామ ఐక్యత, సంఘబలం, భక్తి వైభవం కలగలిపిన ఈ వేడుక వీరవెల్లిలో ప్రత్యేక ఆధ్యాత్మిక సంబరంగా నిలిచింది.ఈ కార్యక్రమం లో కుల పెద్దలు, సర్పంచ్ తోటకూరి శంకర్, ఉపసర్పంచ్, మాజీ సర్పంచ్, వార్డు మెంబర్లు, పలువురు ఉరి పెద్దలు పాల్గొన్నారు.

# కొద్ది నెలల్లోనే కొల్లేరు భూములకు శాశ్వత పరిష్కారం

## ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కొల్లేరు రైతుల సమస్యపై చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం సుప్రీంకోర్టులో త్వరలోనే సానుకూల తీర్పు వస్తుంది



కొల్లేటికోట పెద్దింటమ్మ జాతరలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్

ఏలూరు, నేటి శుభోదయ ::: కొల్లేరు భూముల సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం వస్తుందన్నారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. శనివారం సాయంత్రం కైకలూరు నియోజక వర్గంలోని కొల్లేటికోటలో వెలసిఉన్న పెద్దింటమ్మవారి (జలదుర్గ అమ్మవారు) జాతర మహోత్సవాల్లో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు. పెద్దింటమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆ అనంతరం అక్కడి ప్రజలనుద్దేశించి మాట్లాడారు. కొల్లేరు రైతుల, ప్రజల సమస్యలు తొందర్లోనే తొలగిపోవాలని అమ్మవారిని కోరుకున్నానన్నారు. పక్షులు, పర్యావరణంతో పాటు, లక్షలాదిమంది ప్రజల జీవితాలకు సంబంధించిన భూముల అంశం ముడిపడి ఉన్న ఈ సమస్యపై తాను చిత్తశుద్ధితో పోరాడుతున్నానని తెలిపారు. ముఖ్యమంత్రి సూచనల ప్రకారం తాను ఇటీవల ?సెంట్రల్ ఎంపవర్మెంట్ కమిటీ (సిఈసి) వారిని ఢిల్లీలో కలిశానని, వారు తయారు చేసిన నివేదికలో కొల్లేరు రైతుల సమస్యలు గుర్తించినట్లు చెప్పారని, వారి నివేదిక ప్రకారం సుప్రీంకోర్టులో త్వరలోనే సానుకూల తీర్పు వస్తుందని ఆశిస్తున్నట్లు ఎంపీ వెల్లడించారు. సమస్య పరిష్కారం అయిన తర్వాత పెద్దింటమ్మ దర్శనానికి మళ్ళీ వస్తానని చెప్పారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఈ సందర్భంగా టీడీపీ నేత బలే యేసురాజు మాట్లాడుతూ ఏలూరు ప్రాంత ప్రజలకు, ముఖ్యంగా కొల్లేరు రైతులకు ఏ సమస్య వచ్చినా తాను ఉన్నానంటూ ముందుకు వచ్చి అండగా నిలబడుతున్న యువ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు ఈప్రాంత ప్రజానీకం రుణపడి ఉంటుందన్నారు. ?కొల్లేరు కైకలూరు - కొల్లేరు పర్యటనలో భాగంగా శనివారం మధ్యాహ్నం వరాహపట్నంలోని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ నివాసానికి వచ్చిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు ఆత్మీయ స్వాగతం లభించింది. అనంతరం 128 వ వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతున్న శ్రీ భూసమేత లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ఎంపీను స్వయంగా తీసుకువెళ్ళి స్వామివారి దర్శనం చేయించి, పురోహితులతో ఆశీర్వచనం ఇప్పించారు ఎమ్మెల్యే కామినేని. అక్కడి నుంచి ఎమ్మెల్యే తో కలిసి మూలలంక పెద్దింటి అమ్మవారి గుడికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు వెంటరాగా ఎంపీ కొల్లేటికోటకు బయలుదేరి వెళ్లారు. ఎంపీ పర్యటనలో ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ తో పాటు మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు, టీడీపీ నాయకులు బీకేఎం నాని, బలే యేసురాజు, జనసేన నేత కొల్లి వరప్రసాద్, ఇతర నేతలు పాల్గొన్నారు.





# సమాజ చైతన్యానికి సాహిత్యం దోహదం

## ప్రముఖ సాహితీవేత్త మువ్వా శ్రీనివాసరావు వైభవంగా 'అక్షరాలతోవ' 8వ వార్షికోత్సవ వేడుకలు కథ, కవిత, వక్తృత్వ పోటీల విజేతలకు పురస్కారాల ప్రదానం



ఖమ్మం, నేటి శుభోదయ ::: సమాజ చైతన్యానికి సాహిత్యం దోహదం చేస్తుందని ప్రముఖ సాహితీవేత్త మువ్వా శ్రీనివాసరావు పేర్కొన్నారు. 'అక్షరాలతోవ' సాహితీ సంస్థ ఎనిమిదవ వార్షికోత్సవం ఖమ్మం లోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆదివారం 'అక్షరాలతోవ' నిర్వాహకులు నామా పురుషోత్తం అధ్యక్షతన జరిగింది. తొలుత కథలు, కవితలతో ప్రచురించిన పుస్తకాన్ని, జూలూరుపాడు మండలం పాపకొల్లు ఉన్నత పాఠశాల విద్యార్థి గార్లపాటి కృష్ణ మనోహర్ రచించిన 'ప్రకృతి సాయం' కథల పుస్తకాన్ని మువ్వా శ్రీనివాసరావు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎనిమిది ఏండ్లుగా అక్షరాలతోవ సాహితీసేవ చేయడం అభినందనీయమన్నారు. ఏటేటా పోటీలు నిర్వహిస్తూ కవులను, రచయితలను ప్రోత్సహిస్తున్న అక్షరాలతోవను అభినందిస్తున్నానన్నారు. విద్యార్థులలో సాహితీ బీజాలు నాటడం, వారిలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు పోటీలు నిర్వహించడం, బాల సాహిత్యం పట్ల అక్షరాలతోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమల్ల ఉపేందర్‌కున్న నిబద్ధతకు నిదర్శనమన్నారు. పోటీలు నిర్వహించడమే కాదు, విజేతలైన కవుల, రచయితల రచనలను ఏటేటా పుస్తకంగా వెలువరించడం గొప్ప విషయంగా భావిస్తున్నానన్నారు. సమాజ వికాసానికి అక్షరాలతోవ చేస్తున్న సాహితీ సేవకు సాహితీవేత్తలందరూ ప్రోత్సాహం అందించాలన్నారు. అనంతరం ప్రముఖ రచయిత్రి వురిమళ్ల సునంద మాట్లాడుతూ కవిత్రయం చేస్తున్న సాహితీ సేవను అభినంస్తున్నానని, వారికి ప్రోత్సాహంగా తానెప్పుడూ ఉంటానని పేర్కొన్నారు. పరిశ సీతారత్నం ట్రస్టు వ్యవస్థాపకులు పరిశ పుల్లయ్య మాట్లాడుతూ ఎలాంటి లాభాపేక్ష లేకుండా సాహితీ సేవ చేస్తున్న నిర్వాహకులను అభినందిస్తున్నానన్నారు. మునుముందు కూడా వారికి తన ప్రోత్సాహం ఉంటుందన్నారు. ప్రముఖ కథా రచయిత మంత్రిప్రగడ శ్రీనివాసరావు మాట్లాడుతూ అక్షరాలతోవ ద్వారా ఎంతోమంది కవులు గుర్తింపు పొందారని, వారిలో తానొకరినని పేర్కొన్నారు. ప్రముఖ రచయిత్రి తాళ్లూరి లక్ష్మి, బాల సాహితీవేత్త సయ్యద్ షఫీ, పొత్తూరి సీతారామారావు, నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఖమ్మం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ ప్రసంగించారు. అనంతరం అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన కథల పోటీల విజేతలైన ఎనుగంటి వేణుగోపాల్, పొత్తూరు సీతారామరాజు, డాక్టర్ జడ సుబ్బారావు, మంత్రిప్రగడ శ్రీనివాసరావు లకు అక్షరాలతోవ నగదు పురస్కారాన్ని అందించారు. ఆదివారం అక్షరాభిషేకం పేరుతో వారం వారం నిర్వహించిన కవితా పోటీల విజేతలను ఘనంగా సన్మానించారు. వార్షికోత్సవం సందర్భంగా పలు పాఠశాలల్లో నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు మెమొంటో, సర్టిఫికెట్ అందజేసి సన్మానించారు. జిల్లాలో కళా రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న కళాకారులు, గాయకులు మూసా, పాగి వెంకన్న, మొగిలి గుణకర్, కెవి చారి, నాగసాయి, మోదుగు గోవింద్, సదానందం, స్వప్నలకు మెమొంటో అందజేసి వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో అక్షరాలతోవ నిర్వాహకులు దాసరోజు శ్రీనివాస్, రాచమల్ల ఉపేందర్, ప్రముఖ కవులు దిలావర్, పోతగాని సత్యనారాయణ, కన్నెగంటి వెంకటయ్య, గద్దపాటి శ్రీనివాస్, ఐనాల సైదులు, ధరణికోట రమేష్, ఎం.వి రమణ, దేవయ్య, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, కోంద్రు బ్రహ్మం, రేళ్ళ శ్రీనివాస్, పెద్దోజు నరేష్, ఇబ్రహీం నిర్గుణ్, పలువురు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.






Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## బీరప్ప జాతర పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే





నారాయణఖేడ్ మార్చి 1 నేటి శుభోదయం ప్రతినిధి వడ్ల జ్ఞానేశ్వర్ ఖేడ్ నియోజకవర్గం(**నేటి శుభోదయ**): మనూర్ మండల కేంద్రంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ బీరప్ప స్వామి వారి కళ్యాణం మరియు జాతర కార్యక్రమానికి హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ జడ్పీటీసీ నాగేందర్, మండల పార్టీ అధ్యక్షులు విట్టల్ రావు పటేల్, పండరి, నారాయణఖేడ్ పట్టణ పార్టీ అధ్యక్షులు: నగేష్ కుమార్ సెట్, మాజీ సర్పంచ్ రాజు, ఉప సర్పంచ్ భీమన్న, నాయకులు మన్నన్, గాల్ రెడ్డి, మల్లేష్, నర్సింలు, బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు ఉన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగి షేక్ జానిమియా ను అభినందించిన సాదిక్ అలీ



ఖమ్మం, నేటి శుభోదయ ::: రిటైర్డ్ ఉద్యోగి షేక్ జానిమియా ను పలువురు అభినందించారు. షేక్ జానీ మియా పదవీ విరమణ కార్యక్రమంలో ఆర్పివి అధినేత సయ్యద్ సాదిక్ అలి పాల్గొన్ని అభినందనలు తెలిపారు. పంచాయతీరాజ్ శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా పదవీ విరమణ కార్యక్రమానికి హాజరై ఘనంగా సన్మానించిన రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ. వి ర్ ఏ గా ప్రభుత్వ శాఖలో ఉద్యోగం చేస్తూ విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ గా పదోన్నతి పొంది రెవిన్యూ శాఖలో 29 సంవత్సరాలు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి రెవెన్యూ సంఘంలో జిల్లా అధ్యక్షుడిగా రాష్ట్ర బాధ్యతలు స్వీకరించి రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సంఘాలతో కలిసి పనిచేసిన ఎస్కే జానీ మియా పంచాయతీ రాజ్ శాఖలో జూనియర్ అస్టెంట్ గా నేడు పదవి విరమణ ఎన్ఎస్పి క్యాంపు లోని కాన్ఫరెన్స్ హాల్లో జరిగింది. ఈ కార్యక్రమానికి రెవిన్యూ సంఘాల నాయకులందరూ పాల్గొనడం జరిగింది . ఈ కార్యక్రమానికి రాజ్యాంగ పరిరక్షణ వేదిక రూరల్ మండలం గౌరవ సలహాదారులు పెంటు సాహెబ్ ఇబ్రహీం, నాగుల్ మీరా, ఏడివి చాంద్,జాని, గ్రామస్తులు భోజడ్ల ప్రభాకర్ రావు,సూర్యం, తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## మంథని కృష్ణవేణి హై స్కూల్లో వీడ్కోలు పార్టీ

### పాఠశాల ప్రిన్సిపాల్ అరిసె శ్రీనివాస్



మంథని, మార్చి -01 నేటి శుభోదయ: మంథని కృష్ణవేణి హై స్కూల్లో శనివారం రాత్రి 10 వ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు పార్టీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప్పట్ల శ్రీనివాస్ మంథని పట్టణంలో 10వ తరగతిలో ఎవరికి రాని ఫలితాలు పాఠశాల స్థాపించిన సంవత్సరం నుంచి ఇప్పటి వరకు ప్రతి సంవత్సరం విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం కృష్ణవేణి హై స్కూల్ ప్రత్యేకత అని అన్నారు. లక్ష్య సాధనకు క్రమశిక్షణ ఎంతో అవసరమని విద్యార్థులకు సూచించారు. ప్రిన్సిపాల్ అరిసె శ్రీనివాస్ మాట్లాడుతూ.... విద్యార్థులు ఇప్పటినుండే ఒక స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకుని దానికి అనుగుణంగా చదువుతూ భవిష్యత్తులో మంచి మార్గాన్ని ఎంచుకోవాలని సూచించారు. యువత ఎట్టిపరిస్థితుల్లో దుర్వ్యసనాలకు బానిసలు కావొద్దని సూచించారు. చెడుమార్గంలో వెళ్లవద్దని పేర్కొన్నారు. బాగా చదివి ఉన్నత శిఖరాలనుఅధిరోహించాలనిఆకాంక్షించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు సుదర్శన్ రెడ్డి, జాఫర్ హుస్సేన్, నరేష్ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## శారదాపీఠానికి గిడుగు, కిచ్చెన్న

### భూములు కేటాయింపు కొనసాగింపు

### - సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలను వివరించిన నేతలు



(నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 01:): కోకాపేటలో విశాఖ శారదా పీఠానికి కేటాయించిన భూములను కొనసాగిస్తున్నట్లు తెలంగాణ ప్రభుత్వం పంపిన సమాచారాన్ని రాష్ట్ర నాయకులు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, ఆంధ్రప్రదేశ్ మాజీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజుతో కలిసి ఉత్తరాధికారి శ్రీ.స్వత్మానందేంద్ర సరస్వతి స్వామికి అందజేశారు. జలమండలికి కేటాయించిన శారదాపీఠం భూములను తిరిగి ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశానుసారం రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కేఎల్ఆర్, గిడుగు రుద్రరాజు శారదాపీఠానికి వెళ్లి వివాదానికి తెరదించారు.

## శారదా పీఠం అభివృద్ధి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అండగా ప్రభుత్వం

### సమాచార లోపంతోనే శారదాపీఠం భూములపై గందరగోళం

### పొరపాట్లు దొర్లితే సరిదిద్దుకునేందుకు మాకు ఎలాంటి భేషజాలు లేవు - ఐటీ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు



మంథని , మార్చి -01 నేటి శుభోదయ: కోకాపేట్‌లోని శ్రీ శారదా పీఠం భూముల వ్యవహారంలో 'సమాచార లోపం' వల్లే గందరగోళం తలెత్తిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఆ భూములు పీఠానికే చెందుతాయని, ఇందులో ఎలాంటి సందేహం లేదన్నారు. పీఠం అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటామన్నారు. ఆదివారం కోకాపేట్ లోని శ్రీ శారదా పీఠాన్ని సందర్శించి... అక్కడి రాజ శ్యామల అమ్మవారి ఆలయం, ఇతర నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం ఉత్తర పీఠాధిపతులు స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామీజీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తోందని అన్నారు. మా ప్రభుత్వానికి భేషజాలు లేవని, తప్పులు దొర్లితే ఎప్పటికప్పుడు సరిదిద్దుకునేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అసలు విషయం తెలిసిన వెంటనే శారదా పీఠం



భూముల విషయంలో జరిగిన పొరపాటును వెంటనే సరిదిద్దుకున్నామన్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. మతాన్ని అడ్డు పెట్టుకొని కొందరు బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. తమ రాజకీయ ఉనికి కోసం ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మాది బుల్డోజర్ సంస్కృతి కాదని, కబ్జాకోరుల నుంచి ప్రభుత్వ భూములను కాపాడటం చూసి ఓర్వలేకే కొందరూ మాపై కావాలనే బురద చల్లుతున్నారని విమర్శించారు. బాపు ఘాట్ అభివృద్ధి విషయంలో ప్రజాభీష్టం మేరకే ముందుకెళ్తామని, తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని స్థానికులకు మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు.

## బీహార్, ఒడిస్సా కూలీలకు బట్టలు గృహోపకరణాల పంపిణి

### నిరుపేదలకు , అనాధ కుటుంబాలకు మేలుగా హెల్పింగ్ హోమ్ దాతల సహాయం మరువ లేము : లంకా



ఖమ్మం, మధిర, అక్షిత మీడియా ::: ఈ సీజన్ లో వివధ రాష్ట్రముల నుండి ఖమ్మం జిల్లా మధిర నియోజక వర్గం లో అనేక ప్రాంతాల్లో గ్రామీణ ప్రాంత రైతు సోదర్లు పంట పొలాల్లో మిర్చి కోయుటకు అనేక నిరుపేద గిరిజన గొత్తి కోయుల కుటుంబాలు వలస వచ్చి పొలంలో గుడారం వేసుకొని జీవిస్తున్నారు. పాపం వారి జీవన పరిస్థితులు గమనించిన ప్రముఖ సంఘ సేవకులు (మధిర ఆశ మిత్ర )లంకా కొండయ్య తన ఫీల్డ్ విజిట్ లో ఎదురు పడిన వలస కూలీలకు తన ఇంటి అడ్రస్ ఇచ్చి, ప్రతి ఆదివారం గిరిజన సంత ను తల పించే విధంగా మధిర పట్టణంలోని అజాద్ రోడ్డులో తన గృహంనందు ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ ఉచిత పాత బట్టల కేంద్రం ద్వారా, తాను ఏర్పాటు చేసిన హ్యల్పింగ్ హోమ్ (మన ఇంటిలో అదనపు వస్తువులు, వంట పాత్ర లు ఇతర వస్తువులు ) ద్వారా వివిధ దాతలు నుంచి సేకరించిన బట్టలు వస్తువుల ను ఆదివారం పేదలకు, మహారాష్ట్ర, బీహార్, ఒడిషా కూలీలుకు కొండయ్య చేతులు మీదుగా పంచడం జరిగింది. ఈ దుస్తులను రైతు సోదర్లు వెలివెల శ్రీనివాస రావు స్వప్న దంపతులు, ప్రముఖ ఆర్య వైశ్య మిత్రులు ఇరుకుళ్ళ బాల కోటేశ్వరరావు దంపతులు, అజాద్ రోడ్డు డైరి మిల్క్ వ్యాపారి జల్లా కాళేశ్వరరావు (వంట పాత్రలు ), ఖమ్మం పా డు రైతు సోదరులుకళ్యాణపు పుల్లారావు తండ్రి నాగేశ్వరావుమరియు ఖాజీపురం ముస్లిం సహో దరుడు ఖాషిమ్ భాయ్, మధిర బ్రాహ్మణ పరిషత్ సభ్యులు, విశ్రాంత బ్యాంక్ ఉద్యోగి మురళి కృష్ణ శర్మ, ప్రకాష్ టైపు ఇన్స్టిట్యూట్ రమేష్ శీలం శ్రీనివాస రెడ్డి ఇంకా అనేక మంది దయార్థ హృదయులు మానవతా దృక్పధంతో మానవ సేవే బాగావంతుడు సేవగా భావించి ఈ దాతృత్వ కార్యక్రమం చేపట్టి సమాజం హితం కోసం పాటు పడుతున్నారని కొండయ్య వివరించారు. ఈ కార్యక్రమంలో లంకా సేవా ఫౌండేషన్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## మఠాలు,పీఠాలపై దాడులు సహించం విహెచ్పి ధర్మాచార్య ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి

రాజేంద్రనగర్,మార్చి01(నేటి శుభోదయ):ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడితే హిందూ సమాజం తిరగబడుతుందని హెచ్చరికలు జారీ చేశారు.మఠంపై దాడులకు దిగడం హిందూ భక్తుల విశ్వాసాలను గాయపరచడమే..!స్వామీజీలను అవమానించేలా చర్యలు చేపట్టడం తీవ్ర అభ్యంతరకరమని ఆక్షేపణ చెప్పాలన్నారు. పీఠం భూముల పరిరక్షణకు ప్రత్యేక జీవోను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలోని మఠాలు,పీఠాలపై దాడులు సహించబోమని విశ్వహిందూ పరిషత్ ధర్మాచార్య ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి హెచ్చరించారు.భాగ్యనగర్ శివారు ప్రాంతమైన కోకాపేట శారద పీఠం భూములపై ప్రభుత్వ చర్య తీవ్ర నేరమన్నారు.ఆదివారం మధ్యాహ్నం శారద పీఠాన్ని విశ్వహిందూ పరిషత్,బజరంగ్దళ్ బృందాలు పరిశీలించాయి.ఈ సందర్భంగా పీఠాధిపతి స్వాత్మానంద స్వామితో ప్రత్యేకంగా సమావేశమై చర్చించారు.రాష్ట్ర ప్రభుత్వం దాడికి పాల్పడిన తీరును విశ్వహిందూ పరిషత్ నాయకులకు స్వామీజీ వివరించారు.ఈ సందర్భంగా పగుడాకుల బాలస్వామి మాట్లాడుతూ..రాష్ట్రంలోని మఠాలు,పీఠాలు, మందిరాలపై దాడులు చేస్తే సహించబోమని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు వత్తాసు పలుకుతూ హిందూ మందిరాలపై దాడులకు పాల్పడితే బుద్ధి చెబుతామన్నారు. శారద పీఠంపై రాష్ట్ర ప్రభుత్వం పన్నిన కుట్ర హిందువుల విశ్వాసాలను గాయపరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న స్థలాన్ని లాక్కోవడానికి ప్రయత్నించిన ప్రభుత్వం వెంటనే హిందువులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.అధికారుల తప్పుడు నివేదికల ఆధారంగా హిందువుల విశ్వాసాల పై దాడికి పాల్పడితే రాజ్యాంగం హర్షించదన్నారు.ఓటు బ్యాంకు రాజకీయాలకు మద్దతుగా హిందూ స్వామీజీలను హింసిస్తే హిందూ సమాజం తిరగబడుతుందని బాలస్వామి హెచ్చరించారు.



శారదా పీఠం స్థలాన్ని లాక్కోవాలని జారీ చేసిన జీవోను వెంటనే ఉపసంహరించుకొని,పీఠం భూములను పరిరక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.ఈ పీఠం భూములపై ఏకపక్ష చర్యలు తీసుకోవడం అనేది హిందూ ధార్మిక భావోద్వేగాలను దెబ్బతీయడమేనని ఆయన విమర్శించారు.శారద పీఠం కేవలం భూమి కాదని,అది భక్తుల విశ్వాసానికి నిలయం అన్నారు.వేదాధ్యయనానికి కేంద్రంగా,సనాతన ధర్మ పరిరక్షణకు ప్రతీకగా నిలుస్తున్న పీఠాలపై పగబట్టి కూల్చివేయడం హిందూ వ్యతిరేక చర్య అని అన్నారు.ధార్మిక సంస్థల భూముల విషయంలో ప్రభుత్వం పారదర్శకత పాటించాలన్నారు. స్వామీజీలతో, పీఠాధిపతులతో చర్చించకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం హిందూ సమాజం క్షమించదని పేర్కొన్నారు.సనాతన సంప్రదాయాల పరిరక్షణలో స్వామీజీల పాత్ర అపారమైనదని,వారిని అవమానించేలా లేదా వారి సంస్థల స్వయం ప్రతిపత్తిని హరించేలా చర్యలు తీసుకుంటే విశ్వహిందూ పరిషత్ రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలకు దిగాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.అనంతరం రాజ్యశ్యామల మాతను దర్శించుకుని పీఠం పరిసర ప్రాంతాలను,భూములను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు రామారావు,రంగనాథ్,అంకిత్,మహేష్,శంకర్ తోపాటు విశ్వహిందూ పరిషత్,బజరంగ్దళ్ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# అణు పరీక్షల ధీశాలి వాజ్‌పేయి

### ఖమ్మం సభలో వెంకయ్య నాయుడు సంచలన వ్యాఖ్యలు

### కులం కంటే గుణమే మిన్న, విలువల్లేని రాజకీయాలపై మాజీ ఉపరాష్ట్రపతి ఆవేదన

### అమ్మను పరభాషలో పిలిస్తే శవంతో సమానం మాతృభాష ప్రాధాన్యతపై ఉద్ఘాటన

### తక్షణ ఆహారంతో నిరంతర రోగాలు, పాశ్చాత్య సంస్కృతిపై యువతకు దిశానిర్దేశం

### క్రమశిక్షణే అత్యున్నత పదవులకు సోపానం, తన రాజకీయ ప్రస్థానాన్ని నెమరువేసుకున్న వెంకయ్య నాయుడు

ఖమ్మం, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, "నేటి శుభోదయ" తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కో ఆర్డినేటర్) : మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదని అద్భుతమైన వక్త, రచయిత, కవి, ప్రజాస్వామ్యవాది, గొప్ప దేశభక్తుడు అని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు కొనియాడారు. ఆదివారం ఖమ్మంలో జరిగిన వాజ్‌పేయి శతజయంతి పుస్తకావిష్కరణ సభలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవుల కోసం పీఠాల కోసం వాజ్‌పేయి ఎప్పుడూ



రాజీపడలేదని, ఓటమిని సైతం అత్యంత హుందాగా స్వీకరించిన గొప్ప వ్యక్తిత్వం ఆయన సొంతం అని స్పష్టం చేశారు. స్వచ్ఛమైన మనసుతో దేశ సేవ చేయాలని ఆకాంక్షించిన గొప్ప నాయకుడు ఆయన అని ప్రశంసించారు. వాజ్‌పేయి హయాంలోనే దేశవ్యాప్తంగా స్వర్ణ చతుర్భుజి రహదారుల నిర్మాణం, గ్రామీణ రహదారుల అనుసంధానం, సమాచార ప్రసార రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని గుర్తుచేశారు. ప్రపంచ దేశాల ఆంక్షలను ఏమాత్రం లెక్కచేయకుండా రాజీలేని ధోరణితో పోఖ్రాన్ అణు పరీక్షలు నిర్వహించిన ధీశాలి వాజ్‌పేయి అని ఉద్ఘాటించారు. దేశంలో ఒకే విధానం ఉండాలనే శ్యామప్రసాద్ ముఖర్జీ ఆశయాలకు అనుగుణంగా కాశ్మీర్‌లో కల్పిస్తున్న ప్రత్యేక ప్రతిపత్తిని రద్దు చేయడం ఒక గొప్ప



చారిత్రక ఘట్టం అని అభివర్ణించారు. వాజ్‌పేయి పాలనా దక్షత, నిస్వార్థ సేవ నేటి తరానికి ఆదర్శం కావాలని ఆకాంక్షించారు. గతంలో జనసంఘ్, కమ్యూనిస్ట్, కాంగ్రెస్, స్వతంత్ర పార్టీ వంటి రాజకీయ పక్షాలకు ఒక నిర్దిష్టమైన సిద్ధాంతం ఉండేదని, నేటి రాజకీయాల్లో ఆ సిద్ధాంతాలు పూర్తిగా లోపించాయని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులు కేవలం అవకాశవాదంతో పక్షాలు మారుతున్నారని తీవ్ర స్థాయిలో విమర్శించారు. కులము కన్నా గుణము మిన్న అని స్పష్టం చేస్తూ రాజకీయాల్లో కులం, ధనం, మతం, నేరచరిత్ర ఆధారంగా కాకుండా నాయకుడి వ్యక్తిత్వం, సామర్థ్యం, యోగ్యత, ప్రవర్తన చూసి ప్రజలు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ప్రలోభాలకు లొంగకుండా సరైన నాయకులను ఎన్నుకున్నప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని సూచించారు. ప్రస్తుత ప్రసార మాధ్యమాలు కేవలం వివాదాలకు ఇస్తున్న ప్రాధాన్యత సమాజానికి మేలు చేసే మంచి విషయాలకు ఇవ్వడం లేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. సమాజంలో మంచిని ప్రోత్సహించే బాధ్యత పత్రికలదే అని హితవు పలికారు. విలువలతో కూడిన రాజకీయాలు మాత్రమే దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించగలవని ఆయన విశ్లేషించారు. ప్రతి ఇంట్లో పిల్లలు తప్పనిసరిగా మాతృభాషలోనే మాట్లాడాలని స్పష్టం చేశారు. పరభాషా పదమైన అమ్మను సూచించే ఆంగ్ల పదం వాడితే వస్తుప్రదర్శన శాలలో పెట్టే శవం అని అర్థం వస్తుందని, అమ్మ, నాన్న అని పిలవడంలో ఉన్న కమ్మదనం ఆంగ్ల పదాల్లో ఏమాత్రం లేదని చురకలంటించారు. ఇతర భాషలు నేర్చుకోవద్దు అనడం లేదని, ప్రాధాన్యత మాత్రం కచ్చితంగా ముందు మాతృభాషకే ఇవ్వాలని సూచించారు. మాతృభాష కళ్లు లాంటిదని, పరభాష కళ్లద్దాలు లాంటిదని విశ్లేషించారు. హిందుత్వం అంటే ఒక ఇరుకైన మతం కాదని, ఎవరినీ ద్వేషించని ఒక గొప్ప జీవన విధానం, అత్యంత విశాలమైన సంస్కృతి అని ఆయన వివరించారు. భారతదేశం ఒకప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అత్యధిక వాటాను కలిగి ఉండి విశ్వగురువుగా వెలుగొందిందని, మన దేశం సుదీర్ఘ చరిత్రలో ఎప్పుడూ ఇతర దేశాలపై దండెత్తలేదని గుర్తు చేశారు. భారతీయ సనాతన ధర్మం సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని కోరుకుంటుందని ఉద్ఘాటించారు. తాత్కాలిక రుచుల కోసం పాశ్చాత్య ఆహారపు అలవాట్లకు బానిసలైతే భవిష్యత్తులో నిరంతరం దీర్ఘకాలిక రోగాల బారిన పడక తప్పదని యువతను హెచ్చరించారు. తక్షణమే తయారయ్యే ఆహారం తింటే నిరంతర రోగాలు వస్తాయని, సహజసిద్ధమైన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. నిత్యం యోగా, సూర్య నమస్కారాలు చేయడం ద్వారా శారీరక ధారుడ్యాన్ని పెంచుకోవాలని కోరారు. ఆధునిక సాంకేతికత ఎంత పెరిగినా కృత్రిమ మేధస్సుకు మానవ మేధస్సు, భావోద్వేగాలు ఉండవని, దాని పరిమితులు తెలుసుకొని వాడుకోవాలని తెలిపారు. సమాచార సాంకేతికతను మానవళి అభివృద్ధి కోసం వాడుకోవాలి తప్ప వినాశనానికి కాదని స్పష్టం చేశారు. పిల్లలు దూరదర్శిని, చరవాణులు విపరీతంగా చూడటం వల్ల అనేక అనర్థాలు వస్తాయని, వాటి వాడకాన్ని కచ్చితంగా నియంత్రించాలని తల్లిదండ్రులకు సూచించారు. శారీరక శ్రమ లేకపోవడం వల్లే అనేక రుగ్మతలు దరిచేరుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తన జీవితం ఒక సాధారణ రైతు కుటుంబం నుండి ప్రారంభమైందని, చిన్న వయసులో ఆటలు ఆడటానికి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శాఖకు వెళ్ళడం ద్వారా తనలో క్రమశిక్షణ, దేశభక్తి మొలకెత్తాయని ఆయన తన గతాన్ని నెమరువేసుకున్నారు. వాజ్‌పేయి, అద్వానీ లాంటి గొప్ప నాయకుల మార్గదర్శకత్వంలో పనిచేశానని తెలిపారు. సాధారణ రాజకీయ కార్యకర్త స్థాయి నుండి మంత్రిగా, జాతీయ అధ్యక్షుడిగా, అత్యున్నతమైన భారత ఉపరాష్ట్రపతి పదవిని అధిరోహించానంటే దానికి ప్రధాన కారణం కేవలం క్రమశిక్షణ, వ్యవస్థ అందించిన ప్రోత్సాహమే అని వినయంగా తెలియజేశారు. నిరంతరం నేర్చుకునే తపన ఉంటే ఎంతటి ఎత్తైనా ఎదగవచ్చని, యువత కూడా అదే బాటలో నడవాలని ఆయన దిశానిర్దేశం చేశారు. పత్రికా విలేకరులు కూడా సమాజ హితం కోరే వార్తలు రాయాలని కోరారు. ఇటువంటి అద్భుతమైన కార్యక్రమాన్ని ఖమ్మం పట్టణంలో ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఆయన మనస్ఫూర్తిగా అభినందించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నారపు రాజు రామచంద్రరావు మాట్లాడుతూ నేటి రాజకీయ వాతావరణంపై ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయిని అన్ని రాజకీయ పక్షాల నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. వాజ్‌పేయి మాటలు, ప్రసంగాల స్ఫూర్తితో ఎంతో మంది యువత రాజకీయాల్లోకి, సాహిత్యంలోకి వచ్చారని తెలిపారు. నాడు దూరదర్శన్‌లో వాజ్‌పేయి ప్రసంగాలను ప్రజలు ఎంతో ఆసక్తిగా చూసేవారని గుర్తుచేశారు. ఒక ప్రతిపక్ష నాయకుడిగా, చట్టసభల సభ్యుడిగా, ప్రధానమంత్రిగా ఎలా ఉండాలో వాజ్‌పేయి దేశానికి చూపించారని రామచంద్రరావు కొనియాడారు. తాను శాసనమండలి సభ్యుడిగా ఎన్నికైనప్పుడు సభలో అసభ్య పదజాలం వాడకూడదని, సభా వేదిక వద్దకు వెళ్లకూడదని వెంకయ్య నాయుడు, వి. రామారావు తనకు సూచించారని తెలిపారు. నేటి రాజకీయాల్లో ఆరోగ్యకరమైన విమర్శలకు బదులు బూతులు మాట్లాడుతున్నారని విమర్శించారు. శాసనసభలలో వస్తువులు పగులగొట్టడం, బట్టలు చించుకోవడం లాంటివి చేస్తున్నారని, తెలంగాణలో ఈ బూతుల సంస్కృతి పోవాలని హితవు పలికారు. వాజ్‌పేయి ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో అప్పటి ప్రధాని పి.వి. నరసింహారావు కాశ్మీర్ సమస్యపై మాట్లాడేందుకు ఆయనను ఐక్యరాజ్యసమితికి పంపడం మన దేశ ప్రజాస్వామ్య గొప్పతనానికి నిదర్శనం అని ప్రశంసించారు.



వాజ్‌పేయి ఒక గొప్ప కవి అని, ఆయన రాసిన గీతాలను ప్రముఖ గాయకుడు జగ్జీత్ సింగ్ పాడారని గుర్తుచేశారు. కవితా సంకలనాన్ని తీసుకువచ్చిన ఖమ్మం వాసి వెంకటేశ్వరరావును ప్రత్యేకంగా అభినందించారు. వాజ్పేయి శతజయంతి ఉత్సవ కమిటీ జిల్లా అధ్యక్షులు దుద్దుకూరి వెంకటేశ్వరరావు, మందడపు ప్రభాకర్ రెడ్డి, లతోపాటు కార్యక్రమంలో సామాజిక సమరసత జాతీయ కళా విభాగం కన్వీనర్, రిటైర్డ్ ప్రొఫెసర్ అప్పల ప్రసాద్ జి, ప్రొఫెసర్ కసిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ మంత్రి , కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ , భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకి భాస్కరరావు జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంథని మున్సిపల్ వైస్ చైర్మన్ కు ఘన సన్మానం



మంథని, మార్చి-01 నేటి శుభోదయ:మంథని మున్సిపల్ వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డిని సినిమా హాల్స్ సిబ్బంది ఆదివారం ఘనంగా సత్కరించారు. మంథని మున్సిపల్ పరిధిలోని గంగాపురి లో ఉన్న ఎస్ఆర్ సినిమా థియేటర్ హాల్ సిబ్బంది సహేందర్ రెడ్డి వైస్ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా సిబ్బంది శుభాకాంక్షలు తెలిపి సహేందర్ రెడ్డి తో పాటు వారి సోదరుడు కిసాన్ సెల్ జిల్లా చైర్మన్, మంథని రెడ్డి సంఘం అధ్యక్షుడు సురేందర్ రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సినిమా హాల్ మేనేజర్ అభిలాష్, అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాస్, ఆపరేటర్ సాయి, అజయ్, సిబ్బంది వేణు, కిషన్, శంకర్, విష్ణు, శంకర్, విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ టైలర్స్ అండ్ మగ్గం వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ గా షేక్ హాజీ బాబా




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 01:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కి చెందిన షేక్ హాజీ బాబా మాట్లాడుతూ... శనివారం హైదరాబాద్ నగరంలో జరిగిన అంతర్జాతీయ టైలర్స్ దినోత్సవం లో తెలంగాణ టైలర్స్ అండ్ మగ్గం వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ గా షేక్ హాజీ బాబా ని నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాజీ బాబా మాట్లాడుతూ తెలంగాణలోని టైలర్స్ అభివృద్ధికి కృషి చేస్తామని టైలర్స్ శిక్షణ శిబిరాలు నిర్వహిస్తామన్నారు ప్రభుత్వం ద్వారా సహకారాలు ప్రతి టైలర్ అందేలా చూస్తామన్నారు మహేశ్వరం నియోజకవర్గం లో మండల కమిటీలు గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి టైలర్లను ఏకం చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ టైలర్స్ అండ్ మగ్గం వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ మొహమ్మద్ అబ్దుల్ అజీమ్. అధ్యక్షులు మహమ్మద్ అన్వర్. ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## షైన్ హై స్కూల్ లో ఘనంగా జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవ వేడుకలు

### ముఖ్య అతిధులుగా పాల్గొన్న యంగ్ అండ్ డైనమిక్ లీడర్ బి పి నాయక్ ,వైరా ఏసీపీ సారంగపాణి , బోనకల్ సబ్ ఇన్స్పెక్టర్ పొదిలి వెంకన్న



ఖమ్మం, బోనకల్, నేటి శుభోదయ ::: స్థానిక షైన్ హై స్కూల్ లో విజ్ఞాన దినోత్సవ వేడుకలు చాలా ఘనంగా జరిగాయి. 1వ తరగతి నుంచి 9 వ తరగతి వరకు విద్యార్థులు వివిధ సైన్స్ ప్రాజెక్ట్స్ తయారు చేసి అందరిని ఆశ్చర్య పరిచారు. వారి ప్రాజెక్ట్స్ గురించి వచ్చిన అతిధులకి క్లుప్తంగా వివరించారు. మొత్తం 60 ప్రాజెక్ట్స్ తయారు చేసారు. ఈ సందర్భంగా ఏసీపీ సారంగపాణి మాట్లాడుతూ విద్యార్థులే దేశ ప్రగతికి ముఖ్యం అని, శాస్త్రవేత్తలుగా మారి దేశ పురోభివృద్ధికి తోడ్పాడాలని అన్నారు. యూత్ లీడర్ బి పి నాయక్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం లాంటి గొప్ప శాస్త్రవేత్తలు మన దేశం లో పుట్టారని, అలాంటి వ్యక్తులని ఆదర్శం గా తీసుకుని ముందుకు నడవాలని అన్నారు. సబ్ ఇన్స్పెక్టర్ వెంకన్న మాట్లాడుతూ యువత ఎప్పుడు ప్రయత్నిస్తున్నే ఉండాలని, కష్టపడితే విజయం మనదే అని అన్నారు.




ఈ కార్యక్రమం లో పాఠశాల కరెస్పాండంట్ అన్సర్ పాషా, డైరెక్టర్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ శ్వేత, అడ్మినిస్ట్రేషన్ నాగేశ్వరావు,విజ్ఞాన శాస్త్ర భోదకులు వెంకటేశ్వర్లు, వెంకట్, వాణి శైలజ, కవిత, రుక్సానా, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ నాల్గవ తరగతి మహిళా ఉద్యోగుల జిల్లా స్థాయి క్రీడలు

### మహిళా దినోత్సవ సందర్భంగా నాలుగోవ తరగతి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు





ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల ఖమ్మం జిల్లా కమిటీ మహిళా దినోత్సవ సందర్భంగా స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో ఆదివారం అత్యంత ఉత్సాహంగా మహిళా ఉద్యోగులకు జేమ్స్ ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని ఆటల పోటీలను టెన్నికాయిట్ ఆడి ప్రారంభించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ అందరూ మంచిగా ఉద్యోగం చేసి భవిష్యత్తులో ప్రమోషన్లు పొంది మంచి ఉన్నత స్థాయిలో ఉండాలని ఉద్యోగులను ఈ సందర్భంగా కోరారు . అదే విధంగా ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ కు ఉన్న సమస్యలన్నీ ప్రభుత్వంతో మాట్లాడి త్వరలో అన్ని పరిష్కరిస్తానని ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి టీఎన్జీవో అధ్యక్ష ,కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు బుల్లెట్ శ్రీను, మోదుగు వేలాద్రి, కారుమంచి శ్రీనివాసరావు, రుక్మారావు, ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జి.బిక్కు, సహాయ అధ్యక్షులు ఆర్ ఓదేలు, కోశాధికారి ఎం అజ్మీర్బేగ్, కాంపాటి వెంకటరమణ, జిల్లా కోశాధికారి వి కనకారావు, ఎస్ కె జానీ మియా, జి రాంబాబు, ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ ని సన్మానించడం జరిగింది.



# రాష్ట్రంలో కాంగ్రెస్ బుల్డోజర్ రాజ్యం

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.

**రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన రోజు నుంచి బుల్డోజర్ రాజ్యం నడుస్తోంది.**

**ఇళ్లను కూలగొట్టడంభూములను అమ్మడం...రియల్ ఎస్టేట్ బ్రోకర్ దందా చేయడం,ఇదే రేవంత్ రెడ్డి పరిపాలన.**

**మూసీ పేరిట తాను చేస్తున్న స్కామ్ కోసం వేలాదిమంది ఇళ్లను రేవంత్ కూలగొడుతున్నాడు.**

**మూసీ బాధితులకు మా పార్టీ అండగా ఉంటుంది:కేటీఆర్.**

**రెండు సంవత్సరాలు మీ ఇళ్లను,భూములను కాపాడుకోండి...మా ప్రభుత్వం వచ్చాక మీ ఇళ్లను ముట్టకుండా చూసే బాధ్యత మాది.**

**మరో రెండేళ్లు తెలంగాణను కాంగ్రెస్ నుంచి కాపాడుకోవాలి:కేటీఆర్.**



రాజేంద్రనగర్,మార్చి 01(నేటి శుభోదయ):మూసీ బాధిత కుటుంబాలపై కాంగ్రెస్ ప్రభుత్వ బెదిరింపులు ఆపాలి.మూసీ బాధిత కుటుంబాలతో 'మూసీ దండి మార్చ్'కార్యక్రమంలో భాగంగా మూడున్నర కిలోమీటర్ల పాదయాత్రలో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,పార్టీ




నాయకులు కార్తీక్ రెడ్డి.వేలాదిమంది ప్రజలు,మూసీ బాధితులతో వారి ఆవేదన వింటూ ముందుకు సాగిన కేటీఆర్.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ బుల్డోజర్ రాజ్యం నడుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు.ఒకవైపు దేశంలో బీజేపీ బుల్డోజర్ రాజ్యం చేస్తున్నదని కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీతో పాటు మిగిలిన నేతలంతా చెబుతుంటే,తెలంగాణలో జరుగుతున్న ఈ బుల్డోజర్ రాజ్యాన్ని, దాని అరాచకాలను మాత్రం ఆపకుండా కాంగ్రెస్ మౌనంగా ఉందన్నారు.ఒకవైపు బుల్డోజర్ రాజ్యంపై విమర్శలు చేస్తూ,ఇక్కడ రేవంత్ రెడ్డి చేస్తున్న బుల్డోజర్ అరాచకాలను కేవలం రేవంత్ పంపిస్తున్న సంచుల కట్టల కోసం చూడనట్లు వదిలేస్తున్నారన్నారు.రేవంత్ రెడ్డికి తెలిసిన పాలన కేవలం ఇళ్లను కూలగొట్టడం,భూములు ఆక్రమించడం,రియల్ ఎస్టేట్ దందా చేయడం,దానికోసం పేదల జీవితాలను పూర్తిగా నాశనం చేయడమేనని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి ప్రజల ఇళ్లను కూలగొట్టి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడమే తన పనిగా పెట్టుకున్నారని కేటీఆర్ అన్నారు.తెలంగాణ వచ్చినప్పటి నుంచి ఒక్క ప్రాజెక్టు గాని,ఒక్క ఇల్లు గాని,ఒక్క రోడ్డు గాని వేయకుండా కేవలం విధ్వంసమే తన విధానంగా పెట్టుకుని ముందుకు పోతున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈరోజు హైదరాబాద్లో మూసీ ప్రాజెక్టులో భాగంగా పెద్ద ఎత్తున తమ ఇళ్లను, భూములను, అపార్ట్మెంట్లను కోల్పోతున్న రాజేంద్రనగర్ ప్రాంతంలోని హైదర్ షా కోట్,మధు పార్క్ రిడ్జ్ అపార్ట్మెంట్ బాధితులను కలిసి వారికి సంఘీభావం తెలిపారు.మూసీ బాధితుల కోసం వారు నిర్వహించిన 'మూసీ దండి మార్చ్' పాదయాత్రలో మూడున్నర కిలోమీటర్ల పాటు అనేకమంది బాధితులను కలుస్తూ కేటీఆర్ ముందుకు సాగారు.ఆ తర్వాత మధు పార్క్ రిడ్జ్ అపార్ట్మెంట్ దగ్గర జరిగిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.ఒక్క రెండు సంవత్సరాల పాటు మూసీ బాధితులు తమ భూములను,అపార్ట్మెంట్లను కాపాడుకునేందుకు ప్రయత్నం చేయాలని,ఈ పోరాటంలో భారత రాష్ట్ర సమితి వారికి అండగా ఉంటుందని,తిరిగి కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూసీ కోసం ఎవరి భూములు,ఇళ్లు పోకుండా చూస్తామని కేటీఆర్ భరోసా ఇచ్చారు.అపార్ట్మెంట్ వాసులు,కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరూ ఎన్ని రకాలుగా ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేసినా,వేడుకున్నా,చివరికి పసిపాపల పట్ల కనికరం చూపాలని కోరినా,కర్కశంగా ఇళ్లను ఖాళీ చేయిస్తూ,బెదిరింపులకు దిగుతూ విధ్వంసానికి కాంగ్రెస్ ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్పడుతున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి ఇప్పటికే అద్భుతమైన ప్రగతి భవన్ సిద్ధంగా ఉన్నా దాన్ని కాదని చెప్పి 200 కోట్ల రూపాయలతో తనకంటూ ఒక నివాసం నిర్మించుకుంటున్నారని,ఇప్పటికే ఆయనకు ప్యాలెస్లాంటి ఇల్లు ఉన్నదని,అయినా రేవంత్ రెడ్డికి,ఆయన అన్నదమ్ములకు మాత్రం వందల కోట్ల ఇళ్లు కావాలి కానీ పేదలు,మధ్యతరగతి వారికి ఒక అపార్ట్మెంట్ కూడా ఉండకుండా ఎందుకు ఈ విధ్వంసమని కేటీఆర్ ప్రశ్నించారు.రేవంత్ రెడ్డి వచ్చినప్పటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఇళ్లను కూలగొట్టడమే పనిగా పెట్టుకున్నారన్నారు.అధికారంలోకి రాగానే హైడ్రా పేరుతో వందల మంది ఇళ్లు కూలగొట్టిన రేవంత్ రెడ్డి,అటు రామగుండం,మహబూబ్నగర్,ఖమ్మం వంటి ప్రాంతాల్లో ప్రతి ఒక్కరికీ ఇబ్బంది కలిగేలా,వారి జీవితాలను చిన్నాభిన్నం చేసేలా ఇళ్లు కూలగొడుతున్నారన్నారు.కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారాల కోసం తన అనుచరులకు,అన్నదమ్ములకు,కుటుంబ సభ్యులకు కాంట్రాక్టులు ఇవ్వడం కోసం మూసీ పేరుతో భారీ స్కామ్కు తెరలేపారని, ఇందుకోసం పేదల ఇళ్లను పణంగా పెడుతున్నారన్నారు.గతంలో మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కేవలం 16 వేల కోట్ల రూపాయలతోనే మూసీ సుందరీకరణ కార్యక్రమానికి ఒక్క ఇల్లు కూడా పోకుండా డీపీఆర్ సిద్ధం చేశామని కేటీఆర్ తెలిపారు.కేవలం సుందరీకరణ మాత్రమే కాకుండా రోడ్లతో పాటు ఫ్లైఓవర్లను కూడా మా ప్రణాళికలో ఉంచామని,కానీ ఎక్కడా కూడా ఒక్క ఇల్లుకు ఇబ్బంది కాకుండా చూశామన్నారు.అలాంటి అంశాన్ని పక్కన పెట్టి లక్షన్నర కోట్ల రూపాయల దోపిడీ కోసం వేల మంది ఇళ్లను ధ్వంసం చేస్తూ రేవంత్ రెడ్డి కొత్త స్కామ్కు తెరలేపారన్నారు. ఈరోజు మూసీ బఫర్ జోన్కు సంబంధించి రకరకాల మాటలు చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఆరోజు అధికారంలో ఉన్నప్పుడు ఇదే అపార్ట్మెంట్లకు పర్మిషన్ ఇచ్చిందని,మరి అలాంటి అధికారులపై, ఆనాడు అనుమతులు ఇచ్చిన కాంగ్రెస్ నాయకులను చెప్పుతో కొట్టాలా అని కేటీఆర్ ప్రశ్నించారు. రాహుల్ గాంధీ జాతీయ స్థాయిలో బీజేపీ బుల్డోజర్ రాజ్యం నడిపిస్తోందని విమర్శలు చేస్తారని, స్వయంగా తమ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో చేస్తున్న బుల్డోజర్ రాజ్యం గురించి మాత్రం మాట్లాడటం లేదన్నారు.మరోవైపు మూసీలో ఇళ్లు ఉన్నాయని అబద్ధాలు చెబుతూ ధ్వంసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం,తమ సొంత మంత్రులు,ప్రజా ప్రతినిధులకు ఉన్న ఫార్మ్హౌస్లు,విల్లాలు,ఇళ్లను ఎందుకు ముట్టుకోవడం లేదన్నారు.రాష్ట్రాన్ని ఒక రియల్ ఎస్టేట్ బ్రోకర్ నడుపుతున్నాడని, అందుకే ఇన్ని రకాల ఇబ్బందులు వస్తున్నాయన్నారు.రేవంత్ రెడ్డి లాంటి భూ బకాసురుడి నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని కేటీఆర్ పిలుపునిచ్చారు.మూసీ బాధితుల కోసం భారత రాష్ట్ర సమితి అన్ని రకాలుగా అండగా ఉంటుందని కేటీఆర్ తెలిపారు. వీరికి సంబంధించిన న్యాయపోరాటంలోనూ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఇప్పటికైనా రేవంత్ రెడ్డి మూసీ ప్రాజెక్టు కోసం వేలమంది ఇళ్లను కూల్చడం ఆపేయాలని,తమ ఎమ్మెల్యేలను, నాయకులను పంపి బెదిరింపులకు దిగడం మానేయాలని కేటీఆర్ హెచ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న బెదిరింపులకు,ఇళ్లకు బదులు డబ్బులు ఇస్తామని మోసం చేసే ప్రయత్నాలకు లొంగకుండా ఐక్యంగా ముందుకు సాగాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.



# అధికారుల జులుంపై జాతీయ గిరిజన సంఘం తీవ్ర ఆగ్రహం


**ఈ అమానుష ఘటనను స్వచ్ఛందంగా విచారణకు స్వీకరించిన కమిషన్**

**ఇళ్లు కూల్చే హక్కు ఏ చట్టం ఇచ్చిందని నిలదీసిన జాతీయ గిరిజన సంఘం సభ్యుడు జాతోత్ హుస్సేన్ నాయక్**

**బాధిత కుటుంబాలకు అదే స్థలంలో ఇళ్లు నిర్మించుకునేలా అనుమతి ఇవ్వాలని ఆదేశం**

**వారం రోజుల్లో నివేదిక ఇవ్వకపోతే ఢిల్లీకి పిలిపిస్తామని ఖమ్మం అధికారులకు అల్టిమేటం**

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా వెలుగుమెట్ల భూదాన భూముల్లో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న నిరుపేదల ఇళ్లను ముందస్తు సమాచారం లేకుండా కూల్చివేయడం పట్ల జాతీయ



గిరిజన సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఘటనను స్వచ్ఛందంగా విచారణకు స్వీకరించిన సంఘం సభ్యుడు జాతోత్ హుస్సేన్ నాయక్. ఆదివారం ఢిల్లీ నుంచి నేరుగా ఖమ్మం చేరుకుని



బాధిత ప్రాంతాన్ని సందర్శించారు. కనీస వసతులు లేకుండా చెట్ల కింద కాలం వెళ్లదీస్తున్న బాధితుల కష్టాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.

### పన్నులు కట్టించుకుని బతుకులు కూలుస్తారా?

గత 15 ఏళ్లుగా ఇక్కడే నివాసం ఉంటున్నామని, రూ. 15,000 వెచ్చించి సౌర విద్యుత్ కూడా ఏర్పాటు చేసుకున్నామని బాధితులు ఆయన ఎదుట కన్నీటి పర్యంతమయ్యారు. పురపాలక సంఘం తమ ఇళ్లకు ఇంటి నంబర్లు కేటాయించిందని, క్రమం తప్పకుండా పన్నులు కూడా వసూలు చేసిందని తెలిపారు. పన్నులు కట్టించుకున్న అధికారులే, తాము పనులకు వెళ్లిన సమయంలో కనీసం ఇంట్లోని వస్తువులు తీసుకునే అవకాశం కూడా ఇవ్వకుండా ఇళ్లను కూలగొట్టడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు.

### ఇదేనా మీరు చెబుతున్న ఇందిరమ్మ రాజ్యం?

బాధితుల గోడు విన్న హుస్సేన్ నాయక్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. మహానుభావుడు వినోబా భావే 80,000 కిలోమీటర్లు పాదయాత్ర చేసి సేకరించిన ఈ 62 ఎకరాల భూదాన భూమి చట్టప్రకారం పేదలకే చెందాలని స్పష్టం చేశారు. "ఇందిరమ్మ రాజ్యం" తెస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం, పేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వాల్సింది పోయి ఉన్న ఇళ్లను కూలగొట్టడం కక్షసాధింపు చర్యలకు నిదర్శనమన్నారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు (ముఖ్యంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లా) ఉన్నప్పటికీ, దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాలకు చెందిన సుమారు 700 కుటుంబాలను రోడ్డున పడేయడం శోచనీయమన్నారు. మూసీ పేరుతో రాజధానిలో ఇళ్లు కూలగొడుతున్నట్లుగానే, ఇక్కడ కూడా అధికారులను అడ్డుపెట్టుకుని బడా బాబులు పేదల భూములను ఆక్రమించే కుట్ర చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

### అధికారులకు వారం రోజుల అల్టిమేటం

ముందస్తు సమాచారం లేకుండా పేదల ఇళ్లు కూల్చే అధికారం అధికారులకు ఏ చట్టం ఇచ్చిందని ఆయన నిలదీశారు. బాధితులకు తక్షణమే అదే స్థలంలో గుడిసెలు వేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని, తాగునీరు, విద్యుత్ వసతులు పునరుద్ధరించాలని జిల్లా కలెక్టర్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులను కఠినంగా ఆదేశించారు. ఈ ఘటనపై వారం రోజుల్లోగా జిల్లా ఉన్నతాధికారులు పూర్తి స్థాయి నివేదిక సమర్పించాలని, నిర్లక్ష్యం చేస్తే ఢిల్లీలోని విచారణ సంఘం ముందు హాజరుకావాల్సి వస్తుందని హెచ్చరించారు. పేదలకు న్యాయం జరిగే వరకు జాతీయ గిరిజన సంఘం వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, గల్లా సత్యనారాయణ, దొంగల సత్యనారాయణ, పివి రమేష్, నున్న రవికుమార్,పుల్లారావు యాదవ్, రవి రాథోడ్, వీరవెల్లి రాజేష్, దొడ్డ అరుణ, శ్యాం రాథోడ్, జ్వాల నరసింహారావు, ఏలూరు నాగేశ్వరరావు, అత్తి విజయ రెడ్డి, ఒకదాని రామకృష్ణ , జాటోత్ మధు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## వాజపేయి శత జయంతి ఉత్సవాల కమిటీ కి అభినందనలు తెలిపిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం లో జరిగిన వాజపేయి శత జయంతి ఉత్సవాల నిర్వహణ కమిటీ కి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందనలు తెలిపారు. భారత దేశములోనే గాక ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలు అందుకున్న మహానాయకుడు భారతరత్న స్వర్గీయ అటల్ బిహారీ వాజపేయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా సభను ఏర్పాటు చేసి, 'అటల్ జీ కి అక్షరనీరాజనం' అనే కవితాసంకలనం కూడా వెలువరిస్తున్న ఖమ్మం జిల్లా వాజ్ పేయి శతజయంతి ఉత్సవ కమిటీ వారికి నా హృదయపూర్వక అభినందనలు అని తెలిపారు. స్వర్గీయ వాజ్ పేయి భారత రాజకీయ వినీలాకాశం లో ఓ ధృవతార. విలువలతో నిండిన రాజకీయ వ్యవస్థ కోసం పరితపించిన మనిషి. ఐదు దశాబ్దాలు పార్లమెంటేరియన్ గా, ప్రతి పక్ష నాయకుడిగా, సంక్షోభ సమయంలో భారతదేశ ప్రతినిధిగా, భారత ప్రధానిగా దేశానికి సేవలు అందించిన ధన్య జీవి. పార్టీలకు అతీతంగా ప్రజాక్షేత్రం లో పని చేస్తున్న నాయకులు, కార్యకర్తలు అందరికీ ఆయన జీవితం, వ్యక్తిత్వం ఉదాత్త ప్రేరణను ఇస్తాయి. ఈ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఆ అమరనేత స్మృతికి అంజలి ఘటిస్తూ, అనివార్య కారణాల వలన రాలేక పోయాను. ఈ శతజయంతి సభ మన ఖమ్మం జిల్లాకు గర్వకారణమని భావిస్తూ, సభ విజయవంతం కావాలని ఆశీస్సులు అందజేశారు.

## పట్కర్ సమాజ్ ఆధ్వర్యంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ కౌన్సిలర్ లకు సన్మానం

### ముఖ్య అతిథిగా హాజరైన టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి



సంగారెడ్డి మార్చ్ 1 నేటి శుభోదయ ప్రతినిధి : నూతనంగా ఎన్నికైన సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ ,



వైస్ చైర్మన్ లతో పాటు పలువురు కౌన్సిలర్ లను పట్కర్ సమాజ్ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ సమీపం లోని ఎస్-ఎస్ కే భవన్ లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చైర్ పర్సన్ కూన వనితా సంతోష్, వైస్ చైర్మన్ షఫీ హఫీజ్ లతో పాటు నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ లు తోపాజీ వీణా హరీష్, శ్రీకాంత్ గౌడ్, సంగీతా మహేష్ ల ను పట్కర్ సమాజ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, కాంగ్రెస్ నాయకుడు కూన సంతోష్, పట్కర్ సమాజ్ అధ్యక్షుడు కోనేరీ చందర్, మాజీ ప్రధాన కార్యదర్శి చవాన్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## హిందువుల ఐక్యత కొరకే హిందూ సమ్మేళనాలు

### - శ్రీరాములు అందెల



(నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 01:): రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హిందూ సమ్మేళనాలు ద్వారా హిందువులలో



ఐక్యతను పెంచేందుకు హిందూ సమ్మేళనాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో మొదటి హిందూ సమ్మేళనం మహేశ్వరం నియోజకవర్గ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోగల నాదర్గుల్ డివిజన్ అల్మాస్గూడ గ్రామంలోని హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో హిందూ సమ్మేళన సంస్కృతిక సమితి అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి హిందూ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ అనంత భారతి స్వామీ జీ, ముఖ్య వక్తగా శ్రీ లింగం శ్రీధర్ జి మహిళా వక్తగా మౌనిక సుంకర, హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి భారతమాతకు పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు , వివిధ క్షేత్రాల నాయకులు, వివిధ కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భీమ్‌గల్ యోగ మిత్ర బృందం ఆధ్వర్యంలో మున్సిపల్ పాలక మండలికి లింబాద్రి గుట్ట గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో సన్మానం ఏర్పాటు





నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీమ్‌గల్ మున్సిపాలిటీ (నేటిశుభోదయ)మార్చి 01.: భీమ్‌గల్ పట్టణ కేంద్రంలో గల లింబాద్రి నరసింహ స్వామి గుట్టపై ప్రతి ఆదివారం నిర్వహించే యోగ మిత్ర బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గిరి ప్రదక్షిణలో భాగంగా నూతనంగా ఎన్నికైన పట్టణఎమున్సిపల్ చైర్ పర్సన్ బొదిరె నాగమణిస్వామి, వైస్ చైర్ పర్సన్ సంటి లతనర్సయ్యతో పాటు పాలకవర్గాన్ని ఘనంగా శాలువలతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్ పర్సన్ బోదిరే నాగమణిస్వామి మాట్లాడుతూ భీమ్‌గల్ పట్టణ యోగ మిత్ర మండలి చేస్తున్న కార్యక్రమలను వారు అభినందించారు. యోగ వల్ల మనుషులు ఎంతో ఆరోగ్యకరంగా ఉంటరని, ఆరోగ్యనికి యోగ ఎంత ముఖ్యమె ప్రపంచనికి భారతదేశం తెలియజేసిందన్నారు. రోజు కనీసం 30నిమిషాల యోగ సాధన చేస్తే మధుమేహం, రక్తపోటు వంటి సమస్యలు నియంత్రణలో ఉంటాయని తెలియజేశారు. రానున్న రోజుల్లో భీమ్‌గల్ మున్సిపలుని స్వచ్చు మున్సిపలుగా తీర్చిద్దితన్నని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలరులు కుశలత అనంతరావు, తోట సతీష్, లక్ష్మీ భగత్, లావణ్య నర్సయ్య, సందీప్, నీలం రవి, సంగ్యనాయక్, మల్లెల అనుపమ ప్రసాద్, బాబాపూర్ ఉపసర్పంచ్ మంద గోవర్ధన్, యోగ మిత్ర బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం సభ్యురాలు దూదిపాళ్ల సరోజినమ్మ అనారోగ్యంతో మృతి

### భౌతిక కాయంపై సిపిఎం జెండాను కప్పి నివాళులర్పించిన సిపిఎం నాయకులు



వైరా నేటి శుభోదయ: వైరా మండలం లింగన్నపాలెం గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సభ్యురాలు కామ్రేడ్ దూదిపాళ్ల సరోజినమ్మ ఆదివారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందారు. మృతి చెందిన దూదిపాళ్ల సరోజనమ్మ బౌ తికాయంపై సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ముందుగా సిపిఎం వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, మరియు మాజీ ఎంపీటీసీ షేక్ జానిమియా సరోజినమ్మ భౌతికాయంపై సిపిఎం జెండా కప్పి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. దూదిపాళ్ల సరోజినమ్మ భర్త దివంగత దూదిపాళ్ళ వెంకటేశ్వరరావు జీవితాంతం వరకు పార్టీ సభ్యునిగా కొనసాగారు. పార్టీలో క్రమశిక్షణ గల నాయకునిగా పనిచేశారు. భర్త మరణాంతరం కూడా దూదిపాళ్ల సరోజనమ్మ పార్టీలో సభ్యురాలుగా ఉన్నారు.ఈ సందర్భంగా సిపిఎం నాయకులు బొంతు రాంబాబు, బాణాల శ్రీనివాసరావు మాట్లాడుతూ సరోజనమ్మ ఆమె భర్త వెంకటేశ్వరరావు సిపిఎం పార్టీలో క్రియాశీలంగా పని చేశారని వారిద్దరూ అనారోగ్యంతో మృతి చెందడం కుటుంబానికి పార్టీకి తీరని లోటని అన్నారు. వారి ఆశయాలను ముందుకు తీసుకు పోవడమే వారికి మనం ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఆమెకు నివాళులర్పించిన వారిలో సిపిఎం వైరా డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరరావు, సిపిఎం గ్రామ కార్యదర్శి బాణాల కృష్ణమాచారి, సిపిఎం సీనియర్ నాయకులు దూదిపాళ్ల నరసింహారావు, షేక్ ఉద్దాండ్ సాహెబ్ , దూదిపాళ్ళ రాజా, తోటకూర విజయలక్ష్మి, తోటకూర గోపాలరావు, దూదిపాల ప్రసాద్ తదితరులు ఉన్నారు

# దుబాయ్‌లో చిక్కుక్కున్న తెలుగు ప్రముఖులు

దుబాయ్, నేటి శుభోదయ ::: ఇరాన్, ఇజ్రాయెల్, అమెరికా మధ్య నెలకొన్న తీవ్ర యుద్ధ ఉద్రిక్తతలు ప్రపంచవ్యాప్తంగా సామాన్యులను మాత్రమే కాక, అంతర్జాతీయ క్రీడాకారులు, సినీ ప్రముఖులను కూడా ప్రభావితం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు, నటుడు మంచు విష్ణు పలువురు తెలుగు ప్రముఖులు దుబాయ్ విమానాశ్రయంలో చిక్కుకుపోయారు. సామాజిక మాధ్యమం ట్విట్టర్ (ఎక్స్) ద్వారా పీవీ సింధు, మంచు విష్ణు తమ అనుభవాలను వెల్లడించారు. ప్రాణాపాయ పరిస్థితి నుంచి సురక్షితంగా బయటపడ్డామని పీవీ సింధు ట్వీట్ ద్వారా తెలియజేసింది.




### ఆల్ ఇంగ్లండ్ ఛాంపియన్‌షిప్‌కు వెళుతుండగా అంతరాయం

పీవీ సింధు మార్చి3వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ప్రతిష్టాత్మక ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనేందుకు బర్మింగ్‌హామ్ వెళ్తున్నారు. దుబాయ్ మీదుగా ప్రయాణించాల్సి ఉండటంతో ఆమె అక్కడ ఆగారు. గగనతలం మూసివేత, భద్రతా కారణాల దృష్ట్యా దుబాయ్ విమానాశ్రయం తన కార్యకలాపాలను నిలిపివేసింది. దీంతో సింధు తన టీమ్ కోచ్ కోచ్ ఇర్వాన్సియా ఆది ప్రతామాతో కలిసి అక్కడే చిక్కుకుపోయారు.

### కళ్లెదుటే భారీ పేలుడు, భయంకరమైన క్షణాలు

సింధు సోషల్ మీడియా వేదికగా పంచుకున్న వివరాల ప్రకారం.. విమానాశ్రయంలో ఉన్న సమయంలో ఆమెకు అత్యంత సమీపంలో ఒక భారీ పేలుడు సంభవించింది. పేలుడు జరిగిన ప్రదేశానికి సింధు కోచ్ (కోచ్ ఇర్వాన్సియా ఆది ప్రతామా) చాలా దగ్గరగా ఉన్నారని వివరించారు. పొగ, శిధిలాల మధ్య నుంచి ఆయన ప్రాణాలతో బయటపడాల్సి వచ్చిందని తెలిపారు.

### క్షిపణుల శబ్దాలు

ఆకాశంలో క్షిపణులను అడ్డుకుంటున్న శబ్దాలు వినపడుతున్నాయని, పరిస్థితి నిమిష నిమిషానికీ భయంకరంగా మారుతోందని సింధు ఆందోళన వ్యక్తం చేశారు. దుబాయ్ అధికారులు, భారత ప్రభుత్వం సకాలంలో స్పందించి సింధు బృందాన్ని సురక్షిత ప్రదేశానికి తరలించారు. ఈ ఆపద సమయంలో తమకు అండగా నిలిచిన దుబాయ్ ఎయిర్‌పోర్ట్ సిబ్బందికి, అలాగే నిరంతరం పర్యవేక్షిస్తున్న దుబాయ్‌లోని భారత హైకమిషన్‌కు సింధు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

### ప్రస్తుత పరిస్థితి

ప్రస్తుతం తాము విశ్రాంతి తీసుకుంటున్నామని, యుద్ధ మేఘాలు తొలగి పరిస్థితులు చక్కబడాలని కోరుకుంటున్నట్లు ఆమె పేర్కొన్నారు. సింధు మాత్రమే కాకుండా వేలాది మంది ప్రయాణికులు, వారి కుటుంబాలు ఎయిర్‌పోర్టులోనే చిక్కుకుపోయారు.

### భారీ శబ్దాలు భయాందోళనకు గురిచేశాయి : మంచు విష్ణు

ప్రముఖ నటుడు మంచు విష్ణు తన కుటుంబ సభ్యులతో కలిసి దుబాయ్‌లో ఉన్న సమయంలో ఆకాశంలో క్షిపణులు దూసుకెళ్లడం, వాటిని గాలిలోనే అడ్డుకుంటున్న భారీ శబ్దాలు వారిని భయాందోళనకు గురిచేశాయి. ఈ మేరకు సామాజిక మాధ్యమం ట్విట్టర్(ఎక్స్) వేదికగా ఆయన ట్వీట్ పెట్టారు. దుబాయ్ గగనతలంలో క్షిపణులు కనిపిస్తున్న వీడియోను షేర్ చేస్తూ విష్ణు తన అనుభవాలను గురించి తెలిపారు.

## ఖమ్మం వెలుగుమట్ల బుదాన్ భూముల్లో నివాసం కోల్పోయిన పేదలకు అండగా ఉంటాం

### తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం బుదాన్ భూముల్లో ఇళ్ళు కట్టుకుని నివసిస్తున్న వారిని అన్యాయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలు కట్టుకున్న ఇళ్లను కూల్చివేసి పేదలను రోడ్డున పడేసిందని వారిని బీఆర్ఎస్ పార్టీ తరపున ఆదుకుంటామని తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హామీ ఇచ్చారు. ఇళ్ల కోల్పోయిన వారిని పరామర్శించడానికి ఖమ్మం వచ్చిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వారికి అండగా ఉంటామని బిఆర్ఎస్ పార్టీ తరుపున హైకోర్టులో పోరాడాతామని అవసరమైతే సుప్రీం కోర్ట్ వరకు వెళ్తామని భరోసా ఇచ్చారు.హామీ ప్రకారం ఆదివారం మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ బుదాన్ బాధితులను హైదరాబాద్ పిలిపించుకొని బీఆర్ఎస్ హైదరాబాద్ లీగల్ సెల్ వాళ్ళతో మాట్లాడారు. బాధితుల తరపున కోర్టులో పోరాడతామని హామీ ఇచ్చారు.ఎవరు అధైర్య పడొద్దని బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, లీగల్ సెల్ అడ్వొకేట్ మేకల సుగుణ రావు, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి, బుదాన్ బాధితుల సంఘ నాయకులు దేవాళ్ళ వీరన్న, సంపంగి వెంకటేశ్వర్లు, సంపంగి వెంకటాచలం, బండి శ్రీను,పుప్పాల శ్రీను,జారా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పట్లోల కార్తిక్ రెడ్డి జన్మదిన వేడుకలు:పోరెడ్డి ధర్మారెడ్డి



రాజేంద్రనగర్,మార్చి 01(నేటి శుభోదయ):పట్లోల కార్తిక్ రెడ్డి జన్మదిన వేడుకలు రాజేంద్రనగర్ సర్కిల్ నాయకుడు పోరెడ్డి ధర్మారెడ్డి అధ్యక్షతన, ఏరోళ్ళ యాదయ్య ఆధ్వర్యంలో ఈ సందర్భంగా రాజేంద్రనగర్ చౌరస్తాలో గగన్ పహాడ్ గ్రామంలలో కేక్ కట్ చేసి సంబరాలుగా నిర్వహించు కోవడం జరిగింది.తెలంగాణ ఉద్యమానికి ఆయన చేసిన త్యాగాలు,రాష్ట్ర అభివృద్ధికి అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పోరెడ్డి ధర్మారెడ్డి,ఎర్రోళ్ల యాదయ్య,లక్ష్మమ్మ,వీర్లపల్లి నవీన్ కుమార్,సరికొండ దుర్గేష్,బండ్ల నరేందర్, నగేష్,గిరిబాబు,తిరుపతి రెడ్డి,రవీందర్, సలీం ఐకాన్,వెంకట్ రెడ్డి,తెప్ప అరుణ,మంజుల, అండాలు,దేవదాస్, గౌతమ్,కమల్,ఖాదర్,సుల్తానా,రజియా,ఉదయ్‌కిరణ్‌రెడ్డి,సాయితేజ,యాదగిరి,అశ్వక్, రమేష్, అఖిరానందన్, సందీప్ రెడ్డి,ప్రతిక్ రెడ్డి,నవదీప్,దిలీప్,సంతోష్,పవన్ రెడ్డి,జనార్ధన్,విజయ్, హనుమాన్, లక్ష్మయ్య, లక్కీ, షఫీ,రాజేష్,దీపక్,సారంగపని బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కార్తీక్ రెడ్డికి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది.



## ఆపరేషన్ క్రాక్ డౌన్ -1.0 లో భాగంగా సైబర్ నేరస్తుడిని అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఆన్లైన్లోజాబ్ , షేర్ మార్కెట్ లో ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ లోడబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, సుమారు 47 లక్షల రూపాయలు మోసం చేసిన కేసులో ఒకరిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు హైదరాబాద్ లో అరెస్టు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునిల్ దత్ తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే టిజి సిఎస్ బి, హైదరాబాద్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న ఆపరేషన్ క్రాక్ డౌన్ -1.0 లో భాగంగా ఖమ్మం జిల్లాకు చెందిన భాదితుడు కి వాట్సాప్,టెలిగ్రామ్ లలో పరిచయమై ఆన్లైన్ లో జాబ్ , షేర్ మార్కెట్ లో ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు చేసి మోసపోయిన కేసులో గాను, వివిధ కేసులలో నిందితుడు గా ఉన్న అక్కౌంట్ హోల్డర్ అయిన ఎండి ఫిరోజ్ , 25 సం ను ,హైదరాబాద్ సిటీ పోలీస్ సహకారంతో హైదరాబాద్ లో అరెస్టు చేసి ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హాజరు పరిచి, రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైమ్ డి. ఎస్పీ, సి హెచ్ ఆర్ వి ఫణిందర్ ని, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కొండపర్తి నరేశ్ , ఎస్సై లు రంజిత్ కుమార్ , విజయకుమార్ లను, ఎచ్. సి ప్రసాద్ ,కానిస్టేబుల్ కృష్ణ ప్రసాద్, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఖమ్మం సిపి సునీల్ దత్ అభినందించారు.

## నిరుపేదలకు ఇల్లు కేటాయించాలి



ఏన్కూర్, నేటి శుభోదయ:: గ్రామాల్లో నిరుపేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించి, ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని నున్నా నాగేశ్వరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం ఏన్కూర్ మండల కమిటీ సమావేశం షేక్ జానీ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన నున్నా నాగేశ్వరావు.... మాట్లాడుతూ గ్రామాల్లో ఇంకా ఎన్నో నిరుపేద కుటుంబాలకు సొంత ఇంటి స్థలం లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. ప్రభుత్వం తక్షణమే ఇండ్ల స్థలాలు లేని పేదలను గుర్తించి వారికి స్థలాలు కేటాయించడంతో పాటు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని కోరారు. బడ్జెట్ లో గ్రామీణాభివృద్ధి, గిరిజన ప్రాంతాల అభివృద్ధి , గృహ నిర్మాణానికి తగ్గించిన నిధులను పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే సీతారామ ప్రాజెక్ట్ సాగునీటి కాల్వ పనులకు తక్షణమే నిధులు కేటాయించి పనులు పూర్తి చేసి జిల్లాకు సాగునీరు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, మండల కార్యదర్శి దొంత బోయిన నాగేశ్వరావు, బానోత్ బాలాజీ, గుండా సత్యనారాయణ రెడ్డి, గుడ్ల వెంకటేశ్వర్లు, ఏర్పుల రాములు, ఇటికల లెనిన్, భూక్యా లచ్చా నాయక్, సాయి కుమార్, బానోత్ అమల, రామచంద్రయ్య,గుడ్ల వెంకటేశ్వర్లు,వింజం వేణు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ హోటళ్లలో కల్తీ నెయ్యి కలకలం

### హైదరాబాద్‌లోని ప్యారడైజ్ హోటల్‌లో కల్తీ నెయ్యి వాడినట్లుగా రిపోర్టు

### జీహెచ్ఎంసీ సేకరించిన నమూనాలు అసురక్షితమని ల్యాబ్ రిపోర్ట్


### ల్యాబ్ రిపోర్ట్‌ను సవాలు చేసిన నెయ్యి తయారీ సంస్థ

### మరోసారి పరీక్షల కోసం నమూనాలను మైసూర్ పంపిన అధికారులు



హైదరాబాద్, నేటి శుభోదయ ::: హైదరాబాద్ నగరంలోని ఆహార ప్రియులకు షాక్ తగిలేలా, ప్రముఖ ప్యారడైజ్ హోటల్‌లో కల్తీ నెయ్యి వాడుతున్నట్లు వార్తలు కలకలం రేపుతున్నాయి. గత నెల రోజుల వ్యవధిలో నగరంలో కల్తీ నెయ్యికి సంబంధించి ఇది మూడో ఘటన కావడం గమనార్హం. మార్కెట్ లో నెయ్యికి ఉన్న డిమాండ్ నేపథ్యంలో కొన్ని సంస్థలు రసాయనాలు, కూర నూనెలతో కల్తీ నెయ్యి తయారు చేస్తున్నాయనే ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలో సాధారణ తనిఖీల్లో భాగంగా జీహెచ్ఎంసీ అధికారులు ఖైరతాబాద్ జోన్‌లోని ఐమాక్స్ వద్ద ఉన్న ప్యారడైజ్ హోటల్‌లో, మరో రెండు చోట్ల తనిఖీలు నిర్వహించారు. హోటల్‌లో వాడుతున్న 'సుధీర్ ఇండస్ట్రీస్' బ్రాండ్‌కు చెందిన నెయ్యి నమూనాలను సేకరించి, నాచారంలోని రాష్ట్ర ఆహార భద్రత ప్రయోగశాలకు పంపించారు. అక్కడ జరిపిన పరీక్షల్లో ఆ నెయ్యి తినడానికి సురక్షితం కాదని (అన్‌సేఫ్) తేలినట్లు సమాచారం. అయితే, ప్రభుత్వ ల్యాబ్ ఇచ్చిన రిపోర్టును నెయ్యి తయారీ సంస్థ సవాలు చేసింది. దీంతో జీహెచ్ఎంసీ అధికారులు తదుపరి చర్యలకు ఉపక్రమించారు. ఆ నమూనాలను మరోసారి పరీక్షించేందుకు మైసూర్‌లోని కేంద్ర ప్రభుత్వ ప్రయోగశాలకు పంపినట్లు తెలిసింది. మైసూర్ ల్యాబ్ నివేదికలో కూడా నెయ్యి కల్తీ అని, ప్రమాదకరమని తేలితే తయారీ సంస్థపై క్రిమినల్ కేసు నమోదు చేస్తామని జీహెచ్ఎంసీ అధికారులు స్పష్టం చేశారు. ప్రస్తుతం మైసూర్ నుంచి రాబోయే తుది నివేదిక కోసం అధికారులు ఎదురుచూస్తున్నారు.

## శ్రీ విష్ణు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మెగా ఉచిత ఆరోగ్య శిబిరం



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం (నేటిశుభోదయ) మార్చి 01.: సిరికొండ మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం శ్రీ విష్ణు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిజామాబాద్ జిల్లా వారి ఆధ్వర్యంలో మెగా ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించబడింది. ఎం.సి.హెచ్ న్యూరో సర్జన్ డాక్టర్ కె.రమనేశ్వర్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి డాక్టర్ మోహన్ అధ్యక్షత వహించారు. శిబిరంలో న్యూరో, ఫిజీషియన్, ఆర్థోపెటిక్, స్రీ వైద్య నిపుణ వైద్యులు సేవలు అందించారు. ఉచితంగా మందులు, బిపి, షుగర్, ఇసిజి, 2డి ఇకో పరీక్షలు నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, తదితరులు హాజరై కార్యక్రమం విజయవంతం చేశారు. ఈ శిబిరంలో మండల ప్రజలు పెద్ద సంఖ్యల్లో పాల్గొన్నారు.

# హఫీజ్ పేట్ డివిజన్ హుడా కాలనీ, గంగారంలో సమస్యలపై పాదయాత్ర

### - బీజేపీ ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు.



హఫీజ్ పేట్,మార్చి01(నేటి శుభోదయ): హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో హఫీజ్ పేట్ డివిజన్, హుడా కాలనీ,గంగారంలో స్థానిక సమస్యలు డ్రైనేజీ,రోడ్లు,పారిశుధ్యం వంటి పెండింగ్ పనుల పరిష్కారం కోసం గంగారాం బస్తీ దవాఖానలోని వసతుల పర్యవేక్షణలో భాగంగా బీజేపీ నాయకులతో



కలిసి పర్యటించడం జరిగిందన్నారు.హుడా కాలనీ, గంగారంలో స్థానిక ప్రజలను కలిసి సమస్యలను అడిగి వివరాలు తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ



అధ్యక్షులు కైతాపురం జితేందర్,బీజేపీ జిల్లా మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ అజిత్ సేనాపతి,బీజేపీ సీనియర్ నాయకులు దేవాల్ యాదవ్,మోహన్ ముదిరాజ్,బీజేపీ డివిజన్ కార్యదర్శి రాజు యాదవ్,హఫీజ్ పేట్ డివిజన్ బీజేవైఎం ప్రధాన కార్యదర్శి బాలరాజు,బీజేపీ నాయకులు పవన్ కుమార్,రామకృష్ణ, మునిస్వామి, కిరణ్,అది,ఇతరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ జిల్లా నందిగం నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతి ధోని ఇస్తున్న పత్రిక టైలర్స్ డే



నందిగం,మార్చి01(నేటి శుభోదయ):ఎన్టీఆర్ జిల్లా నందిగం నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతి ధోని ఇస్తున్న పత్రిక టైలర్స్ డే సందర్భంగా ముందుగా టైలర్స్ డే శుభాకాంక్షలు మా బాబాయి టైలరింగ్



యూనియన్ ఎలక్షన్ జరిగింది పోటీలో ఎంపికైన వారు తుమ్మ జగన్నాథం బంపర్ ఆ మెజార్టీతో గెలుపొందారు మన జనార్ధన్ మంచి పేరు సంపాదించుకున్నారు.ప్రతి ఒక్కరికి పనిచేసే నాయకుడు రాజకీయ నాయకుడిగా మంచి పేరు సంపాదించిన వారు నందిగం టైలర్స్ పెంపకం సీనియర్ టైలర్స్ శుభాకాంక్షలు తెలియజేశారు.టైగర్స్ డే సందర్భంగా ప్రెసిడెంట్ గా ఎన్నుకోవడం జరిగిందన్నారు. కంగ్రాట్యులేషన్స్ బాబాయ్ తిరువూరు,మండలం ఎరుగోపాడు గ్రామం నుంచి గుడిపూడి వెంకట్,టైలర్స్ గంపలగూడెం మండలం టైలర్ ప్రెసిడెంట్ సీతారామ చారి,మంగళగిరి దిలీప్ కుమార్,ప్రతి టైలర్స్ తుమ్మ జనార్ధన్ రావు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సమాజంలో అందరూ సోదరభావంతో మెలగాలి

### మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

### బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సయ్యద్ హఫీజ్ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 01: షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని జిల్లేడు చౌదరిగూడ మండలకేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సయ్యద్ హఫీజ్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొన్నారు. పవిత్ర రంజాన్



మాసం సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ సర్వమత సమానత్వానికి కట్టుబడి ఉంటుందని, నియోజకవర్గంలో సామరస్య వాతావరణాన్ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే తమ లక్ష్యమని, మైనారిటీ సోదరుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేసిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, ముస్లిం మత పెద్దలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గీతాంజలి లో ఉత్తమ సైన్సు ఉపాధ్యాయులకు పురస్కారాలు

### జిల్లాస్థాయి క్విజ్, వ్యాసరచన విజేతలకు బహుమతులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల శ్రీనివాస్ నగర్ లోని గీతాంజలి విద్యానికేతన్




పాఠశాలలో ఆదివారం జిల్లాస్థాయి ఉత్తమ సైన్సు ఉపాధ్యాయులకు వందన యూత్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పురస్కారాలు అందించారు. జిల్లా స్థాయిలో ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల్లో విజ్ఞాన శాస్త్రంలో అత్యుత్తమంగా బోధన అందిస్తున్న ఉపాధ్యాయులను ఎంపిక చేసి పురస్కారాలు అందించి సత్కరించారు. అదేవిధంగా విద్యార్థులకు జిల్లాస్థాయిలో క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి అగ్రస్థానంలో నిలిచిన విజేతలకు బహుమతులను అందించారు. జిల్లాస్థాయి క్విజ్ పోటీలో గీతాంజలి విద్యానికేతన్ విద్యార్థి వి వర్షిత ప్రథమ బహుమతిని గెలుచుకోగా, ద్వితీయ బహుమతిని క్రియేటివ్ హైస్కూల్ విద్యార్థి ఆర్ కృష్ణ కాంత్ , తృతీయ బహుమతిని హార్వెస్ట్ స్కూల్ విద్యార్థి వై శ్రీమాన్ రెడ్డి లు గెలుచుకున్నారు. జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలో గీతాంజలి విద్యార్థిని సిహెచ్ పరిమళ ప్రథమ బహుమతిని గెలుచుకున్నారు. ద్వితీయ బహుమతిని బిబిఎం హైస్కూల్ విద్యార్థిని ఎండి జమీల, జిల్లాస్థాయి తృతీయ బహుమతిని సర్వజ్ఞ స్కూల్ విద్యార్థిని వి కోకిల ప్రియ గెలుచుకున్నారు. ఉత్తమ ఉపాధ్యాయులకు, పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఫేమా కన్వీనర్ మువ్వా శ్రీనివాసరావు, అంతర్జాతీయ ఆంగ్ల నిపుణులు ఎస్ ఎం అరుణ్, వందన యూత్ స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అధ్యక్షులు పులి ప్రసాద్ బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఫేమా కన్వీనర్ మువ్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్ర ఫలాలు సమాజంలోని అందరికి అందేలా ఆవిష్కరణలు జరగాలని తెలిపారు. వందన యూత్ ఫౌండర్ అధ్యక్షులు పులి ప్రసాద్ మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్లో, తెలంగాణలో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని దీనిలో భాగంగా జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఉత్తమ సైన్సు ఉపాధ్యాయులకు పురస్కారాలు , జిల్లాస్థాయి క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందించామని, అదేవిధంగా మరికొన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలంగాణ రాష్ట్రానికి అవధానుల మురళీకృష్ణను రాష్ట్ర ఇంచార్జిగా నియమించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ నన్నయ యూనివర్సిటీ సూరిబాబు, మిర్యాలగూడ అధ్యాపకులు సుజాత, జగ్గంపేట హెచ్ డబ్ల్యు ఓ ప్రభాకర్, ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కురువెల్ల ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# ఖమ్మం వెలుగుమట్లలో భగ్గుమన్న భూదాన బాధితులు

**అధికారుల తీరుపై జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ ఫైర్**
**"మా జాగలు మాకే కావాలి.. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు వద్దు"**
**కన్నీరు మున్నీరవుతున్న బాధితులు, నిలదీసిన ఎస్టీ కమిషన్**
**కనీసం చంటిపిల్లలకు పాలు కూడా లేవు**
**వెలుగుమట్లలో దయనీయ పరిస్థితులు, ప్రభుత్వ అధికారులపై బాధితుల ఆగ్రహం**
**"ఆత్మహత్యే మాకు శరణ్యం", వ్యవస్థపై నమ్మకం కోల్పోయిన బాధితులు,**
**అధికారులకు హుస్సేన్ నాయక్ సీరియస్ వార్నింగ్**
**'అంబేద్కర్ భవన్ కూడా ఖాళీ చేయమంటున్నారు**
**నిలువనీడ లేక రోడ్డున పడ్డ బాధితులకు అండగా నిలిచిన జాతీయ ఎస్టీ కమిషన్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా వెలుగమట్ల ప్రాంతంలో భూదాన బాధితుల ఆవేదన కట్టలు తెంచుకుంది. జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ పర్యటన సందర్భంగా బాధితులు తమ గోడును వెళ్లబోసుకున్నారు. స్థానిక అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వ్యవస్థపైనే తమకు నమ్మకం పోయిందని ఆవేదన వ్యక్తం చేయడం అక్కడి పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. బాధితుల కన్నీటి గాథలు విన్న హుస్సేన్ నాయక్, అధికారుల సమన్వయ లోపాన్ని, నిర్లక్ష్యాన్ని తీవ్ర స్థాయిలో ఎండగట్టారు. బాధితులు తమకు కనీసం తినడానికి తిండి, త్రాగడానికి నీరు కూడా అందించడం లేదని హుస్సేన్ నాయక్ ముందు కన్నీరుమున్నీరయ్యారు. అధికారులు మాత్రం తాము రెండున్నరకే భోజనాలు పెడుతున్నామని బుకాయించే ప్రయత్నం చేయగా, బాధితులు ఆ వాదనను తీవ్రంగా ఖండించారు. కేవలం ఉన్నవారికే భోజనాలు అందుతున్నాయని, పేదలకు న్యాయం జరగడం లేదని వారు ఆరోపించారు. కనీసం చంటి పిల్లలకు పాలు కూడా దొరకని దయనీయ పరిస్థితి అక్కడ నెలకొందని ఒక మహిళా బాధితురాలు కన్నీటి పర్యంతమయ్యారు. బాధితులు తాత్కాలికంగా తలదాచుకుంటున్న అంబేద్కర్ భవన్ను కూడా ఖాళీ చేయాలని అధికారులు ఒత్తిడి తెస్తున్నారని, దీనితో తాము రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని వారు వాపోయారు. ప్రభుత్వం, ఎంఆర్ఓ, కలెక్టర్ల తీరుపై బాధితులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వారి వల్ల తమకు ఎలాంటి న్యాయం జరగదనే నిర్వేదంలో మునిగిపోయారు. పదేళ్ల క్రితం తాము ఇక్కడికి వచ్చామని, ఇప్పుడు తమకు ప్రభుత్వం ఇస్తానంటున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఏమాత్రం వద్దని బాధితులు తేల్చి చెప్పారు. తమ సొంత జాగలు మాత్రమే తమకు తిరిగి ఇచ్చేయాలని వారు డిమాండ్ చేశారు. అధికారుల వేధింపులు, అన్యాయాన్ని తట్టుకోలేక కొంతమంది బాధితులైతే ఏకంగా



భార్యాభర్తలు ఇద్దరూ ఆత్మహత్య చేసుకునే పరిస్థితికి నెట్టబడ్డామని తమ ఆవేదనను వెళ్లగక్కారు. పరిస్థితి తీవ్రతను, బాధితుల ఆక్రందనలను ప్రత్యక్షంగా చూసిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అధికారులపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బాధితులకు వెంటనే భోజనాలు ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను గట్టిగా ఆదేశించారు. బాధితులు చెబుతున్న సమస్యలకు, అధికారులు ఇస్తున్న సమాధానాలకు మధ్య ఎలాంటి పొంతన లేకపోవడాన్ని ఆయన తీవ్రంగా పరిగణించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, గల్లా సత్యనారాయణ, దొంగల సత్యనారాయణ, పివి రమేష్, నున్న రవికుమార్,పుల్లారావు యాదవ్, రవి రాథోడ్, వీరవెల్లి రాజేష్, దొడ్డ అరుణ, శ్యాం రాథోడ్, జ్వాల నరసింహారావు, ఏలూరు నాగేశ్వరరావు, అత్తి విజయ రెడ్డి, ఒకదాని రామకృష్ణ , జాటోత్ మధు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో తెలుగుదేశం

**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు టిడిపి తరపున విజయం సాధించిన ఉమ్మడి పాలమూరు జిల్లా సర్పంచులు..**
**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులును మర్యాదపూర్వకంగా కలుసుకున్న నేతలు..**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 1 : ప్రథమ పౌరులారా.. విజయోస్తు.. పార్టీ పేరు నిలబెట్టారు.. ప్రజల నమ్మకాన్ని కూడా నిలబెట్టండి.. నిరంతరం ప్రజల కోసం పని చేయండి.. అంటూ టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లా నుంచి గెలుపొందిన సర్పంచులు ఆదివారం మాజీ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. కొడంగల్ నియోజకవర్గం మద్దూరు మండలం అప్పారెడ్డి పల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ సతీమణి మల్లీశ్వరి సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మొగిలప్ప ఓసి జనరల్ కేటగిరిలో పోటీ చేసి ఘన విజయాన్ని అందుకున్నారు. మహబూబ్ నగర్ తెలుగుదేశం పార్లమెంటు ప్రధాన కార్యదర్శి జి .రాములు యాదవ్ తో పాటు వీళ్ళు మాజీ ఎమ్మెల్యేను కలిశారు. మాజీ ఎమ్మెల్యే వారిని సత్కరించి అభినందనలు తెలిపారు.

**టిడిపిది చెరిగిపోని చరిత్ర..**

**మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు**

తెలంగాణలో తెలుగుదేశం పార్టీది చెరిపిన చెరిగిపోని ఒక గొప్ప చరిత్ర అని మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు అన్నారు. టిడిపి సర్పంచ్ లను సత్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికలలో గ్రామీణ ప్రాంత ప్రజలు ఇప్పటికీ తెలుగుదేశం పార్టీని మర్చిపోలేదని ఆయన అన్నారు. తమ పార్టీ ఎప్పటికీ వారి గుండెల్లో నిలిచిపోతుందని వెల్లడించారు. తొలుత ఎన్టీ రామారావు, తర్వాత కాలంలో చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి సంక్షేమం ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లాలో కూడా తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించారని ఆయన గుర్తు చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో కూడా తెలుగుదేశం అభ్యర్థులు గెలవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. నిరంతరం ప్రజలకు అంకితమై పాలన చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేరు నిలబెట్టాలని ఈ సందర్భంగా ఆయన వారికి సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గంలో కూడా టిడిపికి చెందిన మల్లీశ్వరి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం విశేషం అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు స్థానిక మాజీ ఎంపీపీ చల్ల వెంకటేశ్వర్ రెడ్డి, అంజయ్య, అనంతయ్య, కందివనం అనంతం తదితరులు పాల్గొన్నారు..

# సత్యనారాయణకు ఘనంగా నివాళ్లు

### విశ్వ హిందూ పరిషత్ మంథని



మంథని , మార్చి -01 నేటి శుభోదయ: మంథని విశ్వహిందూ పరిషత్ మంథని ప్రకండ కార్యదర్శి ఘనంగా నివాళులర్పించిన మంత్రపురి విశ్వహిందూ పరిషత్ బృందం , హిందూ బంధువులు అందరీ సమక్షంలో ఆదివారం మంథని ప్రధాన చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహం వద్ద బత్తుల సత్యనారాయణ యొక్క ఫోటో ఏర్పాటు చేసి హిందూ బంధువులందరికీ సమక్షంలో ఆయనకి ఘనంగా కొవ్వొత్తులతో నివాళ్లు అర్పించారు.

# మాదిగ అమరవీరులకు నివాళులర్పించిన

### నడికుడ అర్జున్ మాదిగ



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 01:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని మాదిగ అమరవీరులకు నివాళులర్పించిన నడికుడ అర్జున్ మాదిగ నాగిరెడ్డిపల్లి గ్రామ ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ మహేశ్వరం అంబేద్కర్ చౌరస్తాలో మాదిగల అమరవీరుల చిత్రపటాలకు కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించడం జరిగింది మాదిగల అమరవీరుల త్యాగం ఎప్పటికీ మరువలేనిది అని ఎమ్మార్పిఎస్ నాయకుడు నడికుడ అర్జున్ మాదిగ తెలియజేశారు

# దిమాస్టర్ మైండ్స్ స్కూల్ లో సైన్స్ ఎగ్జిబిషన్..

### పాల్గొన్న రామప్రభు..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ.. : ఫిబ్రవరి 28 నేషనల్ సైన్స్ డేను పురస్కరించుకొని ప్రగతి ఎంక్లేవ్, మియాపూర్ లోని "ది మాస్టర్ మైండ్స్ స్కూల్" వారు ప్రతి సంవత్సరం విద్యార్థుల ద్వారా సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తారు. ఈ సంవత్సరం కూడా సైన్స్ ప్రదర్శన ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అట్టేపల్లి రామప్రభు హాజరై విద్యార్థుల ప్రదర్శనలను సందర్శించి, వారి ప్రతిభను అభినందించి, ప్రోత్సాహకరమైన సందేశాన్ని అందించారు ఈ సైన్స్ ఎగ్జిబిషన్లో విద్యార్థులు తమ సృజనాత్మకత, విజ్ఞానం మరియు ప్రతిభను ప్రదర్శించారు. ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు తమ ఆలోచనలు, ప్రయోగాలు ప్రదర్శించేందుకు మంచి అవకాశం కల్పిస్తున్నామని పాఠశాల యాజమాన్యం తెలిపింది.ఈ ప్రదర్శనను వీక్షించేందుకు విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు కాలనీలోని ప్రముఖులు కూడా హాజరై పిల్లలను ప్రోత్సహించడం విశేషం.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం మియాపూర్ డివిజన్ లో బి ఆర్ ఎస్ పార్టీ పాదయాత్ర..



మియాపూర్ నేటి శుభోదయ .: ఆదివారం రోజున పార్టీ శేర్లింగంపల్లి ఇంచార్జ్ కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచన మేరకు ఉమ్మడి మియాపూర్ డివిజన్ లో ప్రజా సమస్యల పై పరిష్కారం కొరకు బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు అందరు కలసి నడిగడ్డ తండా లోని సేవాలాల్ మహారాజ్ గుడివద్ద పూజా కార్యక్రమం నిర్వహించి పాదయాత్ర మొదలు పెట్టడం జరిగింది. ఈసందర్భంగా గమనించిన ముఖ్య సమస్యలు రోడ్లు, ఓపెన్ డ్రైనేజ్ లైన్ వీటితో పాటు బస్తీ దవాఖానలో మౌలిక సదుపాయాల లోపం గమనించటం జరిగింది. ముఖ్యంగా చెత్త విపరీతంగా పేరుకుపోవడం జరిగింది దాని వల్ల పిల్లల ఆరోగ్యం పాడవుతుంది అని స్థానిక వాపోయారు.ఈకార్యక్రమంలో బి ఎస్ ఎన్ కిరణ్ యాదవ్, కలిదిండి రోజా, గోపరాజు శ్రీనివాసరావు, శివరాజ్, కాసాని శ్రీధర్, శ్రీనన్న, జహంగీర్, కృష్ణా నాయక్ ,సంతోషరెడ్డి, రాజు వడ్డేరాజ్, రవి,తిరుపతి నాయక్, గోపాల్ నాయక్, నర్సింగ్, వంశీ, సుధాకర్, రాజేష్, శ్రీశైలం, వరలక్ష్మి, రమేష్, హనుమంత్, శ్రీను, చందు వర్మ, తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఇంటర్ నేషనల్ ఉమెన్స్ డే సందర్భంగా రామప్రభు అద్వర్యంలో కార్యక్రమాలు..




శేరిలింగంపల్లి నేటి శుభోదయ.. : అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో మియాపూర్ 240 డివిజన్లో ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే సందర్భంగా వారం రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయం 10 గంటలకు ప్రగతినగర్లోని రాధా మాధవ్ అపార్ట్మెంట్స్ వద్ద మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు.సాయంత్రం 4 గంటలకు న్యూప్రశాంత్ నగర్లో కూడా మహిళల కోసం వివిధ వినోదాత్మక పోటీలు నిర్వహించబడ్డాయి. నిర్వహించిన ఆటలు మ్యూజికల్ చైర్స్, ప్రొటెక్ట్ యువర్ బెలూన్,ఫిల్లింగ్ ఆఫ్ వాటర్ బాటిల్స్,టగ్ ఆఫ్ వార్ తదితర వినోదాత్మక ఆటలు,ప్రతి పోటీలో మొదటి స్థానం గెలుచుకున్న వారికి రూ.5,000 వర్త్ బహుమతి ప్రకటించారు. ? రెండవ స్థానం గెలుచుకున్న వారికి రూ.3,000 వర్త్ బహుమతి అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి మహిళకు పార్టిసిపేషన్ గిఫ్ట్స్ కూడా ఇవ్వనున్నట్లు తెలియజేశారు.బహుమతుల ప్రదానం కార్యక్రమం ప్రగతినగర్ కమ్యూనిటీ హాల్లో ముఖ్య అతిథుల సమక్షంలో నిర్వహించనున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమాల్లో రాధామాధవ్, ప్రగతినగర్, ప్రశాంత్ నగర్, స్టాలిన్ నగర్ కాలనీల మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలు ఈ కార్యక్రమాలు ఎంతో ఆహ్లాదకరంగా, స్ట్రెస్ ఫ్రీగా ఉన్నాయని పేర్కొంటూ ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని అభిలాషించారు. మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని, ఈ ఆటల పోటీల్లో కూడా తమ ప్రతిభను చాటారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అట్టేపల్లి రామ ప్రభు, అట్టేపల్లి కుటుంబ సభ్యులు, ఏఆర్పి టీమ్ మరియు ఆయా కాలనీల మహిళలు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620